నిజాల నిగ్గు తేల్చే
# చర్చ
తెలుగు దిన పత్రిక

తెలంగాణ , సంపుటి : 24 సంచిక : 39 సోమవారం, నవంబర్ 03, 2025 , పేజీలు - 12 వెల : 2/-

**మంచిమాట**
గొంతు పెంచడం కాదు
నీ మాట విలువ పెంచుకో. వాన
చినుకులకే తప్ప ఉరుములకు
పంటలు పండవు.

**విలేకరులు కావలెను**

ప్రజా సమస్యలపై స్పందించే తత్వం మీకుందా..? సమాజంలో జరుగుతున్న అన్యాయాలకు, అక్రమాలకు అక్షర రూపమిచ్చి బాధితులకు అండగా నిలబడే ధైర్యం మీకుందా..? మీకోసమే చర్చ ఎదురుచూస్తోంది. కలం బలంతో ముందుకు సాగుదాం. తెలంగాణ వ్యాప్తంగా చర్చ దినపత్రికలో రాష్ట్రం, జిల్లాలు, నియోజకవర్గ, మండలాల స్థాయిల్లో రిపోర్టర్లుగా పని చేయుటకు ఉత్సాహవంతులైన యువతి, యువకులు కావలెను, కొత్త వారికి మరియు అనుభవం ఉన్నవారికి అవకాశం ఇవ్వబడును.

నిజాల నిగ్గు తేల్చే చర్చ తెలుగు దిన పత్రిక

సంప్రదించవలసిన ఫోన్ నంబర్ 99666 41155



# మన మహిళలు విశ్వవిజేతలు

## ఐసీసీ మహిళల వన్డే వరల్డ్‌కప్ చాంపియన్‌గా భారత్

**ఫైనల్లో దక్షిణాఫ్రికాపై 52 పరుగులతో గెలుపు**

**షెఫాలీ వర్మ, దీప్తి శర్మ ఆల్‌రౌండ్ షో -ఐసీసీ 2025 మహిళల వన్డే వరల్డ్‌కప్**




**ముంబయి**

స్వప్నం సాకారమైంది. మహిళల క్రికెట్‌కు మరో అగ్రజట్టు వచ్చేసింది. ఐసీసీ మహిళల వన్డే వరల్డ్‌కప్ చాంపియన్‌గా భారత్ అవతరించింది. 2005, 2017లో ఊరించిన ఐసీసీ ప్రపంచకప్‌ను మనోళ్లు 2025లో పట్టేశారు. భారత మహిళల జట్టుకు ఇదే తొలి ఐసీసీ ప్రపంచకప్ టైటిల్ విజయం.అమ్మాయిలు సాధించారు. అందని ద్రాక్ష అనుకున్న ఐసీసీ ప్రపంచకప్ టైటిల్‌ను దక్కించుకున్నారు. ఈ జట్టుతో విజేతగా నిలువటం సాధ్యమేనా అనుకునే దశ నుంచి భారత మహిళల క్రికెట్ దశ దిశను మార్చుతున్న జట్టు ఇదే అనే స్థాయికి హర్మన్‌ప్రీత్ కౌర్ బృందం ఎదిగింది. తొలిసారి టైటిల్ పోరుకు చేరుకున్న దక్షిణాఫ్రికా రన్నరప్‌తో సరిపెట్టుకుంది. షెఫాలీ వర్మ (87, 2/36), దీప్తి శర్మ (58, 5/39) బ్యాట్‌తో, బంతితో ఆల్‌రౌండ్ ప్రదర్శనతో అద్భుత ప్రదర్శన చేశారు. షెఫాలీ, దీప్తి అర్ధ సెంచరీలతో తొలుత 298 పరుగుల భారీ స్కోరు చేసిన భారత్.. వికెట్ల వేటలో ఆ ఇద్దరి మాయాజాలంతో దక్షిణాఫ్రికాను 246 పరుగులకు కుప్పకూలింది. 52 పరుగుల తేడాతో భారత్ చారిత్రక విజయం సాధించింది. 2025 ఐసీసీ మహిళల ప్రపంచకప్ చాంపి2లో.

## రాజస్థాన్‌లోని జోధ్‌పూర్‌లో ఘోర రోడ్డు ప్రమాదం

- ఆగి ఉన్న ట్రక్కును ఢీకొట్టిన యాత్రికుల టెంపో ట్రావెలర్
- ఈ దుర్ఘటనలో 18 మంది అక్కడికక్కడే మృతి
- మరో ఆరుగురికి తీవ్ర గాయాలు, ఆసుపత్రికి తరలింపు
- కొలాయత్ జాతర నుంచి తిరిగి వస్తుండగా ఘటన
- ప్రమాదంపై రాజస్థాన్ ముఖ్యమంత్రి దిగ్భ్రాంతి




2లో.

## నకిలీ మద్యం కేసులో మాజీ మంత్రి జోగి రమేశ్ అరెస్టు

- ఇబ్రహీంపట్నంలోని నివాసంలో అదుపులోకి తీసుకున్న సిట్
- భారీ పోలీసు బందోబస్తు మధ్య నాటకీయ పరిణామాలు
- రాజకీయ కక్షతోనే తనను ఇరికించారన్న జోగి రమేశ్
- ఏపీ రాజకీయాల్లో హాట్ టాపిక్‌గా మారిన జోగి అరెస్టు

**అమరావతి :** నకిలీ మద్యం కేసులో వైసీపీ సీనియర్ నేత, మాజీ మంత్రి జోగి రమేశ్‌ను ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) అధికారులు అరెస్టు చేశారు. కృష్ణా జిల్లా ఇబ్రహీంపట్నంలోని ఆయన నివాసంలో ఈరోజు ఉదయం నాటకీయ పరిణామాల మధ్య ఆయన్ను అదుపులోకి తీసుకున్నారు. ఈ అరెస్టు ఏపీ రాజకీయ వర్గాల్లో తీవ్ర కలకలం రేపింది. వివరాల్లోకి వెళితే.. ఈ రోజు ఉదయం భారీ పోలీసు బలగాలతో సిట్ అధికారులు జోగి రమేశ్ ఇంటికి చేరుకున్నారు. మిగతా 2లో.



## సీఎంఎస్-03 గ్రాండ్ సక్సెస్

**ఇస్రో ఖాతాలో బాహుబలి విజయం...**

- శ్రీహరికోట నుంచి విజయవంతంగా దూసుకెళ్లినరాకెట్
- భారత నావికాదళానికి చెందిన
- సీఎంఎస్-03 ఉపగ్రహ ప్రయోగం సక్సెస్
- దేశంలోనే అత్యంత బరువైన కమ్యూనికేషన్ శాటిలైట్‌గా గుర్తింపు
- సుమారు 4,400 కిలోల బరువున్న ఈ ఉపగ్రహం
- నేవీ కమ్యూనికేషన్, సముద్ర నిఘా సామర్థ్యాలు మరింత బలోపేతం
- నిర్దేశిత కక్ష్యలోకి ఉపగ్రహాన్ని కచ్చితత్వంతో ప్రవేశపెట్టిన ఇస్రో



మిగతా 2లో.

**శ్రీహరికోట :** భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో) మరో భారీ విజయాన్ని తన ఖాతాలో వేసుకుంది. భారత నేవీ కోసం ప్రత్యేకంగా రూపొందించిన అత్యాధునిక కమ్యూనికేషన్ ఉపగ్రహం **సీఎంఎస్-03** ను విజయవంతంగా ప్రయోగించింది. శ్రీహరికోటలోని సతీశ్ ధావన్ స్పేస్ సెంటర్ నుంచి బాహుబలి రాకెట్ ద్వారా ఈ ఉపగ్రహాన్ని నింగిలోకి పంపారు.

## పేదోళ్ల ఇండ్లు తప్ప పెద్దోళ్ల భవంతులు కూల్చే ధైర్యం లేదు

- హైడ్రాపై మాజీ మంత్రి కేటీఆర్ సంచలన వ్యాఖ్యలు
- పదేళ్ల కేసీఆర్ పాలనలో నిర్మాణాలు.. కాంగ్రెస్ పాలనలో కూల్చివేతలు

**హైదరాబాద్, నవంబర్ 2:** కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకో న్యాయం, పెద్దోళ్లకో న్యాయమనే రీతిలో పనిచేస్తోందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ ఆరోపించారు. ప్రభుత్వ భూముల పరిరక్షణ పేరుతో హైడ్రా విధ్వంసం సృష్టిస్తోందని మండిపడ్డారు. మిగతా 2లో.



## మొంథా తుపాను బాధితులను పరామర్శించనున్న వైఎస్ జగన్

- ఈనెల 4న కృష్ణా జిల్లాలో మాజీ సీఎం పర్యటన
- పెనమలూరు, పామర్రు, పెడన, మచిలీపట్నంలో పర్యటించనున్న జగన్
- దెబ్బతిన్న పంటల పరిశీలన
- ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి రైతులకు న్యాయం చేయడమే లక్ష్యమని వెల్లడి



**అమరావతి :** వైసీపీ అధినేత జగన్ మొంథా తుపాను ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించనున్నారు. నవంబర్ 4వ తేదీ మంగళవారం ఆయన కృష్ణా జిల్లాలో పర్యటించి, పంటలు నష్టపోయిన రైతులను పరామర్శించనున్నారు. మిగతా 2లో.

# మన మహిళలు విశ్వవిజేతలు

**ముంబయి**

ఐసీసీ మహిళల వన్డే వరల్డ్‌కప్ ట్రోఫీ మన సొంతమైంది. గ్రూప్ దశలో మిశ్రమ ప్రదర్శనతో కంగారు పెట్టినా.. సెమీఫైనల్లో అసమాన రీతిలో ఆస్ట్రేలియాను ఓడించిన భారత్ ఆదివారం ముంబయిలోని డివై పాటిల్ స్టేడియంలో జరిగిన టైటిల్ పోరులోనూ అదరగొట్టింది. బ్యాట్, బంతితో పాటు ఫీల్డింగ్‌లోనూ దక్షిణాఫ్రికాపై పైచేయి సాధించిన భారత్ తొలిసారి ఐసీసీ ప్రపంచకప్‌ను ముద్దాడింది. స్పిన్నర్లు దీప్తి శర్మ (5/39), షెఫాలీ వర్మ (2/36) కలిసి ఏడు వికెట్లతో మాయాజాలం సృష్టించగా 299 పరుగుల భారీ ఛేదనలో దక్షిణాఫ్రికా 246 పరుగులకే కుప్పకూలింది. ఓపెనర్ లారా వోల్వోర్ట్ (101, 98 బంతుల్లో 11 ఫోర్లు, 1 సిక్స్) శతకంతో ఒంటరి పోరాటం చేసినా.. మరో ఎండ్ నుంచి సరైన సహకారం దక్కలేదు. టజ్మిన్ బ్రిట్స్ (23), సునె లుస్ (25), అనెరి డెర్క్‌సెన్ (35)లు మంచి ఆరంభాలను సద్వినియోగం చేసుకోలేదు. తొలుత బ్యాటింగ్ చేసిన భారత్ 50 ఓవర్లలో 7 వికెట్లకు 298 పరుగులు చేసింది.

షెఫాలీ వర్మ (87, 78 బంతుల్లో 7 ఫోర్లు, 2 సిక్స్‌లు), దీప్తి శర్మ (58, 58 బంతుల్లో 3 ఫోర్లు, 1 సిక్స్) అర్ధ సెంచరీలతో రాణించారు. స్మృతీ మంధాన (45, 58 బంతుల్లో 8 ఫోర్లు), రిచా ఘోష్ (34, 24 బంతుల్లో 3 ఫోర్లు, 2 సిక్స్‌లు) ఆకట్టుకున్నారు. దక్షిణాఫ్రికా బౌలర్ ఖకా (3/58) మూడు వికెట్లు పడగొట్టింది. ఆల్‌రౌండ్ ప్రదర్శనతో అదరగొట్టిన షెఫాలీ వర్మ 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్'గా నిలిచింది. అంతకుముందు, వర్షంతో ఫైనల్ మ్యాచ్ రెండు గంటలు ఆలస్యంగా ఆరంభమైంది. రిజర్వ్ డే అందుబాటులో ఉన్నా.. ఎటువంటి ఓవర్ల కోత లేకుండా ఆదివారమే అంతిమ పోరు ముగిసింది.





### షెఫాలీ, దీప్తి దూకుడు

వర్షం ప్రభావిత మ్యాచ్‌లో టాస్ నెగ్గిన దక్షిణాఫ్రికా తొలుత బౌలింగ్ ఎంచుకుంది. పిచ్‌పై తేమ, పదునైన పేస్‌తో ఆరంభంలో వికెట్లు ఆశించిన సఫారీలకు ఓపెనర్లు షెఫాలీ వర్మ (87), స్మృతీ మంధాన (45) చెక్ పెట్టారు. సావధానంగా ఆడిన ఓపెనర్లు పవర్‌ప్లేలో వికెట్ నష్టపోకుండా 64 పరుగులు జోడించారు. మంధాన, షెఫాలీ మెరవటంతో తొలి వికెట్‌కు భారత్ 104 పరుగులతో అదిరే ఆరంభం అందుకుంది. అర్ధ సెంచరీ ముంగిట స్మృతీ నిష్క్రమించినా.. షెఫాలీ జోరు తగ్గలేదు. 5 ఫోర్లు, ఓ సిక్సర్‌తో 49 బంతుల్లోనే అర్ధ శతకం సాధించింది. సెమీస్ స్టార్ జెమీమా రొడ్రిగ్స్ (24)తో కలిసి షెఫాలీ మరో 62 పరుగుల భాగస్వామ్యంలో మెరిసింది. ఏడు ఫోర్లు, రెండు సిక్సర్లతో మెరిసిన షెఫాలీ వన్డేల్లో కెరీర్ ఉత్తమ స్కోరు సాధించింది. 166/1తో భారీ స్కోరు దిశగా సాగుతున్న భారత్‌ను ఖకా నిలువరించింది. వరుసగా షెఫాలీ, జెమీమా రొడ్రిగ్స్‌ను సాగనంపి సఫారీలను రేసులోకి తెచ్చింది. మిడిల్ ఆర్డర్‌లో హర్మన్‌ప్రీత్ కౌర్ (20) సహా ఆల్‌రౌండర్ ఆమన్‌జోత్ కౌర్ (12) అంచనాలను అందుకోలేదు.

ఆల్‌రౌండర్ దీప్తి శర్మ (58), వికెట్ కీపర్ రిచా ఘోష్ (34) ఆఖర్లో భారత ఇన్నింగ్స్‌ను నడిపించారు. సహజశైలిలో నెమ్మదిగా ఆడిన దీప్తి వికెట్ల మధ్య చురుగ్గా పరుగులు తీసింది. 2 ఫోర్లు, ఓ సిక్సర్‌తో 53 బంతుల్లో అర్ధ సెంచరీ సాధించింది. రిచా ఘోష్ కాస్త వేగంగా ఆడింది. 3 ఫోర్లు, 2 సిక్స్‌లతో ధనాధన్ షో చూపించింది. దీంతో భారత్ 50 ఓవర్లలో 7 వికెట్లకు 298 పరుగుల భారీ స్కోరు చేసింది. మిడిల్‌లో (11-40 ఓవర్లు) 4 వికెట్లకు 165 పరుగులు చేసిన భారత్.. ఆఖరు పది ఓవర్లలో 3 వికెట్లకు 69 పరుగులు సాధించింది. ఆరంభంలో షెఫాలీ, మంధాన%ఔ% ఆఖర్లో దీప్తి శర్మ, రిచా ఘోష్‌లు బాధ్యతాయుత ఇన్నింగ్స్‌లు ఆడారు. సఫారీ బౌలర్లలో ఖకా (3/58) మూడు వికెట్లతో రాణించింది.

### లారా పోరాటం వృథా



ప్రపంచకప్ ఫైనల్. సఫారీ లక్ష్యం 299 పరుగులు. డివై పాటిల్ స్టేడియం బ్యాటింగ్‌కు అనుకూలం. అయినా, టైటిల్ పోరు ఒత్తిడిలో ఛేదన అంత సులువు కాదు. ఓపెనర్లు లారా వోల్వోర్ట్ (101), టజ్మిన్ బ్రిట్స్ (23) చక్కటి భాగస్వామ్యం అందించారు. తొలి వికెట్‌కు ఓపెనర్లు 52 పరుగులు జోడించారు. వికెట్ల మధ్య పరుగులో సమన్వయ లోపంతో బ్రిట్స్ రనౌట్‌గా నిష్క్రమించింది. పవర్‌ప్లే ఆఖరు ఓవర్లో భారత్ బ్రేక్ సాధించింది. ఆ తర్వాత శ్రీ చరణి మాయ చేసింది. ప్రమాదకర అన్నెకె బాచ్ (0)ను ఎల్బీగా అవుట్ చేసింది. దీంతో 62/2తో దక్షిణాఫ్రికా ఒత్తిడిలో పడింది. ఓపెనర్ లారా వోల్వోర్ట్ ఓ ఎండ్‌లో నిలబడింది. దూకుడుగా ఆడుతూ రన్‌రేట్‌ను నియంత్రణలో ఉంచింది. సునె లుస్ (25), లారా జోడీ మూడో వికెట్‌కు 51 బంతుల్లో 52 పరుగులు జోడించి ఇన్నింగ్స్‌ను చక్కదిద్దే ప్రయత్నం చేశారు. ఇక్కడే హర్మన్‌ప్రీత్ కౌర్ కెప్టెన్సీ మంత్రాంగం పని చేసింది. పార్ట్‌టైమ్ స్పిన్నర్ షెఫాలీ వర్మ చేతికి బంతిని ఇచ్చిన హర్మన్‌కౌర్.. వరుస ఓవర్లలో వికెట్లు రాబట్టుకుంది. లుస్ రిటర్న్ క్యాచ్‌తో నిష్క్రమించగా.. మారిజానె కాప్ (4) లెగ్‌సైడ్ షాట్‌కు వెళ్లి వికెట్ కీపర్‌కు క్యాచ్ ఇచ్చింది. షెఫాలీ వరుస ఓవర్ల వికెట్లు దక్షిణాఫ్రికాను కోలుకోలేని దెబ్బకొట్టింది. అనెరి డిర్క్‌సెన్ (35), లారా ఆరో వికెట్‌కు 61 పరుగులు జోడించి సఫారీ శిబిరంలో ఆశలు రేపారు. 7 ఫోర్లు, ఓ సిక్సర్‌తో 45 బంతుల్లో అర్ధ సెంచరీ సాధించిన లారా.. 11 ఫోర్లు, ఓ సిక్సర్‌తో 96 బంతుల్లో సెంచరీ సాధించింది. రాధ ఓవర్లో వరుస సిక్సర్లతో చెలరేగిన డెర్క్‌సెన్.. భారత్‌ను ఒత్తిడికి గురి చేసింది. దీప్తి శర్మ మాయాజాలంతో డెర్క్‌సెన్ సహా జాఫ్టా, ట్రయాన్‌లు పెవిలియన్‌కు చేరారు. సెంచరీ తర్వాత లారా సైతం వికెట్ కోల్పోవటంతో సఫారీ ఆశలు ఆవిరయ్యాయి. 45.3 ఓవర్లలో దక్షిణాఫ్రికా 246 పరుగులకు ఆలౌటైంది. 52 పరుగుల తేడాతో భారత్ చారిత్రక విజయం సాధించింది. భారత బౌలర్లలో దీప్తి శర్మ (5/39) ఐదు వికెట్లతో మాయ చేయగా.. షెఫాలీ వర్మ (2/36) కీలక వికెట్లతో ఆకట్టుకుంది.

### స్కోరు వివరాలు

**భారత్ ఇన్నింగ్స్ :** స్మృతీ మంధాన (సి) జఫ్టా (బి) ట్రయాన్ 45, షెఫాలీ వర్మ (సి) లుస్ (బి) ఖకా 87, జెమీమా రొడ్రిగ్స్ (సి) వొల్వోర్ట్ (బి) ఖకా 24, హర్మన్‌ప్రీత్ కౌర్ (బి) మలబా 20, దీప్తి శర్మ (రనౌట్) 58, ఆమన్‌జోత్ కౌర్ (సి,బి) డిక్లర్క్ 12, రిచా ఘోష్ (సి) డెర్క్‌సెన్ (బి) ఖకా 34, రాధ నాటౌట్ 3, ఎక్స్‌ట్రాలు : 15, మొత్తం : (50 ఓవర్లలో 7 వికెట్లకు) 298.

వికెట్ల పతనం : 1-104, 2-166, 3-171, 4-223, 5-245, 6-292, 7-298.

బౌలింగ్ : మారిజానె కాప్ 10-1-59-0, అయబోంగ ఖకా 9-0-58-3, మలబా 10-0-47-1, నదినె డిక్లర్క్ 9-0-52-1, సునె లుస్ 5-0-34-0, చోలె ట్రయాన్ 7-0-46-1.

**దక్షిణాఫ్రికా ఇన్నింగ్స్ :** లారా వోల్వోర్ట్ (బి) ఆమన్‌జోత్ (బి) దీప్తి 101, టజ్మిన్ బ్రిట్స్ (రనౌట్) 23, బాచ్ (ఎల్బీ) శ్రీచరణి 0, సునె లుస్ (సి,బి) షెఫాలీ వర్మ 25, మరిజానె కాప్ (సి) ఘోష్ (బి) షెఫాలీ వర్మ 4, సినాలో జాఫ్టా (సి) రాధ (బి) దీప్తి 16, అనెరి డెర్క్‌సెన్ (బి) దీప్తి 35, ట్రయాన్ (ఎల్బీ) దీప్తి 9, నదినె (సి) హర్మన్‌ప్రీత్ (బి) దీప్తి 18, ఖకా (రనౌట్) 1, మలబా నాటౌట్ 0, ఎక్స్‌ట్రాలు : 14, మొత్తం : (45.3 ఓవర్లలో ఆలౌట్) 246.

**వికెట్ల పతనం :** 1-51, 2-62, 3-114, 4-123, 5-148, 6-209, 7-220, 8-221, 9-246, 10-246.

**బౌలింగ్ :** రేణుక సింగ్ 8-0-28-0, క్రాంతి గౌడ్ 3-0-16-0, ఆమన్‌జోత్ కౌర్ 4-0-34-0, దీప్తి శర్మ 9.3-0-39-5, శ్రీ చరణి 9-0-48-1, రాధ యాదవ్ 5-0-45-0, షెఫాలీ వర్మ 7-0-36-2.

## మొంథా తుపాను బాధితులను పరామర్శించనున్న వైఎస్ జగన్

**(మొదటి పేజీ తరువాయి)**

ఈ పర్యటనలో భాగంగా ఆయన పెనమలూరు, పామర్రు, పెదన, మచిలీపట్నం నియోజకవర్గాల్లోని గ్రామాలను సందర్శిస్తారు. తుపాను కారణంగా తీవ్రంగా నష్టపోయిన అన్నదాతలకు సంఘీభావం తెలిపేందుకు ఈ పర్యటన చేపట్టినట్లు పార్టీ వర్గాలు వెల్లడించాయి. ముఖ్యంగా పెదన, మచిలీపట్నంలో క్షేత్రస్థాయిలో దెబ్బతిన్న పంటలను స్వయంగా పరిశీలించి, రైతులతో ముఖాముఖి మాట్లాడనున్నారు.

జగన్ పర్యటన వివరాలను మాజీ మంత్రి పేర్ని నాని, ఎమ్మెల్సీ తలశిల రఘురాం శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇటీవల సంభవించిన మొంథా తుపాను కారణంగా రాష్ట్రంలో భారీ వర్షాలు, బలమైన గాలులకు పంటలకు తీవ్ర నష్టం వాటిల్లిందని, రైతులు కుదేలయ్యారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. అధికారంలోకి వచ్చిన చంద్రబాబు ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలమైందని వారు విమర్శించారు. గత వైసీపీ ప్రభుత్వంలో రైతులకు అండగా నిలిచిన ఉచిత పంటల బీమా వంటి కీలక పథకాలను రద్దు చేయడం వల్ల రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని ఆరోపించారు.

ఏ సీజన్‌లో నష్టం జరిగితే అదే సీజన్‌లో పరిహారం అందించే విధానానికి ప్రస్తుత ప్రభుత్వం స్వస్తి పలికిందని వారు దుయ్యబట్టారు. గత 18 నెలల్లో రాష్ట్రంలో 16 సార్లు అల్పపీడనాలు, తుపానులు సంభవించినా రైతులకు సరైన సహాయం అందలేదని పేర్కొన్నారు. సుమారు రూ.600 కోట్ల మేర ఇన్‌పుట్ సబ్సిడీని ప్రభుత్వం పెండింగ్‌లో పెట్టిందని, రైతు భరోసా కేంద్రాలు (ఆర్బీకేలు), ఈ-క్రాప్ విధానాన్ని నిర్వీర్యం చేసిందని వారు ఆరోపించారు. రైతుల సంక్షేమాన్ని ప్రభుత్వం పూర్తిగా విస్మరించిందని విమర్శలు గుప్పించారు. ఇలాంటి క్లిష్ట పరిస్థితుల్లో మొంథా తుపాను రైతుల నడ్డి విరిచిందని, ప్రభుత్వం నుంచి స్పష్టమైన హామీ గానీ, కార్యాచరణ గానీ లేకపోవడంతో రైతులకు భరోసా కల్పించేందుకే జగన్ ఈ పర్యటన చేపడుతున్నారని పేర్ని నాని, తలశిల రఘురాం వివరించారు. రైతుల పక్షాన నిలబడి, వారి గళాన్ని బలంగా వినిపించి, ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావడం ద్వారా వారికి న్యాయం జరిగేలా చూడటమే ఈ పర్యటన ముఖ్య ఉద్దేశమని వారు స్పష్టం చేశారు. రైతుల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి, వారికి తక్షణ సాయం అందేలా కృషి చేస్తామని తెలిపారు.

## సీఎంఎస్-03 గ్రాండ్ సక్సెస్

**(మొదటి పేజీ తరువాయి)** నిర్ణీత సమయానికి నింగిలోకి దూసుకెళ్లిన రాకెట్, **సీఎంఎస్-03** – 03 ఉపగ్రహాన్ని కచ్చితత్వంతో నిర్దేశిత కక్ష్యలోకి ప్రవేశపెట్టింది. అనంతరం రాకెట్ నుంచి ఉపగ్రహం విజయవంతంగా విడిపోయిందని ఇస్రో శాస్త్రవేత్తలు ప్రకటించారు. ఈ ప్రయోగం సంపూర్ణ విజయం సాధించిందని, ఇంజెక్షన్ ప్రక్రియ కచ్చితంగా జరిగిందని వారు తెలిపారు. ఇది నేవీ యొక్క అంతరిక్ష ఆధారిత కమ్యూనికేషన్ వ్యవస్థను, సముద్ర జలాలపై నిఘా సామర్థ్యాన్ని గణనీయంగా బలోపేతం చేయనుంది. నావికాదళం కార్యాచరణ అవసరాలకు తగినట్లుగా

## రాజస్థాన్‌లోని జోధ్‌పూర్‌లో ఘోర రోడ్డు ప్రమాదం

**ఆగి ఉన్న ట్రక్కును ఢీకొట్టిన యాత్రికుల టెంపో ట్రావెలర్ -ఈ దుర్ఘటనలో 18 మంది అక్కడికక్కడే మృతి**

రాజస్థాన్‌లో ఆదివారం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. జోధ్‌పూర్ జిల్లాలో యాత్రికులతో వెళుతున్న ఓ టెంపో ట్రావెలర్, రోడ్డు పక్కన ఆగి ఉన్న ట్రక్కును బలంగా ఢీకొట్టింది. ఈ దుర్ఘటనలో 18 మంది అక్కడికక్కడే మృతి చెందగా, మరో ఆరుగురు తీవ్రంగా గాయపడ్డారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, జోధ్‌పూర్‌లోని సుర్‌సాగర్ ప్రాంతానికి చెందిన కొందరు యాత్రికులు బికనీర్ జిల్లాలోని కొలాయత్ జాతరకు వెళ్లి టెంపో ట్రావెలర్‌లో తిరిగి వస్తున్నారు. ఈ క్రమంలో ఫలోడి సబ్-డివిజన్‌లోని మటోడా ప్రాంతం సమీపంలో ఈ ప్రమాదం చోటుచేసుకుంది. ప్రమాద సమయంలో వాహనం అతివేగంతో ఉన్నట్లు ప్రాథమిక దర్యాప్తులో తేలింది. తెల్లవారుజామున వెలుతురు తక్కువగా ఉండటంతో డ్రైవర్ రోడ్డు పక్కన నిలిపి ఉంచిన ట్రక్కును గమనించలేకపోయి ఉంటారని పోలీసులు



భావిస్తున్నారు. ప్రమాదం ఎంత తీవ్రంగా ఉందంటే, టెంపో ట్రావెలర్ ముందు భాగం పూర్తిగా నుజ్జునుజ్జయింది. సమాచారం అందుకున్న వెంటనే స్థానికులు, పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. గాయపడిన వారిని సమీపంలోని ఆసుపత్రికి తరలించగా, మృతదేహాలను పోస్ట్‌మార్టం నిమిత్తం తరలించారు. మృతులను గుర్తించి, వారి కుటుంబ సభ్యులకు సమాచారం అందించే ప్రయత్నాలు జరుగుతున్నాయి.

ఈ దుర్ఘటనపై రాజస్థాన్ ముఖ్యమంత్రి భజన్ లాల్ శర్మ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. "ఫలోడిలోని మటోడా ప్రాంతంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ప్రాణనష్టం జరగడం అత్యంత విషాదకరం, హృదయ విదారకం. మృతుల కుటుంబాలకు నా ప్రగాఢ సానుభూతి. గాయపడిన వారందరికీ మెరుగైన చికిత్స అందించాలని జిల్లా పరిపాలన అధికారులను ఆదేశించాను. మృతుల ఆత్మకు శాంతి చేకూరాలని, గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నాను" అని ఆయన 'ఎక్స్'లో పేర్కొన్నారు.

ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ప్రమాదానికి గల కచ్చితమైన కారణాలను తెలుసుకునేందుకు రెండు వాహనాలకు మెకానికల్ పరీక్షలు నిర్వహించనున్నట్లు అధికారులు తెలిపారు.

## పేదోళ్ల ఇండ్లు తప్ప పెద్దోళ్ల భవంతులు కూల్చే ధైర్యం లేదు

**(మొదటి పేజీ తరువాయి)**

హైడ్రా చర్యలపై ఆదివారం ఆయన తెలంగాణ భవన్‌లో పవర్‌పాయింట్ ప్రజంటేషన్ ఇచ్చారు. కేసీఆర్ పదేళ్ల పాలనలో రాష్ట్రంలో నిర్మాణాలు మాత్రమే కనిపిస్తాయి.. కానీ కాంగ్రెస్ పాలనలో కూల్చివేతలే కనిపిస్తున్నాయని విమర్శించారు. కేసీఆర్ పాలనలో సచివాలయం, టీహబ్, వీహబ్, పోలీసు కమాండ్ కంట్రోల్ సెంటర్ నిర్మించామని ఆయన గుర్తుచేశారు. హైదరాబాద్ నగరంలో 42 ఫ్లైఓవర్లు, అండర్ పాస్‌లు నిర్మించామని మాజీ మంత్రి చెప్పారు.

**పేదల పైనే హైడ్రా ప్రతాపం..** ప్రభుత్వ భూముల పరిరక్షణ పేరుతో హైడ్రా పేదవాళ్ల ఇళ్లను కూల్చేస్తోందని కేటీఆర్ ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వల్ల అన్యాయం జరిగిన వారికి బీఆర్ఎస్ అధికారంలోకి రాగానే న్యాయం చేస్తామని కేటీఆర్ హామీ ఇచ్చారు. ప్రభుత్వ భూములను, చెరువులను ఆక్రమించిన పెద్దోళ్ల విషయంలో హైడ్రా చూసీచూడనట్లు వ్యవహరిస్తోందని మండిపడ్డారు. మంత్రి పొంగులేటి చెరువును పూడ్చి ఇల్లు కడితే ఆ ఇంటిని

## నకిలీ మద్యం కేసులో మాజీ మంత్రి జోగి రమేశ్ అరెస్టు

**(మొదటి పేజీ తరువాయి)**

తొలుత ఆయన అనుచరుడైన రామును విచారణ నిమిత్తం అదుపులోకి తీసుకున్నారు. అనంతరం, హైడ్రామా నడుమ జోగి రమేశ్‌ను అరెస్టు చేశారు. ఈ విషయం తెలుసుకున్న వైసీపీ కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో ఆయన ఇంటి వద్దకు చేరుకున్నారు. వారికి అభివాదం చేస్తూనే జోగి రమేశ్ పోలీసు వాహనంలోకి ఎక్కారు. ఈ కేసులో ప్రధాన నిందితుడిగా ఉన్న అద్దేపల్లి జనార్థనరావు ఇచ్చిన వాంగ్మూలం ఆధారంగానే జోగి రమేశ్‌ను అరెస్టు చేసినట్లు తెలుస్తోంది. జోగి రమేశ్ ప్రోద్బలంతోనే తాను నకిలీ మద్యం తయారు చేసినట్లు జనార్థనరావు విచారణలో వెల్లడించినట్టు సమాచారం. ఈ వాంగ్మూలాన్ని కీలక ఆధారంగా తీసుకుని సిట్ అధికారులు తదుపరి చర్యలు చేపట్టారు. అయితే, ఈ ఆరోపణలను జోగి

# బహిరంగ ప్రదేశాల్లో మద్యం పై నిషేధాజ్ఞలు కొనసాగింపు

- అనుమతి లేని డ్రోన్,డిజె సౌండ్స్ పై చర్యలు
- రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో సిటీ పోలీస్ యాక్ట్ అమలు : పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా




చర్చ:- గోదావరి ఖని :సాధారణ పౌరులు ప్రధానంగా మహిళలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని రామగుండం కమిషనరేట్ పరిధిలో మంచిర్యాల, పెద్దపల్లి జోన్ లలో బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం పై అమల్లో ఉన్న నిషేధాజ్ఞలను పొడిగిస్తున్నామని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఒక ప్రకటనలో తెలిపారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించి మద్యం ప్రియులు పాల్పడుతున్న ఆగడాలపై పలు ఫిర్యాదులు వస్తున్న నేపథ్యంలో ఈ చర్యలు తీసుకున్నామని తెలపడం జరిగింది. మద్యం సేవించి వీధుల్లో రోడ్లపైన అసభ్య పదజాలంతో మాట్లాడటం, అన్ని వర్గాల ప్రజలకు ఇబ్బందిగా పరిణమిదని, మద్యం ప్రియులు ఆగడాలకు కళ్లెం వేయడంలో పాటు ప్రజల భద్రత రక్షణ కోసం నిషేధాజ్ఞలు నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. లిఈ నిషేధాజ్ఞలు 01-11-2025 నుండి 01-12-2025 వరకు కొనసాగుతాయని తెలిపారు. పరిస్థితుల ప్రభావం దృష్ట్యా ఈ కాలం పరిమితి పొడిగిం చబడే అవకాశం ఉందని అన్నారు. (భారతియ న్యాయ సం హిత) 223, హైదరాబాద్ నగర పోలీసు చట్టం, 1348 ఫసలీ నిబంధనలను అనుసరించి నిషేధాజ్ఞలు ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సిపి హెచ్చరించారు

■ డీజే ,డ్రోన్ లపై నిషేధాజ్ఞలు పొడగింపు

రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో మంచిర్యాల, పెద్దపల్లి జోన్ లలో డీజే సౌండ్ ల వినియోగంపై అమల్లో ఉన్న నిషేధాజ్ఞలు పొడగించమని అని సిపి గారు తెలిపారు. ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేశామని అన్నారు. చిన్నపిల్లలు వృద్ధులు రోగులు, విద్యార్థుల విద్యాభ్యాసానికి భంగం కలగకుండా, శబ్ద కాలుష్యం నుంచి కాపాడేందుకు భారీ సౌండ్ లతో కూడిన డిజె సౌండ్ వినియోగం పై నిషేధాజ్ఞలు విధించారు. వివిధ కార్యక్రమాల సందర్భంగా ప్రజల సమీకరణ, ప్రదర్శనల కోసం డీజే సౌండ్ల వినియోగిస్తున్నారని అయితే వివిధ కార్యక్రమాల నిర్వహణకు మైక్ సెట్ వినియోగం తప్పనిసరి అని అనిపిస్తే సంబంధిత డివిజన్ ఏసిపి ల అనుమతి పొందాలని సూచించారు. ఏయే ప్రాంతాల్లో ఏ మేరకు ఏ స్థాయిలో మైక్ సెట్ లో వినియోగించాలో ఉన్నాయని పేర్కొన్నారు. ఈ నిషేధాజ్ఞలు 01-11-2025 నుండి 01-12-2025 వరకు కొనసాగుతాయని తెలిపారు పరిస్థితుల ప్రభావం ఈ కాలం పరిమితి పొడిగించబడే అవకాశం ఉందని అన్నారు. (భారతియ న్యాయ సంహిత) 223, హైదరాబాద్ నగర పోలీసు చట్టం, 1348 ఫసలీ నిబంధనలను అనుసరించి నిషేధాజ్ఞలు ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సిపి హెచ్చరించారు.

■ రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో సిటీ పోలీస్ యాక్ట్ అమలు

రామగుండం పోలీస్ కమిషనరేట్ పెద్దపల్లి, మంచిర్యాల జోన్ ల పరిధిలో రామగుండం పోలీస్ కమిషనరేట్ 7 (1), 2016, యాక్ట్, 22 (1) మరియు 22 (2) 22 (3) సిటీ పోలీస్ యాక్ట్, 1348 ఫాస్లి సెక్షన్ 30 పోలీస్ యాక్టు 1861 ప్రకారం తేది 01-11-2025 ఉదయం 6:00 నుండి 01-12-2025 ఉదయం 6 గంటల వరకు ఆమలులో వుంటుంది. అని రామగుండం పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా గారు ఒక ప్రకటన లో తెలిపారు. రామగుండం కమిషనరేట్ పరిధిలో ఎలాంటి ధర్నాలు, ర్యాలీలు, రాస్తారోకోలు, సభలు, సమావేశాలు నిర్వహించకూడదు. పైన పేర్కొన్న కార్యక్రమాల నిర్వహణకు ముందుగా పోలీస్ అధికారుల అనుమతి తీసుకోవాలి, బంద్ ల పేరిట వివిధ కారణాలను చూపుతూ బలవంతంగా వివిధ సంస్థలు, కార్యాలయాలను మూసి వేయాలని ఒత్తిడి, బెదిరింపులకు గురిచేసే వారిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటాము. మరియు శాంతిభద్రతల పరిరక్షణ నిరంతరం శ్రమిస్తున్న పోలీసులకు అన్ని వర్గాల ప్రజలు సహకారం అందించాలని పోలీస్ కమిషనర్ గారు సూచించారు

# స్లాట్ విధానంతోనే పత్తి కొనుగోళ్లు

- ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి



చర్చ :- కరీంనగర్ :స్లాట్ విధానంలోనే పత్తి కొనుగోలు జరుగుతున్నాయని మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ చెప్పారు. ఆదివారం ఇల్లంతకుంట మండల కేంద్రంలో రెండుచోట్ల సీసీఐ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన పత్తి కొనుగోలు కేంద్రాలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సీసీఐ) స్లాట్ బుకింగ్ విధానం ద్వారానే పత్తి కొనుగోలు చేపడుతున్నదని చెప్పారు. పత్తి కొనుగోళ్లలో అక్రమాలను నివారించేందుకు సీసీఐ ఈ కొత్త విధానం ప్రవేశపెట్టిందన్నారుకొనుగోలు కేంద్రాలకు ధాన్యం తీసుకొచ్చిన విధంగా కాకుండా ముందస్తుగా సిసిఐ, వ్యవసాయ శాఖ అధికారులు ఇచ్చిన సమయానికి మాత్రమే కొనుగోలు కేంద్రాలకు పత్తిని తీసుకురావాలని ఆయన రైతులకు సూచించారు. స్లాట్ బుకింగ్ విధానం వల్ల రైతులు కొనుగోలు కేంద్రాల వద్ద పడిగాపులు పడాల్సిన అవస్థ తప్పుతుందని ఆయన పేర్కొన్నారు. ఈ ఏడాది పత్తికి మద్దతు ధర క్వింటాలుకు రూ.8,110గా ప్రభుత్వం ప్రకటించిందని ఆయన తెలిపారు.సీసీఐ మార్గదర్శకాల మేరకు పత్తిలో తేమ శాతం, నాణ్యత ఉంటే గరిష్ఠ ధర దక్కుతుందన్నారు. పత్తిని మధ్య దళారులకు విక్రయించి మోసపోకుండా పత్తి కొనుగోలు కేంద్రాలకు మాత్రమే తీసుకువచ్చి మద్దతు ధర పొందాలని ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ కోరారు.

ఈ కార్యక్రమంలో ఇల్లంతకుంట మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి భాస్కర్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఐరెడ్డి చైతన్య మహేందర్ రెడ్డి, వైస్ చైర్మన్ ఎలగందుల ప్రసాద్ , మాజీ ఎంపీపీలు ఊట్కూరి వెంకట రమణారెడ్డి, గుడిసె ఐలయ్య యాదవ్, ఏఎంసి డైరెక్టర్లు,పార్టీ నాయకులు పసుల వెంకటి, రాజేశం సురేందర్ రెడ్డి తిరుపతి గౌడ్ సత్యారెడ్డి, తోపాటు వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, కార్యకర్తలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# అర్బన్ బ్యాంక్ ఎన్నికల్లో నైతిక విజయం మా ప్యానల్ దే..

- గెలుపు కోసం శాయ శక్తుల కృషి చేశాం..
- కొన్ని ఓట్ల తేడాతో
- మా అభ్యర్థులు ఓడిపోయారు..
- కర్ర రాజశేఖర్ బీఆర్ఎస్
- బిజెపితో అపవిత్ర పొత్తు..
- అనైతిక చర్యలతోనే గెలుపు..
- కర్ర రాజశేఖర్ వ్యవహారంపై
- అధిష్టానం పెద్దలకు ఫిర్యాదు చేస్తాం..
- మా ప్యానల్ నుంచి గట్టి పోటీ ఇచ్చాం..
- మా కేడర్లో నూతన ఉత్సాహాన్ని నింపాం..
- పార్టీ గ్రాఫ్ పెరగడానికి ఎన్నికల్లో
- మా ప్యానల్ పోటీ..
- ఇందులో విజయం సాధించాం..
- రాబోయే ఎన్నికల్లో రెట్టింపుపైనా
- ఉత్సాహంతో పని చేస్తాం..
- స్థానిక ఎన్నికలు, మున్సిపల్ ఎన్నికల్లో పార్టీ అభ్యర్థుల విజయానికి కృషి చేస్తాం..
- అర్బన్ బ్యాంకును అభివృద్ధి దిశగా తీసుకెళ్లాలి..
- బ్యాంకు పై ఎలాంటి ఆరోపణలు రాకుండా కొత్త పాలకవర్గం జాగ్రత్తలు తీసుకోవాలి..
- తమ ప్యానెల్ కు ఓటు వేసిన అర్బన్ బ్యాంక్ ఓటర్లు సహకరించిన వారందరికీ కృతజ్ఞతలు..
- అర్బన్ బ్యాంకు నూతన డైరెక్టర్లకు అభినందనలు.
- కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు..

చర్చ :- కరీంనగర్ :అర్బన్ బ్యాంక్ ఎన్నికల్లో నైతిక విజయం మా ప్యానెల్ దేనని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు పేర్కొన్నారు. కర్ర రాజశేఖర్ పానెల్ బీఆర్ఎస్ బిజెపితో అపవిత్ర పొత్తు పెట్టుకున్నారని ఆరోపించారు. కొద్ది ఓట్ల తేడాతోనే తమ ప్యానల్ అభ్యర్థులు ఓడిపోయారని తెలిపారు. అనైతిక చర్యలతోనే కర్ర రాజశేఖర్ ప్యానల్ గెలుపొందిందని పేర్కొన్నారు. కర్ర రాజశేఖర్ వ్యవహారంపై అధిష్టానం పెద్దలకు ఫిర్యాదు చేస్తామని పేర్కొన్నారు.కొత్తపల్లి లోని వెలిచాల ప్రజా కార్యాలయంలో ఆదివారం వెలిచాల రాజేందర్ రావు ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ అర్బన్ బ్యాంక్ ఎన్నికల్లో గెలిచిన డైరెక్టర్లు అందరికీ హృదయపూర్వక అభినందనలు తెలిపారు. అదేవిధంగా తమ ప్యానెల్ గెలుపునకు సహకరించిన అర్బన్ బ్యాంక్ మెంబర్లు ప్రతి ఒక్కరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. తమ ప్యానెల్ అభ్యర్థులు గట్టి పోటీ ఇచ్చారని కొద్ది ఓట్ల తేడాతో ఓడిపోయారని పేర్కొన్నారు. మా ప్యానల్ అభ్యర్థి లక్ష్మణరాజు తొమ్మిది ఓట్ల తేడాతో ఓడిపోయారని తెలిపారు. బ్యాంక్ ఎన్నికల ద్వారా కాంగ్రెస్ పార్టీ కేడర్లో నూతన ఉత్సాహాన్ని నింపామని చెప్పారు. పార్టీ నాయకులు కార్యకర్తలు ఆత్మస్థైర్యం దెబ్బతినకుండా ఉండేందుకు అర్బన్ బ్యాంక్ ఎన్నికల్లో తమ ప్యానెల్ ద్వారా పోటీ చేశామని పేర్కొన్నారు. మంత్రులు పొన్నం ప్రభాకర్ తుమ్మల నాగేశ్వరరావు విప్ ఆది శ్రీనివాస్ ఆశీస్సులు తీసుకొని బరిలో దిగామని రాజేందర్ రావు తెలిపారు. ఎన్నికల్లో నీతిగా నిజాయితీగా స్వచ్ఛందంగా సేవలం దించే అభ్యర్థులను పోటీలో పెట్టామని ఓటర్లను కలువడంలో కొంత వెనుకబడ్డామని అయినా మెజార్టీ ఓట్లను గణనీయంగా సాధించి గట్టి పోటీ ఇచ్చామని స్పష్టం చేశారు. అర్బన్ బ్యాంకు మెంబర్లకు సంబంధించి కేవైసీ లు కూడా చేయలేని స్థితిలో అర్బన్ బ్యాంకు వ్యవహారం ఉందన్నారు. అందరు మెంబర్లకు సంబంధించిన ఫోన్ నెంబర్లు సైతం బ్యాంకులో అందుబాటులో లేవని ఇది బ్యాంకు పరిస్థితి అని పేర్కొన్నారు. అస్తవ్యస్తంగా మారిన అర్బన్ బ్యాంకు వ్యవస్థను ప్రక్షాళన చేసి ఖాతాదారులకు మెంబర్లకు పారదర్శకంగా సేవలందించేందుకు ఎన్నికల్లో నిర్మల భరోసా ప్యానల్ పెట్టాల్సి వచ్చిందని పేర్కొన్నారు.అర్బన్ బ్యాంకు ఎన్నికలను స్ఫూర్తిగా తీసుకొని రెట్టింపు పైన ఉత్సాహంతో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలు, మున్సిపల్ ఎన్నికల్లో కచ్చితంగా పార్టీ అభ్యర్థుల గెలుపునకు నూటికి నూరుశాతం పని చేస్తామని పేర్కొన్నారు. కచ్చితంగా కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేయడం లక్ష్యంగా పనిచేస్తామన్నారు. అర్బన్ బ్యాంకు ఎన్నికలను స్ఫూర్తిగా తీసుకొని రెట్టింపు పైనా ఉత్సాహంతో కష్టపడి కాంగ్రెస్ పార్టీకి పునర్ వైభవం తీసుకొస్తామని స్పష్టం చేశారు. కాంగ్రెస్ మద్దతుతో స్వతంత్రంగా క్లీన్ ప్యానల్ ఏర్పాటుచేసి కాంగ్రెస్ కార్యకర్తల్లో ఉత్సాహం చైతన్యం కలిగించామని పేర్కొన్నారు. కరీంనగర్ ప్రజలకు గర్వకారణంగా గౌరవంగా నిలిచే స్వచ్ఛమైన నీతివంతమైన సేవలు అందించడంతోపాటు డిజిటల్ మరియు కస్టమర్ల ఫ్రెండ్లీ బ్యాంకు నిర్మించాలనే ఉద్దేశంతో ఈ ప్యానల్ తో బరిలో నిలిచామని పేర్కొన్నారు. ఎన్నికల్లో బిజెపి బీఆర్ఎస్ మధ్య ఉన్న మ్యాచ్ ఫిక్సింగ్ ను కరీంనగర్ ప్రజల ముందు బహిర్గతం చేశామని పేర్కొన్నారు. ఎన్నికల సమయంలో చేతులు కలపడం ప్రజలు గమనించారని ఈ విధమైన అసహజకుటములకు ప్రజలు ముగింపు పలకాలని కోరారు.. ఓటు హక్కు లేకపోయినా పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పోలింగ్ కేంద్రాలకు తమకు మద్దతుగా తరలివచ్చి పార్టీ పట్ల వారికున్న అంకిత భావాన్ని వ్యక్తం చేశారని పేర్కొన్నారు. మా ప్యానల్ నుంచి ఇద్దరు ఘనవిజయం సాధించారని, మరో ఇద్దరు స్వల్ప ఓట్ల తేడాతో ఓడిపోయారని తెలిపారు. మహిళా అభ్యర్థికి 1150 ఓట్లు పడ్డాయని ఎస్సీ అభ్యర్థితో సహా మరికొందరు 600 నుంచి 700 వరకు ఓట్లు సాధించారని ఇది గెలిచిన అభ్యర్థుల ఓటు స్థాయిని దృష్టిలో ఉంచుకుంటే చాలా మంచి ఫలితం అన్నారు. ఈసారి మూడు బ్యాలెట్లు ఇవ్వడం వల్ల బ్యాంకు ఓటర్లలో కొంత గందరగోళం ఏర్పడిందన్నారు. తక్కువగా సమయభం ఉండడం వల్ల ఈ విధానంపై తగిన అవగాహన కల్పించలేకపోయామని తెలిపారు. 850 ఓట్లు ఎస్సీ అభ్యర్థి బ్యాలెట్లో చెల్లని ఓట్లు పడ్డాయని, మా ప్యానల్ కు చెందిన వారికి 250 కంటే ఎక్కువ ఓట్లు చెల్లనివి పడ్డాయని చెప్పారు. కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు రెట్టింపైన ఉత్సాహంతో ముందుకు సాగాలని కోరారు.కరీంనగర్ ప్రజలు ఇకపై బ్యాంకు వ్యవహారాల్లో అవినీతి అక్రమాల పట్ల అప్రమత్తంగా ఉండాలని విజ్ఞప్తి చేశారు. నూతన పాలకవర్గం ఇకపై ఎలాంటి అవినీతి అక్రమాలు జరగకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు. పోలింగ్ ప్రాంతానికి పెద్ద సంఖ్యలో వచ్చి తనకు ప్యానెల్ అభ్యర్థులకు సంఘీభావం తెలిపిన కరీంనగర్ ప్రజలకు కాంగ్రెస్ కార్యకర్తలకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలుపుతున్నానని పేర్కొన్నారు. వీరి మద్దతు తనను మరింత బలంగా ధైర్యంగా ముందుకు నడిపిస్తుం దన్నారు. ఇక పార్టీ బలోపేతంతో పాటు రాబోయే స్థానిక సం స్థలు మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల విజయానికి ఎల్లప్పుడూ తోడ్పాటునందిస్తానని పేర్కొన్నారు. అందరూ గెలిచేలా ప్రత్యేకంగా కృషి చేస్తానని తెలిపారు. ఈ సందర్భంగా ప్యానెల్ నుంచి గెలిచిన డైరెక్టర్లు ఉయ్యాల ఆనందం, అనరాసు కుమారుకు శాలువాలు కప్పి వెలిచాల రాజేందర్రావు ఘనంగా సన్మానించారు. ఈ విలేకరుల సమావేశంలో నూతన అర్బన్ బ్యాంక్ డైరెక్టర్లు ఉయ్యాల ఆనందం, అనరాసు కుమార్ కాంగ్రెస్ నాయకులు చిందం శ్రీనివాస్, తాండ్ర శంకర్, ఎం ఏ కరీం, కాసరపు కిరణ్, గండి గణేష్, అనంతుల రమేష్ తదితరులు పాల్గొన్నారు.



# రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా జాడిశ్రీనివాస్



పెద్దపల్లి జిల్లా : తెలంగాణ జాగృతి టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా పెద్దపల్లి జిల్లా ధర్మారం మండలం సాయంపేట ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు జాడి శ్రీనివాస్ ఎన్నికయ్యారు.తెలంగాణ ఉద్యమంలో తన ఆటపాటలతో కీలక భూమిక పోషించిన జాడి శ్రీనివాస్ ఎన్నో సామాజిక సేవా కార్యక్రమాలునిర్వహించారు ఇటీవల రాష్ట్ర స్థాయిలో ఉపాధ్యాయ సమస్యలపై పోరుబాట మొదలు పెట్టిన తెలంగాణ జాగృతి స్వచ్ఛంద సంస్థ తెలంగాణ జాగృతి టీచర్స్ ఫెడరేషన్ ఏర్పాటు చేశారు.ఉపాధ్యాయ సమస్యల సాధన కొరకు స్థాపించిన నూతన సంఘంలో ఉపాధ్యాయ సమస్యలపై, విద్యారంగ వ్యవస్థపై అవగాహన కలిగిన జాడి శ్రీనివాస్ ను తొలి రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా తెలంగాణ జాగృతి వ్యవస్థాపక అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత నియమించారు.వీరి నియామకం పట్ల ధర్మారం మండల ఉపాధ్యాయులు సంతోషం వ్యక్తం చేశారు. తనను రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియమించటం పట్ల జాడి శ్రీనివాస్ అధినేత్రి కవితక్కకు కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రమాదకరంగా ఉన్న మొండికుంట అశ్వాపురం రహదారి

- కొత్త రోడ్డు వేయాలని సిపిఎం నాయకులు దండి రాములు, సుధాకర్ రెడ్డి డిమాండ్



చర్చ, అశ్వాపురం:మండల పరిధిలోని మొండికుంట నుండి అశ్వాపురం వెళ్లే ప్రధాన రహదారిలో నిత్యం వేలాది వాహనాలు రాకపోకలు సాగిస్తుంటాయని, ఈ రహదారి మొత్తం గుంతలమయం అయిందని సీపీఎం మండల నాయకులు దండి రాములు, వెనికేసి సుధాకర్రెడ్డిలు ఆవేదన వ్యక్తం చేశారు. ఆదివారం వారిరువురూ విలేకరులతో మాట్లాడుతూ ఈ రహదారి దుస్థితిని ఇప్పటికైనా గ్రహించి అధికారులు, ప్రజాప్రతినిధులు వెంటనే స్పందించి రహదారిని పునర్ నిర్మిచాలని డిమాండ్ చేశారు. రోడ్ మొత్తం పెద్ద పెద్ద గుంతలు పడటం వలన రాత్రి పూట వాహనదారులకు గోతుల స్థితి తెలియక కిందపడి వికలాంగులుగా మారుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆర్అండ్ బి వారు తాత్కాలికంగా మట్టి పోయటం వలన మళ్లీ వర్షాలు పడి మట్టి అంతా పోయి యదాస్థితికి వచ్చిందని, ఈ రహదారిపై ప్రయాణం చేయాలంటే ప్రాణాలు అరచేతిలో పెట్టుకోవలసిన పరిస్థితి ఏర్పడిందని అన్నారు. వాహనదారులు లక్షలాది రూపాయలు పన్నుల రూపంలో ప్రభుత్వానికి చెల్లిస్తున్నారనే విషయం తెలుసుకోవాలని, ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే స్పందించి రహదారి నిర్మాణం చేపట్టాలని డిమాండ్ చేశారు.

# ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధికి నిదర్శనం

- గతంలో ఇచ్చింది కాంగ్రెస్ ప్రభుత్వంలోనే ఇప్పుడు ఇచ్చేది కూడా కాంగ్రెస్ ప్రభుత్వంలోనే
- నగునూర్ లో ఇందిరమ్మ ఇళ్ల భూమి పూజలో పాల్గొన్న సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి





చర్చ :- కరీంనగర్ :ఇందిరమ్మ రాజ్యంలో ప్రతి కుటుంబానికి పక్కా ఇల్లు ఉండాలన్నదే కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యం అని సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి అన్నారు. కరీంనగర్ రూరల్ మండలం నంగునూరు లో ఇందిరమ్మ ఇండ్లకు భూమిపూజ చేసి పనులు ప్రారంభించారు.ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం పై ఆర్థిక భారం పడ్డప్పటికీ నియోజక వర్గానికి మూడు వేల అయిదువందల ఇండ్లు కట్టిస్తున్నామని అంతేగాక మిగిలిన అర్హత గల లబ్ధిదారులకు కూడా విడుతల వారీగా ఇండ్లు నిర్మించి ఇస్తామని నరేందర్ రెడ్డి పేర్కొన్నారు.సాయిల్ల మౌనికా మహేష్ ఇంటికి భూమి పూజ చేసి పనులు ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి లక్ష్మణ్ మాజీ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సాయిల్ల రాజు, గ్రామ శాఖ అధ్యక్షుడు తాళ్లపల్లి శేఖర్,ముద్దసాని యాదగిరి,బత్తిని శ్రీనివాస్,కొత్తకొండ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## జూబ్లీహిల్స్ నియోజకవర్గం బోరబండ డివిజన్లో గాంధీనగర్ లో


- బూడిద బిక్షమయ్య గౌడ్ మాజీ ఎమ్మెల్యే ఎన్నికల ప్రచారం





హైదరాబాద్ చర్చ ప్రతినిధి నవంబర్ 2 : గాంధీనగర్ లో కార్యకర్తలు ఇటీవల అనారోగ్యంతో ఉండడంతో వారి కుటుంబాలను పరామర్శించారు ప్రతి గడపగడపకు వెళ్లి ప్రజలతో ప్రత్యక్షంగా మాట్లాడి పార్టీ విజయానికి మద్దతు కోరారు రాష్ట్ర అభివృద్ధి కొనసాగాలంటే కారు గుర్తుకే ఓటు వేయాలని ఆయన ప్రజలను విజ్ఞప్తి చేశారు ప్రజలందరూ కారు గుర్తుకు ఓటు వేసి తెలంగాణ అభివృద్ధి చక్రం తిరగడానికి మద్దతు ఇవ్వాలని పిలుపునిచ్చారు కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో మాగంటి సునితమ్మ గారిని గెలిపించాలని కోరారుం

# 10 ట్రాక్టర్ల ఇసుక సీజ్



చర్చ, పాల్వంచ:మండల రెవిన్యూ అధికారులు అక్రమంగా నిల్వ చేసిన ఇనుకను శనివారం రాత్రి సీజ్ చేశారు. గత కొంత కాలంగా మండల పరిధి రంగాపురం గ్రామ సమీపంలోని కిన్నెరసాని వాగు నుండి రాత్రి వేళల్లో ట్రాక్టర్లతో ఇనుకను దగ్గరలోని మామిడి తోటలో నిల్వ చేసి, అనంతరం టిప్పర్ల ద్వారా పాల్వంచ, కొత్తగూడెం, ఖమ్మం తదితర ప్రాంతాలకు తరలిస్తున్నారని పలు ఆరోపణలు ఉన్నాయి. గత రాత్రి రెవిన్యూ అధికారులకి గుర్తుతెలియని వ్యక్తులు సమాచారం ఇవ్వడంతో వారు స్పందించారు. ఈనేపద్యంతో తహాశీల్దార్ దారా ప్రసాద్ ఆదేశాలతో రాత్రి రెవిన్యూ అధికారులు, పోలీస్ సిబ్బందితో కలిసి మామిడితోటను పరిశీలించారు. నిల్వ చేసిన సుమారు వది ట్రాక్టర్ల ఇసుకను గుర్తించి సీజ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిపిఓలు ముత్యం, శివశంకర్, రమేష్, పాల్వంచ గ్రామీణ పోలీస్ స్టేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నత్తనడకన సెంట్రల్ లైటింగ్ పనులు

- రోడ్లు తడిపిన జనసేన నేతలు




చర్చ, అశ్వారావుపేట: మండల కేంద్రంలో సెంట్రల్ లైటింగ్ పనులు జరుగుతున్న ప్రాంతంలో రోడ్లపై దుమ్ము ధూళితో స్థానికులు తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారు. కాంట్రాక్టర్ గాని అధికారులు కానీ పట్టించుకోక పోవడంతో స్థానిక జనసేన నేతలు వాటర్ ట్యాంకులతో నీళ్లు తెచ్చే రోడ్లు తడుపుతున్నారు. ఏడాదిన్నరగా నత్త నడకన నడుస్తున్న సెంట్రల్ లైటింగ్ పనులు మున్సిపాలిటీ వాసులకు రోజు రోజుకీ తలనొప్పిగా మారాయి. కాంట్రాక్టర్ తన వెసులు బాట్ల కోసం రోడ్లను అస్తవ్యస్తంగా తవ్వి పెట్టడంతో ప్రయాణికుల ఇక్కట్లు వర్ణనాతీతంగా ఉన్నాయి. ఆరు నెలల క్రితం మంత్రి పొంగులేటి ఈ రోడ్లను చూసి అధికారులను మందలించారు. సెప్టెంబర్ 21వ తేదీన రాష్ట్ర రోడ్లు భవనాలు శాఖ చీఫ్ ఇంజనీర్ అశ్వారావుపేట వచ్చి రోడ్ల పనులపై తీవ్ర అసతృప్తి, అసహనం వ్యక్తం చేశారు. డంపింగ్ యార్డ్ మాదిరిగా ఉన్న రోడ్లను చూసి అధికారులను, కాంట్రాక్టర్‌ని మందలించారు. ఒక్కసారి ఎవ్వరైనా రోడ్డు ఎక్కితే ఇంటికి వెళ్లిన వెంటనే స్నానం చేస్తే గాని గుర్తు పట్టలేని విధంగా తయారవుతున్నారు. భారీ వాహనాలు తిరగడంతో దుమ్ము దూళి దారుణంగా లెగుస్తూ ఉండటంతో గ్రామస్థులు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదని ఆరోపిస్తున్నారు. బీటి రోడ్లు పోసి తర్వాత డివైడర్ పనులు చేయాలని ఆదేశాలు ఇచ్చినప్పటికీ ఇక్కడున్న అధికారులు గాని, కాంట్రాక్టర్ గాని పట్టించుకోలేదు. రోడ్లపై దుమ్ము దూళి ఎక్కువై ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని అశ్వారావుపేట జనసేన పార్టీ ఆధ్వర్యంలో వాటర్ ట్యాంకులతో రోడ్లను తడుపుతున్నారు. ఇప్పటికైనా పాలకులు, అధికారులు పట్టించుకుని త్వరితగతిన రోడ్ల పనులు పూర్తి చేయాలని, రోడ్డు పనులు పూర్తయ్యే వరకు ప్రజలకు అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేయాలని వారు డిమాండ్ చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు దేగల రాము, ఇస్లావత్ వినోద్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# రాష్ట్ర, జాతీయ స్థాయి కబడ్డీ పోటీలకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

- జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్




చర్చ, పినపాక:మండల పరిధిలోని ఏడూళ్ల బయ్యారం జెడ్పీహెచ్ఎస్‌లో ఈనెల 8, 9, 10 తేదీల్లో జరగనున్న రాష్ట్రస్థాయి బాలబాలికల అండర్%-%17 కబడ్డీ పోటీలు, అలాగే జనవరి నెలలో నిర్వహించనున్న జాతీయస్థాయి బాలుర కబడ్డీ పోటీలకు సంబంధించి జరుగుతున్న ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఆదివారం పరిశీలించారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో కబడ్డీ పోటీల నిర్వహణకు చేపడుతున్న ప్రాంగణ నిర్మాణం, కోర్టుల స్థల వ్యవస్థాపన, వసతి, భద్రతా చర్యలు, మౌలిక సదుపాయాల ఏర్పాట్లను కలెక్టర్ ప్రత్యక్షంగా పరిశీలించి, పలు సూచనలు చేశారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ, రాష్ట్ర స్థాయిలో జరగబోయే కబడ్డీ పోటీలు భవిష్యత్తులో జాతీయస్థాయి పోటీలకు వేదికగా మారబోతున్నందున భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతిష్టకు తగ్గట్టుగా ఈ కార్యక్రమాలు అత్యుత్తమ ప్రమాణాలతో నిర్వహించాలని సూచించారు. దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాల నుండి క్రీడాకారులు, అధికారులు, వీక్షకులు పెద్ద సంఖ్యలో పాల్గొనే అవకాశమున్నందున సదుపాయాల విషయంలో ఎటువంటి లోపాలు ఉండకుండా పకడ్బందీ ప్రణాళికతో ముందుకు సాగాలని సూచించారు. కబడ్డీ పోటీల నిర్వహణకు మొత్తం నాలుగు కోర్టులను ఏర్పాటు చేయాలని, వీక్షకుల రాకపోకలకు ఆటంకం కలగకుండా ట్రాఫిక్ కంట్రోల్ దృష్ట్యా కోర్టులను సముచిత దూరంలో ఏర్పాటు చేయాలని ఆదేశించారు. పాఠశాల ప్రహరీ గోడను తాత్కాలికంగా తొలగించి పక్కనే ఉన్న అటవీ శాఖ నర్సరీ ప్రదేశాన్ని వినియోగించడం ద్వారా స్థలం విస్తరించి, పోటీలు సౌకర్యవంతంగా నిర్వహించగలమని ఆయన సూచించారు. గ్రౌండింగ్ కోసం గ్రావెల్‌ను తక్షణమే సమకూర్చి పనులు పూర్తి చేయాలని సంబంధిత ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. విద్యుత్, నీటి సరఫరా, శానిటేషన్, ఆరోగ్య శిబిరం, ఫస్ట్ ఎయిడ్ సదుపాయాలు, పార్కింగ్ స్థలాలు, వాహనాల రాకపోకల నియంత్రణ, భద్రతా సిబ్బంది నియామకం వంటి అంశాలపై ప్రతి శాఖ సమన్వయంతో సమగ్ర ప్రణాళిక రూపొందించాలని ఆయన సూచించారు. జిల్లా యువజన సర్వీసులు, క్రీడా శాఖ, విద్యాశాఖ, పోలీసు శాఖ, పంచాయతీ రాజ్, విద్యుత్, అటవీ మరియు ఆరోగ్య శాఖల సమన్వయంతో అన్ని ఏర్పాట్లు సమయానుకూలంగా పూర్తిచేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ పరిశీలనలో కలెక్టర్ వెంట ఎంపీఓ వెంకటేశ్వర్లు, విద్యుత్ శాఖ ఏఈ, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# వంగవీటి మోహనరంగా విగ్రహన్ని ఆవిష్కరించిన వంగవీటి రాధ

- ప్రత్యేక అతిథులుగా హాజరైన ఎమ్మెల్యే ,మాజీ ఎమ్మెల్యే





చర్చ, సత్తుపల్లి:పట్టణంలో స్థానిక మున్సిపాలిటీ ఆఫీస్ ఎదురుగా వంగవీటి మోహన రంగ విగ్రహ ఆవిష్కరణ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మాజీ ఎమ్మెల్యే, దివంగత వంగవీటి మోహన రంగా కాంస్య విగ్రహాన్ని ఆయన కుమారుడు, విజయవాడ మాజీ ఎమ్మెల్యే వంగవీటి రాధా, సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ ఆదివారం ఆవిష్కరించారు. తొలుత పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు. నినాదాలతో ర్యాలీని హెూరెత్తించారు. ఎమ్మెల్యే రాగమయి, మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్యలు ప్రత్యేక అతిథులుగా హాజరుకాగా రాజకీయ పార్టీలతో సంబంధం లేకుండా కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా వంగవీటి రాధా మాట్లాడుతూ రంగా మరణించి మూడు దశాబ్దాలు దాటినా కులమతాలకు, ప్రాంతాలకు అతీతంగా ప్రజల గుండెల్లో సుస్థిర స్థానాన్ని సంపాదించారని, ఆయన పేద ప్రజల కోసం అహర్నిశలు కష్టపడి పని చేశారన్నారు. అదే స్ఫూర్తితో ఆయన చూపిన బాటలో మనమంతా నడవడమే మనం ఆయనకు ఇచ్చే గొప్ప నివాళి అని అన్నారు. ఎమ్మెల్యే రాగమయి మాట్లాడుతూ బెజవాడ బొబ్బిలి వంగవీటి మోహన రంగా విగ్రహాన్ని సత్తుపల్లి పట్టణంలో ఏర్పాటు చేయడం చాలా మంచి పరిణామం అని, ఆయన పనిచేసిన కాంగ్రెస్ పార్టీలో మాలాంటి వాళ్ళం పనిచేస్తున్నాం అని, ఆయన చూపిన బాటలో నడవడానికి మనమంతా కృషి చేయాలని కోరారు. మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య మాట్లాడుతూ నాయకులు ఎందరో పుడతారు కానీ కొందరు మాత్రమే ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచి పోతారని, అటువంటి అరుదైన నాయకుల్లో వంగవీటి మోహన రంగా ఒకరని అన్నారు. అనంతరం సత్తుపల్లి రాణి సెలబ్రేషన్స్‌లో ఏర్పాటు చేసిన మున్నూరు కాపు సంఘం వనసమారాధన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మున్నూరు కాపు సంఘం రాష్ట్ర నేతలు, జిల్లా నేతలు, సభ్యులు, విగ్రహ కమిటీ సభ్యులు, వియంఆర్ యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# పాల్వంచ నారాయణ పాఠశాలలో ఘనంగా ఎస్.ఎల్.సి. కార్యక్రమం

- నేటి చిన్న చిన్న అడుగులే భవిష్యత్తులో గొప్ప కలలకు శ్రీకారం
- రమాదేవి, డైరెక్టర్, నారాయణ విద్యాసంస్థలు







చర్చ,పాల్వంచ:పాల్వంచ నెహ్రూనగర్ లోని నారాయణ పాఠశాలలో విద్యార్థుల నేతృత్వ సమావేశం (స్టూడెంట్ లేడ్ కాన్ఫరెన్స్ ) ఆదివారం ఉదయం నుండి సాయంత్రం వరకు జరిగింది, ఈ ప్రదర్శన సమావేశంలో మొదటి మరియు రెండవ తరగతి చదువుతున్న ప్రతి విద్యార్థి తరగతి గదిలో తాము నేర్చుకున్న విషయాలను తల్లితండ్రుల ముందు అద్భుత విద్యాకౌశల్య ప్రదర్శన అందరిని విశేషంగా ఆకట్టుకుంది. నారాయణ విద్యాసంస్థల డైరెక్టర్ రమాదేవి విద్యార్థుల ప్రదర్శనను జూమ్ లో తిలకించి విద్యార్థులు, తల్లితండ్రులతో మాటాడుతూ నేటి ఈ చిన్న చిన్న అడుగులే భవిష్యత్తులో గొప్ప కలలు చేరుకోవడానికి శ్రీకారం అని తెలిపారు.నారాయణ విద్యాసంస్థల జీఎం గోపాల రెడ్డి తన సందేశంలో నారాయణ విద్యాసంస్థ ప్రారంభించిన ఈ విద్యార్థుల నేతృత్వ సమావేశం తల్లితండ్రులు తమ పిల్లల గురించి కోరుకునే బంగారు భవిష్యత్తుకు పునాది అన్నారు. ఖమ్మం ఎజిఎం రాంకీ మాట్లాడుతూ పాఠశాల స్థాయిలోనే విద్యార్థుల నేతృత్వంలో సమా వేశాలు నిర్వహించడం ఒక గొప్ప అభివృద్ధి పునాది అని, దీనిద్వారా విద్యార్థులు తమ విద్యా పురోగతిని తల్లిదండ్రులకు ప్రదర్శి ంచడం, తమ అభ్యాస అనుభవాలను పంచు కోవడం ద్వారా మాట్లాడే నైపుణ్యం, విశ్వాసం పెంపొందించుకుంటారు" అని పేర్కొన్నారు.
ఆర్ అండ్ డి స్వాతి లక్ష్మి మాట్లాడుతూ విద్యార్థులు ఎస్.ఎల్.సి. కోసం తరగతి గదులను స్వయంగా అలంకరించడం, వివిధ మార్గాల్లో తమ అభ్యాసాన్ని ప్రదర్శించడం ప్రశంసనీయం అని వారు నేర్చుకున్న భావనలపై ప్రసంగాలు ఇవ్వడం. తల్లిదండ్రులతో తమ పురోగతిని చర్చించడం వారి బాధ్యతా భావం మరియు అంకిత భావానికి నిదర్శనం అని అన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లల ప్రదర్శనలను ఆసక్తిగా వీక్షించి ఎలాంటి విన్నూత కార్యక్రమం నిర్వహించిన నారాయణ యాజమాన్యానికి ధన్యవాదాలు తెలిపారు. తమ చిన్నారులపై ప్రశంసలు కురిపించారు.
ఈ కార్యక్రమంలో ఆర్ఐ క్రాంతి, కోఆర్డినేటర్ వినోదలక్ష్మి, ప్రిన్సిపాల్ పూరేటి నరసింహారావు , సాఫ్ట్ స్కిల్ ట్రైనర్ నరేష్, సిసిఏ రహీమా, ఆర్ట్ క్రాఫ్ట్ యామిని, ఏవో వీర, పిఇటి వినయ్ తదితరులు పాల్గొన్నారు.

# ఫౌండేషన్ మరియు మెడి ఐ కేర్ హాస్పిటల్ సంయుక్తంగా నిర్వహించిన ఉచిత ఆరోగ్య శిబిరం





హైదరాబాద్ చర్చ ప్రతినిధి నవంబర్ 2 :హైదరాబాద్ లోని నాగోల్ లో ఉదయం 9 నుండి మధ్యాహ్నం 1 గంట వరకు జరిగిన ఈ శిబిరంలో 200కిపైగా ప్రజలు వివిధ వైద్య సేవలను పొందారు. శిబిరంలో అందించిన సేవలు జనరల్ హెల్త్ చెకప్‌కంటి పరీక్ష దంత పరీక్ష

- పాల్గొన్న వైద్యులు నిపుణులు:

పేరు నైపుణ్యం డా. మార్కండేయులు,సీనియర్ పిల్లల వైద్య నిపుణులుడా. ఎన్. వెంకటేశ్వర్లు సీనియర్ సైకాలజిస్ట్ అసోసియేట్ ప్రొఫెసర్‌డా.,జనరల్ ఫిజీషియన్‌డా. ప్రసన్న కుమార్ కంటి నిపుణులుడా. నతేష్ డెం టల్ సర్జన్ డా. ఉమా మహేశ్వరి ఫిజియోథెరపిస్ట్ డా. ఈరేశ్ రిహాబిలిటేషన్ స్పెషలిస్ట్ లయన్ కోట్ల రామ్ మోహన్ కమ్యూనిటీ సర్వీసెస్ చైర్‌పర్సన్ ప్రత్యేక అతిథులు కాలనీ ప్రముఖులు శ్రీ మల్లా రెడ్డి గారు కాలనీ పెద్దలు శ్రీ రవీందర్ గారు కాలనీ ప్రతినిధిఇతర కాలనీ సభ్యులు, వెల్ఫేర్ కమిటీ సభ్యులు కూడా పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంపై దాడి దుర్మార్గమైన చర్య: మెచ్చా



చర్చ, అశ్వారావుపేట: మణుగూరులో బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంపై కాంగ్రెస్ నాయకులు చేసిన దాడిని అశ్వారావుపేట నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే, బీ.ఆర్.ఎస్ పార్టీ ఇంచార్జ్ మెచ్చా నాగేశ్వరరావు తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రేగ కాంతారావు జిల్లాకు జరుగుతున్న నష్టాన్ని ప్రశ్నిస్తూ, ప్రజల పక్షాన పోరాడుతుంటే తట్టుకోలేక కాంగ్రెస్ గుండాలు పార్టీ కార్యాలయంపై దాడి చేశారని, ప్రశాంతంగా ఉన్న జిల్లాను భ్రష్టు పట్టించడమే లక్ష్యంగా కాంగ్రెస్ పనిచేస్తుందని ఆరోపించారు. రాష్ట్రంలో అరాచక పరిపాలన నడుస్తుందని, గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో ఎప్పుడూ ఇలాంటి నీచ సంఘటనలు చూడలేదని, కాంగ్రెస్ గద్దెనెక్కిన రెండేళ్లలోనే రాష్ట్రం మొత్తం రౌడీ రాజ్యం నడుపుతుందని విమర్శించారు. సామాన్య ప్రజలు సైతం భయపడే పరిస్థితి నెలకొందన్నారు. ఈ దాడికి కాంగ్రెస్ ప్రభుత్వానికి ఎటువంటి సంబంధం లేకపోతే వెంటనే దాడికి పాల్పడిన వారినీ అరెస్ట్ చేసి కేసు నమోదు చెయాలని డిమాండ్ చేశారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని, లేనిపక్షంలో తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు.

# ఘనంగా ఆదివాసి మహిళ సాధికారత అభివద్ధి సదస్సు

- గిరిజన సంస్కృతి సారాన్ని చాటిన ఆదివాసీ మహిళలు








చర్చ, అశ్వారావుపేట: గొండ్ రాణి దుర్గామాత 501వ జయంతి ఉత్సవాలు పురస్కరించుకుని ఆదివాసి మహిళా చైతన్య శక్తి ఆధ్వర్యంలో నిర్వహించిన ఆదివాసి 9 తెగల మహిళా సాధికారత అభివద్ధి సదస్సు ఘనంగా జరిగింది. పెద్ద ఎత్తున ఆదివాసీ మహిళలు, యువతులు సాంప్రదాయ దుస్తుల్లో, మట్టి బిందెలు, గిరిజన చిహ్నాలతో రింగ్ సెంటర్ వద్దకు తరలివచ్చారు. అనంతరం డోలు వాద్యాలు, కొమ్ము నత్యాలతో, చేతుల్లో జెండాలు, త్రివర్ణ రేఖలతో అలరారుతూ భారీ ర్యాలీగా సోయం గంగులు ప్రాంగణం వైపు కదిలారు. ఈ సందర్భంగా మారుమ్రోగిన గిరిజన గీతాలు, నత్యాలు, నినాదాలు మొత్తం పట్టణానికే ఒక పండుగ వాతావరణాన్ని తీసుకువచ్చాయి. ప్రాంగణానికి చేరుకున్న అనంతరం ఆదివాసీ మహనీయుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళు లర్పించారు. కొందరు మహిళలు మట్టిబొమ్మలతో, కొబ్బరికాయలతో పూజా కార్యక్రమాలు నిర్వహించారు. సదస్సు ప్రారంభానికి ముందు గిరిజన పెద్దలు సాంప్రదాయంగా నైవేద్యం సమర్పించి దీపప్రజ్వలన చేశారు. సదస్సులో పలువురు వక్తలు మాట్లాడుతూ చట్టబద్ధతలేని లంబాడీలను ఎస్టీ జాబితా నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. ఆదివాసి మహిళా చైతన్య శక్తి ప్రతినిధులు మహిళల ఆర్థిక స్వావలంబన, విద్య, ఆరోగ్య రంగాల్లో ప్రభుత్వ పథకాలను అందరికీ చేరేలా చేయడం ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ఆదివాసీ తెగల మహిళలు సామాజికంగా మరింత ముందుకు రావాలంటే ఐక్యతా భావం అవసరమని తెలిపారు. గిరిజన సమాజ అభివద్ధి మహిళా సాధికారతతోనే సాధ్యం అని అభిప్రాయపడ్డారు. దుర్గామాత రాణి గౌరవార్థం నిర్వహిస్తున్న ఈ వేడుకలు మన సంస్కృతికి ప్రతిబింబమని వారు గుర్తుచేశారు. సదస్సులో గిరిజన బాలికల సాంస్కృతిక ప్రదర్శనలు, పాటలు, సంప్రదాయ నత్యాలు ఆకట్టుకున్నాయి. చిన్నారులు తమ సంప్రదాయ భాషల్లో దుర్గామాత వీరగాథలను నాట్యరూపంలో ప్రదర్శించారు. కార్యక్రమానికి స్థానిక ప్రజాప్రతినిధులు, గిరిజన నాయకులు, సాంస్కృతిక సంఘాల ప్రతినిధులు హాజరయ్యారు.మహిళా చైతన్య శక్తి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ సదస్సు ఆదివాసీ మహిళల ఏకతా, సాంస్కృతిక వైభవం, సాధికారత సంకల్పానికి ప్రతీకగా నిలిచింది. ఈ కార్యక్రమానికి గిరిజన నాయకులు ఆదివాసీ మహిళలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# మణుగూరులో ఉద్రిక్తత

- తెలంగాణ భవన్‌పై కాంగ్రెస్ కార్యకర్తల దాడి
- ఇందిరమ్మ భవన్‌గా మార్చిన కాంగ్రెస్ శ్రేణులు









చర్చ, మణుగూరు:పట్టణంలో ఆదివారం ఉదయం ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు వందల సంఖ్యలో తెలంగాణ భవన్ వద్దకు చేరుకొని ఆ కార్యాలయాన్ని స్వాధీనం చేసుకున్నారు. కాంగ్రెస్ శ్రేణులు కార్యాలయంలోని ఫర్నిచర్‌ను బయటకు తీసి పెట్రోల్ పోసి తగలబెట్టడంతో పెద్ద ఎత్తున మంటలు చెలరేగాయి. మంటలను ఆర్పేందుకు ఫైర్‌స్టేషన్ సిబ్బంది రంగంలోకి దిగారు. పోలీసులు అడ్డుకునే ప్రయత్నం చేసినా, భారీగా చేరిన కాంగ్రెస్ కార్యకర్తల ఉధృతిని ఆపలేకపోయారు. కాంగ్రెస్ నాయకులు తెలంగాణ భవన్‌లో ఉన్న టీఆర్ఎస్ పార్టీ శ్రేణులను బయటకు పంపి, టీఆర్ఎస్ పార్టీ జెండాలను పీకి వేసి, కాంగ్రెస్ జెండాలను ఎగురవేశారు. అనంతరం 'ఎమ్మెల్యే పాయం నాయకత్వం వర్ధిల్లాలి జై కాంగ్రెస్' అంటూ నినాదాలు చేస్తూ ఆనందోత్సవాలు నిర్వహించారు. కాంగ్రెస్ నేతల కథనం ప్రకారం "ఈ కార్యాలయం ఒకప్పుడు మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు కాంగ్రెస్ పార్టీ తరఫున నిర్మించిన ఇందిర భవన్. తరువాత ఆయన టీఆర్ఎస్ పార్టీలో చేరడంతో, దీనిని తెలంగాణ భవన్‌గా మార్చారు. ఇప్పుడు కాంగ్రెస్ మళ్లీ అధికారంలోకి వచ్చిన నేపథ్యంలో, తమ పార్టీ సొంత కార్యాలయాన్ని తిరిగి స్వాధీనం చేసుకున్నాం" అని తెలిపారు. సంఘటనపై మణుగూరు డీఎస్పీ రవీందర్ రెడ్డి, సీఐలు నాగబాబు, అశోక్ రెడ్డి, సబ్ డివిజన్ పోలీసులు భారీ బలగాలతో చేరుకుని పరిస్థితిని అదుపులోకి తీసుకొచ్చారు.

## మణుగూరులో బీఆర్ఎస్ కార్యాలయంపై కాంగ్రెస్ గుండాల దాడి రుద్రంపూర్ బీఆర్ఎస్ నాయకుల తీవ్ర ఆగ్రహం

రుద్రంపూర్: మణుగూరు పట్టణంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంపై కొంతమంది కాంగ్రెస్ గుండాలు దాడి చేసిన ఘటనను రుద్రంపూర్ బీఆర్ఎస్ నాయకులు తీవ్రంగా ఖండించారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీ అధికారంలో లేకపోయినా రోజురోజుకీ పెరుగుతున్న ప్రజాదరణ, జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి శ్రీమతి మాగంటి సునీత గోపీనాథ్ గారు సర్వేల్లో ముందంజలో ఉండటాన్ని కాంగ్రెస్ జీర్ణించుకోలేకపోయిందని వారు విమర్శించారు. అసూయతో కాంగ్రెస్ కార్యకర్తలు కార్యకర్తలమన్నది మరిచి అచ్చం రౌడీల వలె బీఆర్ఎస్ కార్యాలయంలోకి చొరబడి ఫ్లెక్సీ లు, ఫర్నిచర్ ధ్వంసం చేశారని ఆరోపించారు. ఈ ఘటనపై రుద్రంపూర్ గ్రామంలో బీఆర్ఎస్ నాయకులు,




కార్యకర్తలు ఆగ్రహ నిరసన తెలిపారు.బీఆర్ఎస్ నాయకులు బావు సతీష్ గారు మాట్లాడుతూ 'ప్రజాస్వామ్యంలో దాడులకు తావు లేదు. ఇదేనా మీరు చెప్పే ఇందిరమ్మ రాజ్యం? ప్రజల మద్దతు కోల్పోతున్న కాంగ్రెస్ పార్టీ భయంతో భౌతిక దాడులకు దిగడం సిగ్గుచేటు," అని అన్నారు.ఇటీవలి కాలంలో బీఆర్ఎస్ పార్టీ చేపట్టిన డిజిటల్ క్యాంపెయినింగ్ విజయవంతం కావడం, అలాగే ఉమ్మడి ఖమ్మం జిల్లాకు రావాల్సిన నిధులు మళ్లింపుపై ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాల ముట్టడికి పిలుపు ఇవ్వడమే ఈ దాడికి నేపథ్యమని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక బీఆర్ఎస్ నాయకులు, టిఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షులు సొల్లా శ్రీనివాస్ , గూడెల్లి ముఖేష్, రవితేజ, సాయి చరణ్, తరుణ్ మన్సింగ్, తదితరు లు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## దాడిని ఖండించిన మాజీ ఎమ్మెల్యే రేగా కాంతరావు

చర్చ, మణుగూరు:స్థానిక బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంపై కాంగ్రెస్ మూకల దాడిని మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు తీవ్రంగా ఖండించారు. ఈ మేరకు ఆయన ప్రకటన విడుదల చేశారు. ఆడలేక మద్దెల మీద పడిన చందంగా జిల్లాకు రావలసిన నిధుల గురించి,
జిల్లాకు జరుగుతున్న అన్యాయం గురించి ప్రజాస్వామ్య బద్దంగా బిఆర్ఎస్ పార్టీ పోరాటం చేస్తుంటే.. వీటిని చూసి



తట్టుకోలేక జిల్లాలోని మంత్రులు, స్థానిక కాంగ్రెస్ ఎమ్మెల్యే మణుగూరులోని తెలంగాణ భవన్ మీదకి
కాంగ్రెస్ గూండాలని పంపించి భౌతిక దాడులకు తెగబడటం సిగ్గుచేటన్నారు. పార్టీ ఆఫీసుని ధ్వంసం చేయడమే కాక కార్యకర్తల మీద కూడా దాడి చేశారని, దీనికి నిరసనగా జిల్లాలోని మండలాలలో నిరసన కార్యక్రమాలు, ధర్నాలు చేపట్టనున్నట్లు తెలిపారు.

## 317 బాధిత ఉద్యోగులకు తక్షణ న్యాయం చేయాలని టీజీ ఎస్సీడిడి ఎం ఎస్ ఏ డిమాండ్



నల్గొండ జిల్లా ప్రతినిధి చర్చ నవంబర్ 2 :డీఎస్సీడివో, సూపరింటెండెంట్ పోస్టులకు వెంటనే అనుమతి ఇవ్వాలని విజ్ఞప్తి...జాక్ట్ పోస్టులను జూనియర్ అసిస్టెంట్లుగా మార్పు చేయాలని కోరిన – రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పు సత్యనారాయణ... సోషల్ వెల్ఫేర్ శాఖలో ఖాళీలను వెంటనే నింపాలని ప్రభుత్వానికి డిమాండ్.. సూపరింటెండెంట్ పోస్టులకు గెజిటెడ్ హోదా కల్పించాలని సూచన...ఉద్యోగుల పెండింగ్ పిఆర్సీ, ఆర్థిక బకాయిలు చెల్లించాలని టీఎన్జీవో నాయకుల విజ్ఞప్తి... హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్లకు 1:1 ప్రమోషన్ నిబంధన అమలు చేయాలని రణధీర్ డిమాండ్...టీజీ ఎస్సీడిడి ఎం ఎస్ ఏ ఫిఫ్త్ జోన్ కమిటీ ఏర్పాటు..ఉమెన్స్ వింగ్ స్టేట్ ప్రెసిడెంట్ కే.లత, రాష్ట్ర ఉపాధ్యక్షులు జి.జైపాల్, కార్యవర్గ సభ్యులు విజయవర్ధన్ నియామక పత్రాలు అందుకున్నారు...

## కాలేయ ఆరోగ్యం కోసం 3 బెస్ట్ డ్రింక్స్ ఇవే..

కాలేయం శరీరంలో ఒక కీలకమైన భాగం, ఇది అతిపెద్ద అంతర్గత అవయవాలలో ఒకటి. ఇది జీర్ణక్రియ, రక్తాన్ని శుద్ధి చేయడం, శక్తిని నిల్వ చేయడం, విష పదార్థాలను తొలగించడం వంటి అనేక ముఖ్యమైన విధులను నిర్వహిస్తుంది. కాబట్టి, కాలేయ ఆరోగ్యాన్ని కాపాడుకోవడం చాలా ముఖ్యం. ఆరోగ్యం కోసం సమతుల్య ఆహారం తీసుకోవడంతోపాటు క్రమం తప్పకుండా ఈ డ్రింక్స్ తాగాలని ఆరోగ్య నిపుణులు సూచిస్తున్నారు. కాబట్టి, ఆ డ్రింక్స్ ఏంటో ఇప్పుడు తెలుసుకుందాం..
బీట్‌రూట్ రసం కాలేయ ఆరోగ్యానికి బీట్‌రూట్ రసం సహాయపడుతుంది, ఎందుకంటే ఇందులో ఉన్న యాంటీఆక్సిడెంట్లు, బీటాలైన్స్ కాలేయాన్ని ఆక్సీకరణ ఒత్తిడి, వాపు నుండి రక్షిస్తాయి, అలాగే నైట్రేట్స్ రక్త ప్రసరణను మెరుగుపరుస్తాయి. కొవ్వు పేరుకుపోవడాన్ని తగ్గిస్తాయి. బీట్‌రూట్ రసం దానిలోని పోషక విలువలు, కొవ్వు తగ్గించే లక్షణాల వల్ల కాలేయ ఆరోగ్యానికి మేలు చేస్తుంది.కాఫీజిఫ్యాటీ లివర్ వ్యాధికి కాఫీ సహాయపడుతుందని కొన్ని అధ్యయనాలు సూచిస్తున్నాయి.



మితంగా కాఫీ తాగడం వల్ల ఫైబ్రోసిస్, సిర్రోసిస్ వచ్చే ప్రమాదాన్ని తగ్గించవచ్చు. కాఫీ కొవ్వు పేరుకుపోవడాన్ని తగ్గించి, కాలేయంలో మంటను తగ్గించి, రక్షిత యాంటీఆక్సిడెంట్లను పెంచుతుందని నిపుణులు సూచిస్తున్నారు.గ్రీన్ టీగ్రీన్ టీ కాలేయానికి మేలు చేస్తుంది, ఎందుకంటే దీనిలోని యాంటీఆక్సిడెంట్లు కొవ్వు పేరుకు పోవడాన్ని, మంటను త గ్గి ం చ డ ం లో సహాయపడతాయి. గ్రీన్ టీ తాగడం వల్ల కాలేయ ఎ ని తీ ం ) మెరుగుపడుతుంది. కొవ్వు కాలేయ వ్యాధి ) వంటి పరిస్థితుల నుండి రక్షణ లభిస్తుందని కొన్ని అధ్యయనాలు సూచిస న్నాయి.ఇందులోని అంశాలు కేవలం అవగాహన కోసం మాత్రమే. ఆరోగ్య నిపుణుల సలహాల మేరకు అందించడం జరుగుతుంది. ఏదైనా సందేహాలు ఉంటే వైద్య నిపుణులను సంప్రదించండి.)

## బిఆర్ఎస్ నాయకుల ముందస్తు అరెస్టులు





చర్చ, అశ్వారావుపేట: మణుగూరులోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంను కొందరు కాంగ్రెస్ నాయకులు ధ్వంసం చేసిన విషయం తెలుసుకొని నిరసన చేయడానికి మణుగూరు బయలుదేరిన అశ్వారావుపేట మండల బిఆర్ఎస్ నాయకులను పోలీసులు అడ్డుకొని అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన రెండు సంవత్సరాలలో రాష్ట్రంలో రౌడీయిజం పెరిగిందని, నాయకులు రౌడీ రాజ్యాన్ని ప్రోత్సహిస్తున్నారని నాయకులు తెలిపారు. జిల్లా అధ్యక్షులు రేగ కాంతారావు జిల్లాలోని మరుగున పడుతున్న అభివృద్ధి పనులను కాంగ్రెస్ పార్టీ తప్పిదాలను ఖండిస్తూ పార్టీకి, పార్టీ నాయకులకు నిద్ర లేకుండా చేస్తున్నారనే భయంతో ప్రజలలో వ్యతిరేకత పెరుగుతుందని భయపడి కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈ హేయమైన చర్యలకు పాల్పడుతున్నారని అన్నారు. రేగ కాంతారావు లేని సమయం చూసి పక్కా ప్రణాళికతో ముందు వేసిన పథకం ప్రకారమే మణుగూరు పార్టీ కార్యాలన్నీ ధ్వంసం చేశారని ఆరోపించారు. తక్షణమే ఈ దుశ్చర్యకు పాల్పడ్డ వ్యక్తులను అరెస్ట్ చేసి తగు చర్యలు తీసుకుని మళ్ళీ ఇటువంటి సంఘటనలు జరగకుండా చూడాలని అధికారులను కోరారు. అరెస్ట్ అయిన వారిలో అశ్వారావుపేట మాజీ ఎంపీపీ జల్లిపల్లి శ్రీరామమూర్తి, నియోజక వర్గ నాయకులు యుఎస్. ప్రకాష్ రావు, పట్టణ అధ్యక్షులు సత్యవరపు సంపూర్ణ, నాయకులు దగ్గుమల్ల నరేంద్ర, నక్కా రాంబాబు, తాళం సూరి, ఆరేపల్లి గోవింద్, నందికోల వెంకన్న, సోమని రమేష్, అనుమాస చరణ్, బోనసీ కార్తీక్, తదితరులు పాల్గొన్నారు.

## పీడీఎస్‌యూ జిల్లా 4వ మహాసభ ల ఆహ్వాన సంఘం అధ్యక్షుడిగా ఎస్. ఉపేందర్ రావు



చర్చ, పాల్వంచ:ఈనెల 18న పాల్వంచలో జరుగు పిడిఎస్‌యు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నాలుగో మహాసభ ఆహ్వాన సంఘం ఏర్పాటు కార్యక్రమం పాల్వంచలోని ప్రెస్ క్లబ్‌లో ఆదివారం జిల్లా కార్యదర్శి డి.ప్రణయ్ అధ్యక్షతన జరిగింది. ఈ సభలో పీడీఎస్‌యూ జిల్లా మహాసభల ఆహ్వాన సంఘం అధ్యక్షుడిగా ఎస్.ఉపేందర్ రావును ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా మాజీ ఉమ్మడి ఖమ్మం జిల్లా అధ్యక్షులు గౌని నాగేశ్వరరావు మాట్లాడుతూ విద్యార్థుల, ప్రజా సమస్యల కోసం ఎన్నో ఉద్యమాలు చేసిన చరిత్ర పిడిఎస్‌యుకి ఉందని, ఎంతోమంది మేధావుల్ని, కార్యకర్తలను భవిష్యత్తు తరాలకు అందించిన ఒక పరిశ్రమ పిడిఎస్‌యు అని అన్నారు. 18న జరిగే మహాసభలకు ప్రతి ఒక్కరు హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, ఉద్యోగస్తులు, పిడిఎస్‌యు మాజి నాయకులు రఘు, ఎస్.కె.ఉమర్, ఎన్.సంజీవ్, జక్కుల రాంబాబు, సాగర్,మోహన్ ఉపేందర్, రాజేష్ నరసింహారావు, ప్రస్తుత పిడిఎఫ్ నాయకులు జీవన్, వరుణ్, టి.లక్ష్మణ్, చరణ్ తదితరులు పాల్గొన్నారు.

## హత్యా రాజకీయాలను ఖండించండి

- సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు చలమాల విఠల్ రావు




చర్చ, సత్తుపల్లి:హత్య రాజకీయాలతో ప్రజా ఉద్యమాలను ఆపలేరని, ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ రైతు సంఘం మాజీ రాష్ట్ర కార్యదర్శి సామినేని రామారావు హత్య ఘటన అత్యంత ఆందోళన కలిగించే విధంగా ఉందని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు చలమాల విఠల్ రావు అన్నారు.
రామారావు మృతికి తీవ్ర సంతాపాన్ని తెలియజేశారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. అనేక ప్రజా ఉద్యమాలకు, రైతాంగ ఉద్యమాలకు నాయకత్వం వహించిన సామినేని రామారావు ఖమ్మం జిల్లా చింతకాని మండలం పాతర్లపాడు గ్రామంలో కాంగ్రెస్ మూకల కిరాయి గుండాలు అత్యంత కిరాతకంగా హత్యచేశారన్నారు. సిపిఎం పార్టీ ఖమ్మం డివిజన్ కార్యదర్శిగా, జిల్లా కమిటీ, రాష్ట్ర కమిటీ సభ్యుడిగా, ఉమ్మడి రాష్ట్రంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా రామారావు బాధ్యతలు నిర్వర్తించారన్నారు. పాతర్లపాడు గ్రామ పంచాయతీ ప్రెసిడెంట్‌గా రెండు సార్లు పనిచేసినట్లు గుర్తుచేశారు. మండల కార్యదర్శి గాయం తిరుపతి రావు మాట్లాడుతూ
సౌమ్యుడు, ప్రజలలో కలిసిపోయే మనిషిగా పేరు ఉన్న రామారావు అనేక ఉద్యమాలు నిర్వహించిన సందర్భంలో అంకితభావంతో పనిచేశారని చెప్పారు. వారి మరణం ప్రజా ఉద్యమాలకు తీరని లోటు అని చెప్పారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం మండల అధ్యక్షుడు చిట్టిమోదుల కృష్ణయ్య, తడికమళ్ళ చిరంజీవి, దూప్ సింగ్, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి చెమట విశ్వనాథం, తదితరులు పాల్గొన్నారు.

## మణుగూరులో 144 సెక్షన్ అమలు

చర్చ, మణుగూరు:టిఆర్ఎస్ పార్టీ ఆఫీస్‌పై కాంగ్రెస్ కార్యకర్తల దాడితో మణుగూరు పట్టణంలో జరుగుతున్న ఉద్రిక్తత నేపథ్యంలో మణుగూరు పోలీసులు 144 సెక్షన్ అమలుపరిచారు. 144 సెక్షన్ అమల్లో రావడంతో నలుగురికి మించి కలిసి ఉన్నా, గుంపులు గుంపులుగా తిరిగినా చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసు వారు తెలియజేశారు.

# అమెరికా అధ్యక్షుడు ఎప్పుడేం చేస్తాడో ఆయనకే తెలియదనుకుంటా



**అమెరికా :** అధ్యక్షుడుడొనాల్డ్ ట్రంప్ ఎప్పుడు ఏం చేస్తాడో ఆయనకే తెలియకపోవచ్చునని ఇండియన్ ఆర్మీ చీఫ్ ఉపేంద్ర ద్వివేది అన్నారు. భవిష్యత్తులో ఎదురయ్యే అనిశ్చితులు, భద్రతా సవాళ్లను ఎదుర్కొనేలా నిరంతరం సైన్యం అప్రమత్తంగా ఉండాలని పేర్కొన్నారు.ప్రస్తుతం ప్రపంచం అనేక సవాళ్లను ఎదుర్కొంటోందని, పాత సమస్యలను పరిష్కరించుకునేలోపే కొత్తవి వస్తున్నాయని ఆర్మీ చీఫ్ అన్నారు. ప్రపంచ దేశాల మధ్య ఏ సమయంలో ఏం జరుగుతుందో ఎవరూ చెప్పలేరని చెప్పారు. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఇవాళ ఏం చేస్తున్నారు. ఏం చేయబోతు న్నారు. అనే విషయం ఆయనకే తెలియకపోవచ్చునని వ్యాఖ్యానించారు.మధ్యప్రదేశ్‌లో ఓ కార్యక్రమానికి ద్వివేది హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. గతంలో వ్యతిరేక భావజాలం, భూభాగాల స్వాధీనం కోసం చేసే యుద్ధాలు అందరి కళ్లకు కనిపించేవని, ప్రస్తుతం కొత్త వ్యూహాలతో దేశాలు పరస్పరం యుద్ధ వాతావరణాన్ని సృష్టించుకుంటున్నాయని చెప్పారు. ఉగ్రవాదం, ప్రకృతి వైపరీత్యాలు, సైబర్ దాడులు, తప్పుడు ప్రచారాల వంటి సవాళ్లను మన సైన్యం ఎదుర్కొంటోందని పేర్కొన్నారు.ఆపరేషన్ సింధూర్ సమయంలో తాము కేవలం పాకిస్థాన్‌లోని ఉగ్రస్థావరాలను లక్ష్యంగా చేసుకొని దాడులు చేశామని, అయితే ఆ దేశ పౌరులపైనా దాడులకు పాల్పడినట్లు సోషల్ మీడియాలో తప్పుడు వార్తలు ప్రచారం అయ్యాయని ద్వివేది తెలిపారు. ఇలాంటి సమస్యలను సమర్థంగా ఎదుర్కోవాలంటే సైన్యం ఆయుధపరంగానే కాకుండా టెక్నాలజీ పరంగానూ మరింత ముందుకు వెళ్లాలన్నారు.ఆపరేషన్ సింధూర్ నుంచి నేర్చుకున్న పాఠాలతో ఆధునిక ఘర్షణలను ఎదుర్కోవడానికి భారత్ సమాయత్తమవుతుందని ద్వివేది తెలిపారు. ఇందుకోసం త్రివిధ దళాలు కలిసి పనిచేస్తున్నాయని చెప్పారు. ప్రపం చంలోని పలు దేశాల మధ్య యుద్ధాలను ఆపుతున్నట్లు అమెరికా అధ్యక్షుడు ట్రంప్ తరచూ గొప్పలు చెప్పుకోవడం, ప్రపంచ దేశాలపై ఇష్టానుసారం సుంకాలు విధించడం వంటి చర్యల నేపథ్యంలో ద్వివేది ఈ వ్యాఖ్యలు చేశారు.

# ఢిల్లీలో వాయు కాలుష్యంపై ప్రియాంకాగాంధీ ఆందోళన




**ఢిల్లీ :** దేశ రాజధాని ఢిల్లీ లో వాయు కాలుష్యం ప్రమాదకర స్థాయికి చేరుతోంది. కొన్ని రోజులుగా అనేక ప్రాంతాల్లో వాయు నాణ్యత పడిపోతోంది. దీనిపై తాజాగా కాంగ్రెస్ నాయకురాలు ప్రియాంక గాంధీ ఆందోళన వ్యక్తంచేశారు. ప్రధాని నరేంద్ర మోదీ ఢిల్లీ సీఎంరేఖా గుప్తా ను ట్యాగ్ చేస్తూ పోస్టు పెట్టారు.బీహార్‌లో ఎన్నికల ప్రచారం అనంతరం ఢిల్లీకి తిరిగి వచ్చిన ప్రియాంక.. దేశ రాజధానిలో కాలుష్య పరిస్థితి చూసి దిగ్భ్రాంతికి గురైనట్లు చెప్పారు. రాజకీయాలతో సంబంధం లేకుండా నాయకులందరూ కలిసి దీనిపై చర్యలు తీసుకోవాల్సిన సమయం ఆసన్నమైందని చెప్పారు. ఈ భయంకర పరిస్థితిని తగ్గించేందుకు ప్రభుత్వం తీసుకునే ఏ చర్యలకైనా మద్దతు ఇవ్వాలని రాజకీయ నేతలను కోరారు.ప్రతి ఏడాది ఢిల్లీ పౌరులపై ఈ విష వాయువులు తీవ్ర ప్రభావాన్ని చూపిస్తున్నాయని పేర్కొన్నారు. శ్వాసకోస సమస్యలతో బాధపడేవారు, పాఠశాలకు వెళ్లే పిల్లలు, వృద్ధులతోపాటు తాము కూడా ఈ విష వాయువునే పీల్చుకుంటున్నామని ఆందోళన వ్యక్తంచేశారు. దీనిపై తక్షణమే జోక్యం చేసుకుని, చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.

## జన్‌సురాజ్‌కార్యకర్త హత్యకేసు జేడీయూ మాజీ ఎమ్మెల్యే అనంత్ సింగ్ అరెస్ట్



**బీహార్:** అసెంబ్లీ ఎన్నికల వేళ జన్‌సురాజ్ పార్టీకార్యకర్త దులార్‌చంద్ యాదవ్ హత్యకు గురవడం తీవ్ర కలకలం రేపింది. ఈ ఘటనకు సంబంధించి తాజాగా కీలక పరిణామం చోటుచేసుకుంది. జేడీయూ అభ్యర్థి, మాజీ ఎమ్మెల్యే అనంత్ సింగ్ ను పోలీసులు అరెస్టు చేశారు.కాగా అనంత్ సింగ్ పట్నా జిల్లాలోని మొకామా అసెంబ్లీ నియోజకవర్గం నుంచి జేడీయూ అభ్యర్థిగా బరిలో ఉన్నారు. దులార్ చంద్ హత్య నేపథ్యంలో పోలీసులు సింగ్‌పై నిఘాఉంచారు. ఆదివారం తెల్లవారుజామున బార్హ్‌లోని ఆయన నివాసానికి వెళ్లి అరెస్టు చేశారు. అనంత్ సింగ్ అనుచరులు మణికాంత్ ఠాకూర్, రంజీత్ రామ్ అనే మరో ఇద్దరిని కూడా అదుపులోకి తీసుకున్నారు. అనంతరం వారిని విచారించేందుకు పట్నాకు తరలించినట్లు అధికారులు వెల్లడించారు.మొకామాలో జన్‌సురాజ్ పార్టీ అభ్యర్థి పీయూష్ ప్రియదర్శి ప్రచారం చేస్తుండగా జేడీయూ కార్యకర్తలతో జేఎస్‌పీ కార్యకర్తలకు గొడవ జరిగింది. అదే సమయంలో పీయూష్ మామ, పార్టీ కార్యకర్త దులార్ చంద్‌పై కొందరు దుండగులు కాల్పులు జరిపారు. దాంతో ఆయన అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. ఈ హత్య నేపథ్యంలో ఆగ్రహానికి గురైన పీయూష్ మద్దతుదారులు ఆర్జేడీ అభ్యర్థి వీణా దేవీ కారుపై రాళ్లు రువ్వారు.కాగా ఈ మొత్తం వ్యవహారంపై నివేదిక సమర్పించాలని డీజీపీని ఎన్నికల సంఘం ఆదేశించింది. అల్లర్ల నివారణలో విఫలమయ్యారన్న కారణంపై పట్నా రూరల్ ఎస్పీ విక్రమ్ సిహాగ్‌ను బదిలీ చేసింది. మరో ముగ్గురు అధికారులపై క్రమశిక్షణ చర్యలు చేపట్టింది.

## బిహార్ ఎన్నికల్లో అత్యంత పేద అభ్యర్థులు



**బిహార్ :** అసెంబ్లీ ఎన్నికల బరిలో నిలిచిన నేతల్లో అత్యధికులు కోటీశ్వరులే. అయితే కొందరు సామాన్యులు సాహసం చేసి వీరితో తలపడుతున్నారు. స్థిర, చరాస్తులేవీ లేకున్నా, బలం, బలగం కలిగిన దిగ్గజ నేతలను ఢీకొంటున్నారు. కేవలం రూ.1,000, రూ.2,000, రూ.5,000 బ్యాంకు బ్యాలెన్స్ కలిగిన పలువురు అభ్యర్థులు నవంబరు 6న తొలి విడత పోలింగ్ జరగనున్న పలు స్థానాల్లో పోటీ చేస్తున్నారు. ఈ అభ్యర్థులు ఎన్నికల ప్రచారం ఎలా చేస్తున్నారు ? ప్రచార ఖర్చులకు నిధులను ఎలా సమకూర్చుకుంటున్నారు ఈ కథనంలో తెలుసుకుందాం.సామాన్యుల ఆత్మస్థైర్యంఅసెంబ్లీ ఎన్నికల్లో జనరల్ కేటగిరీ అభ్యర్థి నామినేషన్ వేయడానికి రూ.10వేలను డిపాజిట్ చేయాలి. ఎస్‌సీ, ఎస్‌టీ అభ్యర్థులు రూ.5వేలను డిపాజిట్ చేసి నామినేషన్ వేయాలి. ఇంతకంటే తక్కువ రేంజులో ఆస్తులు, బ్యాంకు బ్యాలెన్స్ కలిగిన పలువురు వ్యక్తులు ఆత్మస్థైర్యంతో నామినేషన్లు వేశారు. భారత రాజ్యాంగం కల్పించిన హక్కును సద్వినియోగం చేసుకున్నారు. వారంతా మేం సైతం ఎన్నికల ప్రచార బరిలోనూ దూసుకెళ్తున్నారు. తమతమ స్థాయిల్లో ప్రజలను ఆకట్టుకునే ప్రయత్నాలు చేస్తున్నారు.

# తేజస్వీ సీఎం అయితే కిడ్నాపింగ్, వసూళ్లు, హత్య మంత్రిత్వ శాఖలు ఏర్పాటవుతాయ్: ఆర్జేడీపై అమిత్ షా విమర్శలు



**బిహార్:** ఆర్జేడీ అగ్రనేత, బిహార్‌లో మహాకూటమి సీఎం అభ్యర్థి తేజస్వీ యాదవ్‌ను లక్ష్యంగా చేసుకుని కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. తేజస్వి బిహార్ ముఖ్యమంత్రి అయితే, రాష్ట్రంలో మూడు కొత్త శాఖలు ఏర్పాటు చేస్తారని, అందులో ఒకటి కిడ్నాపింగ్, రెండోది వసూళ్లు, మూడోది మర్డర్ మంత్రిత్వ శాఖ అని విమర్శించారు. ఆర్జేడీ పాలనలో బిహార్‌లో 'జంగిల్ రాజ్' మళ్లీ వస్తుందన్నారు.లాలు-రబ్రీదేవి 15ఏళ్ల పాలనలో బిహార్‌లో శాంతిభద్రతలు క్షీణించాయని కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా ఆరోపించారు. బిహార్ ప్రజలు ఎన్డీఏ ప్రభుత్వాన్ని గెలిపిస్తే జంగల్‌రాజ్‌ను ఎవరు తిరిగి తేలేరన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ముజఫర్‌పుర్ సభలో పాల్గొన్న అమిత్‌షా ఆర్జేడీ లక్ష్యంగా తీవ్ర విమర్శలు చేశారు. బిహార్‌ను జంగల్‌రాజ్ నుంచి కాపాడేందుకు ఎన్డీయేను గెలిపించాలని కోరారు. నితీష్-మోదీ సారథ్యంలోని ఎన్డీఏ కూటమిని గెలిపిస్తే రాష్ట్రంలో అభివృద్ధి, భద్రతకు పెద్దపీట వేస్తామని అమిత్ షా హామీ ఇచ్చారు.'నితీష్-మోదీ కూటమి అధికారంలోకి వస్తే, వరదలు లేని బిహార్ కోసం ఒక కొత్త మంత్రిత్వ శాఖ ఏర్పాటవుతుంది. మా ప్రభుత్వం బిహార్‌ను సురక్షితంగా, అభివృద్ధి చెందుతున్న రాష్ట్రంగా మార్చడానికి, దశాబ్దాలుగా ఉన్న సమస్యల నుంచి విముక్తి కల్పించడానికి కట్టుబడి ఉంది' అని అమిత్ షా ప్రకటించారు."లాలు-రబ్రీదేవి హయాంలో గోపాల్‌గంజ్ డీఎం కృష్ణయ్య హత్య జరిగింది. మళ్లీ లాలూ కుమారుడు సీఎం అయితే బిహార్‌లో 3 కొత్త మంత్రిత్వ శాఖలు ఏర్పాటవుతాయి. ఒకటి వసూళ్లు, కిడ్నాపింగ్, మర్డర్ శాఖలు ఏర్పాటవుతాయ్. మీరు(ప్రజలు) మోదీ-నీతీశ్ సారథ్యంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తే బిహార్‌ను వరదల నుంచి విముక్తి కల్పించే శాఖ ఏర్పాటవుతుంది." - హోం శాఖ మంత్రి అమిత్ షావారసత్వ రాజకీయాలపై విసుర్లులాలూ యాదవ్, కాంగ్రెస్ అగ్రనేత సోనియా గాంధీ ఇద్దరూ తమ తమ వారసులను పదవుల్లో చూడాలని ఆశిస్తున్నారని అమిత్ షా విమర్శించారు. 'లాలూ యాదవ్ తన కొడుకును బిహార్ ముఖ్యమంత్రిని చేయాలనుకుంటున్నారు. సోనియా గాంధీ తన కొడుకును ప్రధానమంత్రిని చేయాలనుకుంటున్నారు. కానీ, ఈ రెండు పదవులు ఖాళీగా లేవు. బిహార్ ప్రజలు మరోసారి స్థిరత్వం, అభివృద్ధి కోసం నితీష్-మోదీ నాయకత్వంలోని ఎన్డీఏ కూటమిని ఆశీర్వదిస్తారు' అని షా స్పష్టం చేశారు.ప్రధాని మోదీ భారతదేశాన్ని సురక్షితంగా, సంపన్నంగా మార్చేందుకు వివిధ సంక్షేమ పథకాలను ప్రారంభించారని అమిత్ షా పేర్కొన్నారు. ఈ సందర్భంగా మోదీ సర్కారు ప్రారంభించిన సంక్షేమ పథకాలను షా హైలైట్ చేసారు. జీఎస్టీ తగ్గింపు బిహార్‌లోని లిచీ రైతులకు ఉపయోగపడుతుంద న్నారు. ముజఫర్‌పూర్‌లో రూ. 20,000 కోట్ల పెట్టుబడితో మెగా ఫుడ్ పార్క్ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నట్లు షా వివరించారు. మోదీ-నితీష్ పాలనలో రైలు ఇంజిన్‌ల ఎగుమతి, గయాజీలో ఇంజనీరింగ్ క్లస్టర్‌ను ఏర్పాటు చేసిన మొదటి రాష్ట్రంగా బిహార్ అవతరించిందని షా చెప్పారు..

# మహాగట్‌బంధన్‌లో మహా పోరు సీఎం పోస్టును చోరీ చేసిన ఆర్జేడీ



**ఆరా:** బిహార్‌లో అసెంబ్లీ ఎన్నికలప్రచారం తారాస్థాయికి చేరుకుంటోంది. ఆరాలో ఆదివారంనాడు జరిగిన ఎన్నికల ర్యాలీలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రచారం సాగించారు. విపక్ష మహాగట్‌బంధన్ పై విమర్శలు గుప్పించారు. మహాకూటమిలో తీవ్రమైన అంతర్గత పోరు నెలకొందని అన్నారు. తమ సీఎం అభ్యర్థిత్వాన్ని అంగీకరించాలంటూ కాంగ్రెస్ మెడపై ఆర్జేడీ కత్తిపెట్టి మరీ బెదిరించిందని విమర్శించారు. బిహార్ అస్థిత్వాన్ని ఆర్జేడీ-కాంగ్రెస్ నాశనం చేయాలనుకుంటున్నాయని, ఆ రెండు పార్టీల ఉద్దేశాలను ఓటర్లు గ్రహించి అప్రమత్తంగా ఉండాలని కోరారు.బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో విపక్ష మహాకూటమి సీఎం అభ్యర్థిగా ఆర్జేడీ నేత తేజస్వి యాదవ్‌ను ఇప్పటికే ప్రకటించారు. దీనిపై ప్రధాని స్పందిస్తూ, ఆర్జేడీ నేతను ముఖ్యమంత్రి అభ్యర్థిగా ప్రకటించడం కాంగ్రెస్‌కు ఇష్టం లేదని, అయితే కాంగ్రెస్ తలపై తుపాకీ పెట్టి మరీ సీఎం పోస్ట్‌ను ఆర్జేడీ చోరీ చేసిందని అన్నారు. ఆర్జేడీ-కాంగ్రెస్ మధ్య విభేదాలు తారాస్థాయిలో ఉన్నాయని, కాంగ్రెస్ డిమాండ్లు మహాగట్‌బంధన్ మేనిఫెస్టోలో చేటుచేసుకోలేదని చెప్పారు. ఎన్నికలకు ముందే ఆ పార్టీల మధ్య విద్వేషాలు చోటుచేసుకున్నాయని, ఎన్నికలు అయిన తరువాత ఒకరిపై మరొకరు తిరగబడటం ఖాయమని అన్నారు.మహాకుంభమేళాను లాలూ అవమానించారని, అయితే ఆయన హయాంలో ప్రభుత్వ వైఫల్యం కారణంగా అనేక మంది అమాయకులు ప్రాణాలు కోల్పోయారని గుర్తు చేశారు. ఎందరు హిందువులు మరణించా రో లెక్కలు కూడా చెప్పలేదని, అది పాపం కాదా అని మోదీ ప్రశ్నించారు. ఫ్యాక్టరీలకు తాళాలు వేసిన వాళ్లు కొత్త పరిశ్రమలు ఏర్పాటు చేయగలరా అని నిలదీశారు. పాకిస్థాన్‌లో పేలుళ్లు జరిగితే కాంగ్రెస్ రాయల్ ఫ్యామిలీకి కంటిమీద కునుకు లేదని, ఇప్పటికీ పాకిస్థాన్, కాంగ్రెస్ రాయల్ ఫ్యామిలీ 'ఆపరేషన్ సిందూర్' దెబ్బ నుంచి కోలుకోలేదని అన్నారు.బీహార్‌లో ప్రతి పౌరునికి మెరుగైన వసతుల కల్పనకు ఎన్డీయే కట్టుబడి ఉందని అన్నారు. నాణ్యత కలిగిన రేషన్ బియ్యం నుంచి ప్రతి ఒక్కరికీ పక్కా ఇళ్లు కల్పించేందుకు తాము నిబద్ధతతో ఉన్నామని అన్నా రు. బీహార్ వేగాన్ని ఎవ్వరూ ఆపలేరని, ఈసారి భోజ్‌పూర్‌లో ప్రతి ప్రతి బూత్‌లో ఎన్డీయే అభ్యర్థులను గెలిపించాలని కోరారు.

# బడా వ్యాపారవేత్తల చేతిలో రిమోట్ కంట్రోల్‌గా మోదీ




**బిహార్:** అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌నకు ప్రధాని నరేంద్ర మోదీ భయప డటమే కాదు బడా వ్యాపారవేత్తల చేతిలో రిమోట్ కంట్రోల్‌గా మారారని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ విమర్శించారు. బిహార్‌లోని బెగుసరాయ్ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న రాహుల్ జీఎస్‌టీ అమలు, పెద్దనోట్ల రద్దు వంటి మోదీ సర్కార్ నిర్ణయాలు చిన్న వ్యాపారులను దెబ్బతీసి బడా పారిశ్రామికవేత్తలకు లాభం చేకూర్చాయని వివరించారు. తాము అధికారంలోకి వస్తే చిన్న వ్యాపారాలను బలోపేతం చేస్తామని, కొత్త పరిశ్రమలను ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. సమాజంలోని అన్నివర్గాలకు ఉపయోగకరంగా ఉండే ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తామన్నారు. నిరుద్యోగం వంటి సమస్యలను ఎత్తి చూపకుండా రీల్స్ చూస్తూ ఉండేలా ప్రధాని మోదీ యువతను ప్రోత్సహిస్తున్నారని రాహుల్‌గాంధీ విమర్శించారు."ప్రధాని మోదీ తనది 56 ఇంచుల ఛాతి అని చెప్పుకుంటారు. ఆపరేషన్ సిందూర్ జరుగుతున్న సమయంలో డొనాల్డ్ ట్రంప్ మోదీకి ఫోన్ చేశారు. మోదీ గాబరాపడ్డారు, భయపడ్డారు. ఆపరేషన్ సిందూర్‌ను నిలిపివేయాలని ట్రంప్ చెప్పారు. రెండు రోజుల్లోనే నరేంద్రమోదీ ఆపరేషన్ సిందూర్‌ను నిలిపివేశారు. నేను ఇది ఎందుకు చెబుతున్నానంటే ఇదే నిజం. నరేంద్రమోదీ అమెరికా అధ్యక్షుడు ఒక్కరికి మాత్రమే భయపడరు. మోదీ రిమోట్ కంట్రోల్ అదానీ, అంబానీ వంటి బడా పారిశ్రామికవేత్తల చేతుల్లో ఉంది."

# ఎన్నికల కమిషన్ హింసను సహించదు



**ఉత్తర్‌ప్రదేశ్ :** జన్ సురాజ్ పార్టీ వ్యవస్థాపకుడు ప్రశాంత్ కిశోర్ మద్దతుదారు దులార్ చంద్ యాదవ్ హత్య కేసులో జేడీయూ అభ్యర్థి అనంత్ సింగ్ అరెస్టైన వేళ కేంద్ర ప్రధాన ఎన్నికల కమిషనర్ (సీఈసీ) జ్ఞానేశ్ కుమార్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఎన్నికల కమిషన్ హింసను సహించబోదని తెలిపారు. బిహార్ ప్రజలు ఎన్నికల ప్రక్రియలో పాల్గొనాలని కోరారు. ఓటర్లు శాంతియుతంగా ఓటు వేయగలరని నిర్ధారించుకోవడానికి ఎన్నికల కమిషన్ సిద్ధంగా ఉందన్నారు. ఉత్తర్‌ప్రదేశ్‌లోని ఐఐటీ కాన్పూర్‌లో జరిగిన ఓ కార్యక్రమంలో జ్ఞానేశ్ కుమార్ పాల్గొన్నారు. ఈ క్రమంలో బిహార్ ఎన్నికల గురించి కీలక వ్యాఖ్యలు చేశారు.'ప్రతి ఒక్కరు ఓటు హక్కును వినియోగించుకోవా లి"'ప్రతి ఒక్కరూ ఎన్నికల ప్రక్రియలో పాల్గొని తమ ఓటు హక్కును వినియోగించుకోవాలి. హింసను ఎన్నికల కమిషన్ సహించదు. ఓటర్లు శాంతియుతం గా ఓటు వేయగలరని నిర్ధారించుకోవడానికి ఈసీ సిద్ధంగా ఉంది. ఎన్నికలను సజావుగా నిర్వహించేందుకు 243 మంది రిటర్నింగ్ అధికారులు, అనేక మంది పరిశీలకులు, జిల్లా కలెక్టర్లు, అధికారులు, ఎస్పీ, ఎస్ఎస్పీ, పోలీసులు సిద్ధంగా ఉన్నారు. " అని జ్ఞానేశ్ కుమార్ వ్యాఖ్యానించా రు.'ఈసీకి అందరూ సమానమే'ఎన్నికల కమిషన్‌కు పాలకపక్షం, ప్రతిపక్షం రెండూ సమానమేనని జ్ఞానేశ్ కుమార్ తెలిపారు. "బిహార్ ఎన్నికలలో ప్రతి రాజకీయ పార్టీ తమదైన విధానంలో ఓటర్లను తమకు ఓటు వేయమని అడుగుతోంది. ఎన్నికల కమిషన్‌కు అధికార పార్టీ, విపక్ష పార్టీ రెండూ సమానమే. ఈసీ ఎప్పుడూ తటస్థంగా వ్యవహరిస్తుంది. సమర్ధ వంతంగా జరుగుతాయి. యావత్ ప్రపంచానికే ఆద ర్శంగా నిలుస్తాయని ఆశిస్తున్నాను" అని జ్ఞానేశ్ కుమార్ తెలిపారు.

# ఒకేసారి 2 యుద్ధాలతో ఉక్కిరిబిక్కిరి చేయాలనుకుంటున్నారు భారత్‌పై పాక్ మంత్రి నిందలు



అఫ్గానిస్థాన్‌తో విభేదాలతో సతమతమవుతున్న పాక్ మరోసారి భారత్‌పై తన అక్కసును వెళ్లగక్కింది. రెండు వైపుల నుంచీ యుద్ధాలతో తమను భారత్ ఉక్కిరిబిక్కిరి చేయాలనుకుంటోందని పాక్ రక్షణ శాఖ మంత్రి ఖవాజా ఆసిఫ్ ఆరోపించారుతమ దేశ తూర్పు, పశ్చిత సరిహద్దుల్లో యుద్ధాలను మొదలెట్టి తమకు తీరిక లేకుండా చేయాలని భారత్ భావిస్తోందని మంత్రి ఖవాజా ఆరోపించారు. భారత తరపున అఫ్ఘానిస్థాన్ యుద్ధం చేస్తోందని మండిపడ్డారు. పహల్గాం దాడికి ప్రతీకారంగా భారత్ పాక్ తూర్పు వైపున ఉన్న సరిహద్దు నుంచి ఆపరేషన్ సిందూర్‌ను ప్రయోగించిన విషయం తెలిసిందే. మరోవైపు, పశ్చిమాన ఉన్న అఫ్ఘానిస్థాన్‌తో కూడా పాక్‌కు పొసగట్లేదు. ఇటీవల సరిహద్దు వెంబడి ఇరు దేశాల దళాల మధ్య తీవ్ర ఘర్షణ చెలరేగింది. ప్రస్తుతం రెండు దేశాలు కాల్పుల విరమణ పాటిస్తున్నా పరిస్థితి మాత్రం నివురు గప్పిన నిప్పులాగానే ఉంది.ఈ నేపథ్యంలో మంత్రి ఖవాజా ఆసిఫ్ అఫ్గనిస్థాన్‌పై కూడా మండిపడ్డారు. అష్రాఫ్ ఘనీ కాలం నుంచీ అఫ్గానిస్థాన్ భారత్ తరపున తమపై యుద్ధం చేస్తోందని అన్నారు. ఈ విషయంపై ప్రపంచమంతా స్పష్టత ఉందని అన్నారు. అవసరమైతే ఇందుకు సంబంధించిన ఆధారాలను కూడా చూపిస్తా మని అన్నారు. తూర్పు, పశ్చిమ సరిహద్దుల్లో ఘర్షణ లతో తమను నిత్యం తికమకపెట్టాలనేదే భారత్ వ్యూ హమని ఆరోపించారు.అఫ్గానిస్థాన్‌తో ఇటీవల కుదిరిన కాల్పుల విరమణ ఒప్పందంపై కూడా మంత్రి ఖవాజా స్పందించారు. ఖతర్, తుర్కియే మధ్యవర్తిత్వం వహించాయని అన్నారు.గతంలో కూడా పాక్ మంత్రి ఖవాజా భారత్‌పై ఇవే తరహా ఆరోపణలు చేశారు. భారత్ చెప్పినట్టల్లా అఫ్గాన్ నాయకత్వం ఆడుతోందని అన్నారు. ఈ తోలుబొమ్మలాటను భారత్ నియంత్రి స్తోందని చెప్పారు. అయితే, తూర్పు, పశ్చిమ తీరాల నుంచి భారత్ రెచ్చగొట్టే యుద్ధాలకు ఉన్నామని కూడా చెప్పుకొచ్చారు.

# కల్తీ మద్యం కేసు అరెస్ట్‌పై స్పందించిన జోగి రమేష్

**ఎన్టీఆర్ జిల్లా, నవంబర్ 2:** కల్తీ మద్యం కేసులో తన అరెస్ట్ పై వైసీపీ మాజీ మంత్రి జోగి రమేష్ తొలిసారి స్పందించారు. తనను అక్రమంగా అరెస్ట్ చేశారని ఆయన మండిపడ్డారు. తానేం నేరం చేయలేదని, దీనిపై న్యాయపోరాటం చేస్తామని స్పష్టం చేశారు. తనను అరెస్టు చేసి రాక్షస ఆనందం పొందాలని చూస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. శ్రీకాకుళం జిల్లాలోని కాశీబుగ్గ తొక్కిసలాట జరిగితే స్పందించలేదన్నారు. 10 రోజులుగా తన ప్రమేయం లేదని చెబుతున్నా అన్యాయంగా అరెస్టు చేశారని మండిపడ్డారు.కాసేపటి క్రితమే నకిలీ మద్యం కేసులో జోగి రమేష్ అరెస్టు అయ్యారు. ఆయనకు ఎక్సైజ్ శాఖ అధికారులు సెర్చ్ వారెంట్ అందజేశారు. రమేష్ ఇంట్లో తనిఖీలు చేసేందుకు ఎక్సైజ్ అసిస్టెంట్ సూపరింటెండెంట్ రామ శివ పేరుతో నోటీసులు ఇచ్చారు. నకిలీ మద్యం కేసులో తనిఖీలు చేస్తున్నట్లు అధికారులు తెలిపారు. తన నివాసం నుంచి బయటకు వచ్చిన



జోగి రమేష్ ను తనిఖీలు అనంతరం అరెస్టు చేశారు.అరెస్ట్ చేసినంత మాత్రాన తప్పు చేసారని కాదని వైసీపీ మాజీ మంత్రి జోగి రమేష్ కుమారుడు రాజీవ్ అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి లోకేష్‌కు చిత్తశుద్ధి ఉంటే నకిలీ మద్యం కేసు సీబీఐకి అప్పగించాలని డిమాండ్ చేశారు. నకిలీ మద్యం కేసులో తమ ప్రమేయం లేదని చెప్పారు. కక్ష సాధింపులో భాగంగానే అక్రమ అరెస్టులు చేస్తున్నారని మండిపడ్డారు. గత ఏడాది తనను, ఇప్పుడు తన తండ్రిని అరెస్టు చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. డైవర్షన్ పాలిటిక్స్‌లో భాగంగానే అరెస్టులు చేస్తున్నారని ఆరోపించారు. అక్రమ అరెస్టులు ఎల్లకాలం సాగవని ప్రభుత్వ పెద్దలు గుర్తు పెట్టుకుంటే మంచిదని చెప్పారు.

# కాశీబుగ్గ బాధితులకు ఆర్థిక సాయం - రూ.15 లక్షలు ప్రకటించిన మంత్రి నారా లోకేశ్

**శ్రీకాకుళం, నవంబర్ 2:** ఊహించని విధంగా పెద్ద ఎత్తున భక్తులు తరలిరావడంతోనే కాశీ బుగ్గ వెంకటేశ్వర స్వామి ఆలయంలో తొక్కిసలాట జరిగిందని మంత్రి లోకేశ్ వివరించారు. దుర్ఘటన సమాచారం అందుకున్న వెంటనే ఆయన హుటాహుటిన శ్రీకాకుళం జిల్లాలోని కాశీ బుగ్గకు చేరుకున్నారు. కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు, ఏపీ హోంమంత్రి అనిత, స్థానిక ఎమ్మెల్యే గౌతు శిరీషతో కలిసి తొక్కిసలాట జరిగిన ప్రాంతాన్ని లోకేశ్ పరిశీలించారు.ఈ ఘటనలో మృతి చెందిన కుటుంబాలకు రూ.15 లక్షల చొప్పున సాయం అందిస్తామని ఏపీ మంత్రి నారా లోకేశ్ తెలిపారు. క్షతగాత్రులకు రూ.3 లక్షల చొప్పున సాయం చేస్తామని ఆయన ప్రకటించారు. అనంతరం పలాస సీహెచ్‌సీ కి(కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌కు) వెళ్లి క్షతగాత్రులను పరామర్శించి, వారికి ధైర్యం చెప్పారు. అనంతరం అక్కడే విలేకర్లతో మాట్లాడుతూ వివరాలను వెల్లడించారు.రాకపోకలకు ఒకే మార్గం ఉండడంతో తోపులాట : ఈ దేవాలయాన్ని(కాశీబుగ్గ వెంకటేశ్వర ఆలయం) 92 ఏళ్ల పండా సొంత నిధులతో నిర్మించారని మంత్రి లోకేశ్ తెలిపారు. స్థానిక అధికారులు, పోలీసులకు ఇంతమంది వస్తారని తెలియదని, సాధారణంగా ఉదయం 6-12, మధ్యాహ్నం 3గంటల నుంచి దర్శనాలకు అనుమతిస్తున్నారని వివరించారు. ఉదయం వెళ్లాల్సిన భక్తులు ప్రవేశమార్గంలో వెళ్లారన్నారు. రద్దీ అనూహ్యంగా పెరగడంతో 11.30కు గుడి లోపలకు వెళ్లే



మార్గం మూసేశారని ఆయన వివరించారు. లోపల ఉన్న భక్తులు దర్శనం చేసుకొని బయటకు వస్తుండగా, బయట ఉన్నవారిలో కొంతమంది లోపలకు వెళ్లేందుకు ప్రయత్నించారన్నారు. రాకపోకలకు ఒకే మార్గం ఉండడంతో తోపులాట జరిగిందన్నారు. పై మెట్లమీద ఉన్నవారు కిందకు పడిపోయారుని చెప్పారు.అందర్నీ అప్రమత్తం చేశాం : భక్తులు ఎక్కువగా వచ్చే ఆలయాల్లో బ్యారికేడ్ల ఫౌండేషన్ 6 అంగుళాల వరకు వేస్తారు. కానీ, ఇక్కడ రెండున్నర అంగుళాలే వేశారని మంత్రి లోకేశ్? తెలిపారు. బ్యారికేడ్ల తర్వాత నేరుగా కాంక్రీట్ ఉందని, అటువైపు పడినవారు ఇబ్బంది పడ్డారని వివరించారు. కొంతమంది చనిపోయారన్నారు. తనకు విషయం తెలియగానే మొదట పలాస ఎమ్మెల్యే శిరీష, తర్వాత మంత్రి అచ్చెన్నాయుడికి ఫోన్ చేశానని లోకేశ్ వివరించారు. అధికారులతో మాట్లాడానని తెలిపారు. అందరూ యుద్ధప్రాతిపదికన ప్రాంగణానికి వచ్చి బాధితులను ఆస్పత్రులకు తరలించారని ఆయన తెలిపారు. ఘటన జరిగినప్పుడు సీఎం చంద్రబాబు హెలికాప్టర్‌లో ఉన్నారన్నారు.కదిరిలో ల్యాండ్ అవ్వగానే ఆయనతో మాట్లాడినట్లుగా లోకేశ్ తెలిపారు. అప్పట్నుంచి సీఎం ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షిస్తున్నారని వెల్లడించారు. ఈ ఘటన జరిగిన వెంటనే వెల్లడించారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకుంటామని అన్నారు. క్షతగాత్రులు పూర్తిగా కోలుకునే వరకు ఏపీ ప్రభుత్వం అండగా ఉంటుందని హామీ ఇచ్చారు.కేంద్ర సాయంతో కలిపి రూ.17లక్షల పరిహారం : కాశీబుగ్గలో జరిగిన తొక్కిసలాట ఘటనలో మరణించిన తొమ్మిది మంది భక్తుల కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం రూ.15 లక్షలు, కేంద్రం రూ.2 లక్షలు కలిపి రూ.17 లక్షల చొప్పున ఆర్థిక సాయం అందిస్తామని మంత్రి లోకేశ్ మీడియాకు వెల్లడించారు. తీవ్రంగా గాయపడిన వారికి రాష్ట్ర ప్రభుత్వం తరఫున రూ.3 లక్షలు, కేంద్రం ఇచ్చే రూ.50 వేలు కలిపి రూ.3.50 లక్షలు ఇస్తామన్నారు. మృతుల కుటుంబాలకు మట్టిఖర్చుల కింద రూ.10 వేల చొప్పున ఆర్థికసాయం అందిస్తామన్నారు. చనిపోయిన వారిలో ముగ్గురు టీడీపీ సభ్యులున్నారని, వీరికి అదనంగా ప్రమాద బీమా కింద పార్టీ తరఫున రూ.5లక్షల చొప్పున ఇస్తామని ఆయన వెల్లడించారు.

# జోగి రమేష్, జగన్ లింకులు బయటకు వస్తాయి

**విజయవాడ:** మాజీ మంత్రి జోగి రమేష్‌పై టీడీపీ సీనియర్ నేత బుద్దా వెంకన్న ఫైర్ అయ్యారు. తప్పులు చేయడం, సమర్ధించుకోవడం వైసీపీ డీఎన్ఏలోనే ఉందని విమర్శించారు. కల్తీ మద్యం కేసులో జోగి రమేష్ జైలుకు వెళ్లడం ఖాయమని ఎప్పుడో తేలిందని ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. జోగి రమేష్ ఒక బచ్చా... ఆయన గురించి ఆలోచన చేయడం సీఎం చంద్రబాబుకు అవసరం లేదని తెలిపారు. జనార్ధన్ రావు ఇచ్చిన సమాచారంతో జోగి రమేష్‌ను అరెస్టు చేశారని స్పష్టం చేశారు. విచారణలో జోగి రమేష్. మాజీ సీఎం జగన్ పేరు చెబుతారని ఆయన పేర్కొన్నారు.చంద్రబాబు, లోకేశ్‌లకు అరెస్టుతో సంబంధం లేదని బుద్దా వెంకన్న స్పష్టం చేశారు. జోగి రమేష్‌కు బీసీ కార్డు వేసుకోవడానికి సిగ్గుండాలని విమర్శించారు. దోచిన ఆస్తులను బీసీలకు పంచి పెట్టాలన్నారు. జగన్‌కు కూడా ఈ నకిలీ మద్యం కేసులో పాత్ర ఉందని తెలిపారు. మద్యం కుంభకోణం కేసులో కూడా తాడేపల్లి ప్యాలెస్‌కు డబ్బు చేరినట్లు అధికారులు నిర్ధారించారన్నారు. అసలు ఈ నకిలీ మద్యం వ్యవహారం గత ప్రభుత్వంలో ఎందుకు బయట పెట్టలేదని నిలదీశారు.బాబాయిని చంపలేదని, రూ.42 వేలకోట్లు దోచుకోలేదని జగన్ ప్రమాణం చేస్తే తప్పు చేయనట్లేనా.. అని వెంకన్న ప్రశ్నించారు. డైవర్షన్ పాలిటిక్స్, దొంగ ప్రమాణాలు, దోచుకోవడం వంటివి జగన్‌కే



తెలుసని ఆరోపించారు. జగన్ పెద్ద దొంగ, జోగి రమేష్ లాంటి వాళ్లు చిన్న దొంగలు అని సంచలన వ్యాఖ్యలు చేశారు. అధికారంలో ఉంటే రంకెలు వేసే రమేష్.. ఇప్పుడు పోలీసులు రాగానే బాత్రూమ్‌లో దాక్కున్నారని ఎద్దేవా చేశారు. దమ్ముంటే అరెస్టు చేయండి అన్న రమేష్.. ఇప్పుడు చంద్రబాబు వల్లే అరెస్టు అనడం ఏమిటని చెప్పుకొచ్చారు. ఈ రాష్ట్రాన్ని నాశనం చేసిన వారిలో జగన్, జోగి రమేష్ వంటి వారు చాలా మంది ఉన్నారన్నారు.జనార్ధన్ రావుతో జోగి రమేష్‌కు లింకు ఉందని అధికారుల విచారణలో తేలిందని వెంకన్న స్పష్టం చేశారు. ఇప్పుడు జోగి రమేష్‌కు, జగన్‌కు ఉన్న లింకు బయటకు రాబోతుందని కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ కేసు విచారణ పూర్తి అయితే.. ఇంకా పెద్ద వాళ్ల పేర్లు బయటకు వస్తాయన్నారు. వైసీపీ నేతలు.. కల్తీ మద్యం పేరుతో ప్రజలకు స్లో పాయిజన్ ఇచ్చారని మండిపడ్డారు. వారి ప్రాణాలు తీసి.. డబ్బులు దోచుకున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. జోగి రమేష్ ఈ కేసులో కీలక నిందితుడని ఆయన చెప్పుకొచ్చారు.మద్యం షాపుల్లో ఆన్‌లైన్ లావాదేవీలు లేకుండా చేసి కోట్లు దోచేసిన వ్యక్తి జగన్ అని వెంకన్న ఆరోపించారు. జగన్ డైవర్షన్ రాజకీయాలు చేయడంలో దిట్ట అని విమర్శించారు. దొంగతనాలు, దోపిడీలు, హత్యలు వారికే అలవాటని దుయ్యబట్టారు. టీడీపీ డీఎన్ఏలో ఎటువంటి మోసాలు లేవని స్పష్టం చేశారు. కల్తీ మద్యం కేసులో పాత్రధారులు, సూత్రధారులు అందరూ జైలుకు వెళ్లడం ఖాయమని టీడీపీ సీనియర్ నేత బుద్దా వెంకన్న వెల్లడించారు.

# ప్రభుత్వ వైఫల్యాలను కప్పిపుచ్చుకోవాడినికే జోగి రమేష్ అక్రమ అరెస్ట్

**అమరావతి :** ఏపీ ప్రభుత్వ వైఫల్యాల నుంచి తప్పించు కోవడానికి చంద్రబాబు బీసీ నాయకుడు, మాజీ మంత్రి జోగి రమేష్ ను అక్రమంగా అరెస్టు చేశారని వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆరోపించారు. జోగి రమేష్ అరెస్టును తీవ్రంగా ఖండిస్తున్నట్లు ట్విట్టర్‌లో పేర్కొన్నారు.చంద్రబాబు నకిలీ మద్యం ఫ్యాక్టరీలు బయటపడ్డ వ్యవహారంలో అడ్డంగా దొరికిపోయి, దీని నుంచి తప్పించుకోవడానికి నిస్సిగ్గుగా కుట్రలకు పాల్పడుతున్నారని విమర్శించారు. రాష్ట్రంలో 18 నెలలుగా ప్రభుత్వం మీది. పాలన మీది. పట్టుబడ్డ నకిలీ మద్యం మీ హయాంలోనిది. పట్టుబడ్డవారిలో మీ పార్టీనుంచి ఎన్నికల్లో పోటీచేసిన ఎమ్మెల్యే అభ్యర్థి మొదలు, మీతోనూ, నారా లోకేష్, మంత్రులు, ఎమ్మెల్యేలతోనూ, అత్యంత సన్నిహిత సంబంధాలు ఉన్నవారేని ఆరోపించారు.నకిలీ మద్యాన్ని తయారు చేస్తూ వైసీపీ నాయకులపై బురదచల్లి అక్రమ అరెస్టులు చేస్తున్నారని దుయ్యబట్టారు. కాశీబుగ్గ ఆలయంలో తొక్కిసలాటకు కారణమైన



ప్రభుత్వ వైఫల్యాల నుంచి దృష్టిమళ్లించడానికి, మొంథా తుపాను కారణంగా కుదేలైన రైతు గోడును పక్కదోవపట్టించడానికి జోగి రమేష్ అక్రమ అరెస్టుకు పాల్పడి, దుర్మార్గానికి ఒడిగట్టారని ఆరోపించారు.నకిలీ మద్యం వ్యవహారంపై సీబీఐ విచారణ జరిపించాలంటూ జోగిరమేష్ హైకోర్టులో పిటిషన్ వేసిన మరుసటిరోజే అరెస్టుకు దిగారంటే చంద్రబాబు ఎంతగా భయపడుతున్నారో అర్థం అవుతోందని పేర్కొన్నారు. నకిలీ మద్యం వ్యవహారంలో మీ ప్రమేయం, మీ మనుషుల ప్రమేయం లేకపోతే సీబీఐ చేత విచారణకు ఎందుకు భయపడుతున్నారని ప్రశ్నించారు. మీ మాఫియా వ్యవహారాలపై మీరే విచారణ చేయించడం హాస్యాస్పదంగా ఉందని అన్నారు.

# జగన్ హయాంలో ప్రకృతి విపత్తులు వస్తే గాలికొదిలేశారు

**పశ్చిమగోదావరి, నవంబరు2 :** వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి మంత్రి నిమ్మల రామానాయుడుతీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. (ఆదివారం) పశ్చిమగోదావరి జిల్లా యలమంచిలి మండలంలో మొంథా తుఫాన్ వల్ల నష్టపోయిన లక్ష్మీపాలెం, గంగడపాలెం గ్రామాల్లో మంత్రి నిమ్మల రామానాయుడు పర్యటించారు. ఈ క్రమంలో తుఫాను వల్ల నష్టపోయిన బాధితులకి ప్రభుత్వ సహాయం అందజేశారు. అలాగే, మత్స్యకార కుటుంబాలకు 50 కేజీల బియ్యం,5 రకాల నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి నిమ్మల రామానాయుడు మీడియాతో మాట్లాడారు. గత వైసీపీ పాలనలో ప్రకృతి విపత్తులు వస్తే, సాయం మాట అటు ఉంచి కనీసం పలకరించే నాధుడే లేరని మంత్రి నిమ్మల రామానాయుడు విమర్శించారు. నాడు జగన్ గాలిలో పర్యటించి ఇచ్చిన హామీలు గాలిలోనే కలిసిపోయాయని ఎద్దేవా చేశారు. మత్స్యకారులకు వేట నిషేధ సమయంలో గత వైసీపీ ప్రభుత్వం రూ.10 వేలు ఇస్తే, నేడు



రూ.20 వేలకు పెంచి ఇచ్చామని మంత్రి నిమ్మల రామానాయుడు ఉద్ఘాటించారు.మొంథా తుఫాను ప్రభావంతో ఏపీలోని పలు జిల్లాల్లో తీరని నష్టం కలిగిందని చెప్పుకొచ్చారు. తుఫాను చర్యలపై సీఎం చంద్రబాబు ఎప్పటికప్పుడూ అధికారులనిచ మంత్రులని అప్రమత్తం చేశారని తెలిపారు. నేడు కూటమి ప్రభుత్వంలో తుఫాన్ తీరం దాటిన మరుసటి రోజు నుంచే సాయం అందిస్తున్నామని స్పష్టం చేశారు మంత్రి నిమ్మల రామానాయుడు.గత వైసీపీ పాలనలో ప్రకృతి విపత్తులు వస్తే, సాయం మాట అటు ఉంచి కనీసం పలకరించే నాధుడే లేరని విమర్శించారు. నాడు జగన్ గాలిలో పర్యటించి ఇచ్చిన హామీలు గాలిలోనే కలిసిపోయాయని ఎద్దేవా చేశారు. మత్స్యకారులకు వేట నిషేధ సమయంలో గత వైసీపీ ప్రభుత్వం రూ.10 వేలు ఇస్తే, నేడు రూ.20 వేలకు పెంచి ఇచ్చామని మంత్రి నిమ్మల రామానాయుడు ఉద్ఘాటించారు.

# కాశీబుగ్గ తొక్కిసలాట ఘటన పై ముగ్గురు సభ్యులతో కమిటీ

**శ్రీకాకుళం, నవంబర్ 2:** కాశీబుగ్గ తొక్కిసలాట ఘటనపై విచారణ కొనసాగుతోంది. శ్రీకాకుళం జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ ఆదేశాలతో ముగ్గురు సభ్యులతో ఒక కమిటీ కూడా ఈ దుర్ఘటన మీద ఏర్పాటు చేశారు. కమిటీలో టెక్కలి ఆర్డీవో కృష్ణమూర్తి, శ్రీకాకుళం కేవీ రమణ, దేవాదాయశాఖ



సహాయ కమిషనర్ ప్రసాద్ ఉన్నారు. తొక్కిసలాటకు గల కారణాలను పరిశీలించి ఈ కమిటీ ప్రభుత్వానికి నివేదిక ఇవ్వనుంది. ఈ ఘటనపై ఇప్పటికే కేసు నమోదైన సంగతి తెలిసిందే.ఇలా ఉండగా, కాశీబుగ్గ వేంకటేశ్వరస్వామి ఆలయంలో తొక్కిసలాట జరిగి 10 మంది మృతి చెందిన ఘటన ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా సంచలనమైన విషయం విదితమే. 9 మంది మహిళలు, 12 ఏళ్ల బాలుడు ఈ ప్రమాదంలో చనిపోయారు. మరో ఇద్దరికీ తీవ్ర గాయాలయ్యా యి. కార్తీక మాసంలో వచ్చే ఏకాదశి కావడంతో ఆలయానికి భారీగా భక్తులు తరలి వచ్చారు. ఫస్ట్ ఫ్లోర్‌లోని స్వామివారి దర్శనం కోసం మెట్లు ఎక్కుతుండగా ఈ ఘటన జరిగింది.భక్తుల రద్దీ తో మెట్ల రెయిలింగ్ ఊడిపడింది. ఈ క్రమంలో భక్తులు ఒకరిపై ఒకరు పడటంతో తొక్కిసలాట జరిగింది. ఈ ఘటనపై ప్రధానమంత్రి నరేంద్రమోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.

# కొద్దిపాటి జాగ్రత్తలు తీసుకుంటే ప్రమాదం తప్పేది

**శ్రీకాకుళం:** కాశీబుగ్గ తొక్కిసలాట ఘటన దురదృష్టకరమని దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి అన్నారు. తొక్కిసలాటలో 8 మంది మహిళలతో పాటు ఒక యువకుడు మృతి చెందినట్లు తెలిపారు. ఘటన జరిగిన ప్రాంతాన్ని అధికారులతో కలిసి పరిశీలించినట్లు చెప్పారు. ఇది అకారణంగా జరిగిన ఘటన అని చెప్పుకొచ్చారు. కొద్దిపాటి జాగ్రత్తలు తీసుకుంటే ప్రమాదం



తప్పేదని పేర్కొన్నారు. ఆలయ నిర్మాత పాండే ఓ మంచి ఉద్దేశ్యంతో ఆలయం నిర్మించారని గుర్తు చేశారు. కానీ ఆలయ నిర్మాణంలో సాంకేతిక సలహాలు తీసుకోలేదని వివరించారు.కాశీబుగ్గ మృతుల కుటుంబాల బాధ్యత ప్రభుత్వం తీసుకుంటుందని మంత్రి ఆనం రామనారాయణరెడ్డి తెలిపారు. ఘటన జరిగిన వెంటనే ప్రభుత్వం స్పందించిందన్నారు. 7 అడుగుల ఎత్తునుంచి పక్కనున్న రెయిలింగ్‌పై ఒక్కసారిగా భక్తులు ఒకరిపై ఒకరు పడిపోయారని చెప్పారు. సీఎం చంద్రబాబు ఘటనపై వెంటనే మంత్రులును, అధికారులను అలర్ట్ చేశారని పేర్కొన్నారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందిస్తున్నట్లు తెలిపారు. ఘటనపై కలెక్టర్ ఇప్పటికే విచారణ కమిటీ ఏర్పాటు చేశారని తెలిపారు. త్వరలో ఘటనకు సంబంధించి నివేదికను వెల్లడిస్తామని మంత్రి ఆనం రామనారాయణరెడ్డి స్పష్టం చేశారు.

# నా భర్తను కావాలనే ఇరికించారు

**అమరావతి :** ఏపీ లిక్కర్ స్కాంలో మాజీ మంత్రి జోగి రమేశ్ అరెస్టుపై ఆయన సతీమణి శకుంతల స్పందించారు. నకిలీ మద్యం వ్యవహారంలో తన భర్త పాత్ర ఏమీ లేదని తెలిపారు. కక్ష సాధింపు చర్యల్లో భాగంగా కావాలనే జోగి రమేశ్‌ను అరెస్టు చేశారని ఆరోపించారు. దుర్గమ్మ సాక్షిగా ఏ తప్పు చేయలేదని ప్రమాణం చేసినప్పటికీ మండిపడ్డారు.తన భర్తపై చంద్రబాబు నాయుడు, నారా లోకేశ్ కక్ష పెట్టుకున్నారని జోగి శకుంతల అన్నారు. గతంలో అగ్రి గోల్డ్




కేసులో ఇరికించే ప్రయత్నం చేశారని తెలిపారు. ఇప్పుడు కావాలనే నకిలీ మద్యం కేసులో ఇరికించారని అన్నారు. ఇవాళ ఉదయం తమ ఇంటికి వచ్చిన పోలీసులు, తలుపులు మూసేసి దౌర్జన్యంగా వ్యహరించారని అన్నారు. పైన దేవుడు ఉన్నాడని, అందరికీ కుటుంబాలు ఉన్నాయని అన్నారు. అన్నింటినీ దేవుడే చూసుకుంటాడని వ్యాఖ్యానించారు. మాకు న్యాయం జరుగుతుందని ఆశిస్తున్నామంటూ వ్యాఖ్యానించారు.ఇక జోగి రమేశ్ కుమారుడు రాజీవ్ మాట్లాడుతూ.. పోలీసులు ముందస్తు నోటీసులు ఇవ్వలేదని తెలిపారు. మా నాన్నను అక్రమంగా అరెస్టు చేశారని మండిపడ్డారు. డైవర్షన్ పాలిటిక్స్ చంద్రబాబుకు వెన్నతో పెట్టిన విద్య అని అన్నారు. లిక్కర్ స్కాంపై సీబీఐ విచారణ జరపాలని, మా నాన్నకు లై డిటెక్టర్ టెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు.

# కాశీబుగ్గ విషాదం ప్రైవేటు ఆలయాలపై ప్రభుత్వం కీలక ప్రకటన

**శ్రీకాకుళం, నవంబర్ 2:**

కాశీబుగ్గలోని వేంకటేశ్వరస్వామి ఆలయంలో శనివారం విషాదకర సంఘటన వెలుగు చూసింది. కార్తీక ఏకాదశి, శనివారం ఇలా అన్ని కలిసి రావడంతో.. పెద్ద సంఖ్యలు భక్తులు దర్శనానికి తరలి వచ్చారు. ఒకేసారి వేల సంఖ్యలో భక్తులు ఆలయంలోకి ప్రవేశించడానికి ప్రయత్నించడంతో. శనివారం ఉదయం 11.45 గంటలకు తోపులాట జరిగింది. ఈ ఘటనలో 9మంది




చనిపోయారు. వీరిలో ఎనిమిది మంది మహిళలు కాగా.. ఓ బాలుడు కూడా ఉన్నారు.హరిముకుంద పండా అనే వ్యక్తి ఈ ఆలయాన్ని నిర్మించారు. 4 నెలల క్రితమే దీన్ని ప్రారంభించారు. నాటి నుంచి ఇప్పటి వరకు ఏ రోజు కూడా కనీసం 2 వేల మంది భక్తులు రాలేదు. అలాంటిది శనివారం నాడు కార్తీక ఏకాదశి కలిసి రావడంతో.. 15 వేల మందికి పైగా భక్తులు తరలి వచ్చారు. దీంతో తోపులాట జరిగి విషాదానికి దారి తీసింది. ఈసంఘటన నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ప్రైవేటు వ్యక్తుల ఆధీనంలో నడుస్తోన్న ఆలయాలపై ప్రత్యేక దృష్టి సారించారు.కాశీబుగ్గలోని వేంకటేశ్వరస్వామి ఆలయంలో చోటు చేసుకున్న విషాదంపై ఆంధ్రప్రదేశ్ దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి స్పందిస్తూ కీలక వ్యాఖ్యలు చేశారు. కాశీబుగ్గలోని ఆలయాన్ని ఓ ప్రైవేటు వ్యక్తి సొంత నిధులతో నిర్మించి నిర్వహిస్తున్నారని.. దీనికి దేవాదాయ శాఖతో ఎలాంటి సంబంధం లేదని మంత్రి ఆనం స్పష్టం చేశారు. ఈ ఆలయం కేవలం 2 వేల మంది భక్తుల రద్దీని మాత్రమే తట్టుకోగలుగుతుంది. కానీ శనివారం నాడు ఏకంగా 25 వేల మంది భక్తులు దర్శనానికి తరలి రావడంతోనే ఈ తొక్కిసలాట ఘటన చోటుచేసుకుందని పేర్కొన్నారు.దైవ దర్శనానికి వచ్చిన భక్తులు ఇలా తొక్కిసలాటలో ప్రాణాలు కోల్పోవడం బాధకరమని తెలిపారు. సంఖ్యలో భక్తులు దర్శనానికి తరలి వస్తారని.. దేవాదాయ శాఖ, అక్కడి అధికారులతో పాటు.. ఆలయం నిర్మించిన వ్యక్తికి కూడా తెలియదని మంత్రి ఆనం చెప్పుకొచ్చారు. ఏది ఏమైనా తీవ్ర నష్టం జరిగింది అన్నారు. ఇకపై భవిష్యత్తులో ప్రైవేటు వ్యక్తుల ఆధీనంలో నడుస్తున్న ఆలయాలపై ప్రత్యేక దృష్టి సారిస్తామని తెలిపారు. రానున్న రోజుల్లో ఇలాంటి సంఘటనలు మళ్లీ పునరావృతం కాకుండా తగిన చర్యలు తీసుకుంటామన్నారు. అలానే ప్రభుత్వం కాశీబుగ్గ మృతుల కుటుంబాలకు పరిహారం ప్రకటించింది.

# జూబ్లీహిల్స్ బైపోల్ పొద్దుపొద్దునే బీజేపీ, కాంగ్రెస్ నేతల ప్రచారం



**హైదరాబాద్, నవంబర్ 2:** జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఉపఎన్నిక ప్రచారంలో కాంగ్రెస్, బీజేపీ శ్రేణులు స్పీడు పెంచాయి. ఉదయం నుంచే పార్టీల నేతలు ప్రచారాన్ని ముమ్మరం చేశారు. ఉదయం యూసుఫ్‌గూడలోని కృష్ణకాంత్ పార్క్‌లో పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్, మంత్రి పొన్నం ప్రభాకర్ ఎన్నికల ప్రచారం చేశారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్‌కు ఓటు వేసి గెలిపించాలని మార్నింగ్ వాకర్స్‌ను కోరారు. స్థానికుడు, విద్యావంతుడు, నిత్యం ప్రజల మధ్య ఉండే వ్యక్తి ప్రజలకు అండగా ఉండే వ్యక్తి నవీన్ యాదవ్ అని కొనియాడారు. ఇచ్చిన హామీలను అమలు చేసుకుంటూ కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు సాగుతుందన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం భరించలేని అప్పుల భారాన్ని ప్రజలపై మోపినా.. రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో అటు అప్పులను, ఇటు సంక్షేమాన్ని మేనేజ్ చేసుకుంటూ ముందుకు సాగుతుందన్నారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గ అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని మహేష్ కుమార్ గౌడ్, పొన్నం ప్రభాకర్ వ్యాఖ్యానించారు.అటు మార్నింగ్ వాక్‌లో భాగంగా కృష్ణకాంత్ పార్కులో బీజేపీ నేత, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. బీజేపీ అభ్యర్థి లంకల దీపక్ రెడ్డికి మద్దతు ఇవ్వాలని మార్నింగ్ వాకర్స్‌ను కోరారు. దేశం అభివృద్ధి చెందాలంటే, అవినీతిరహిత పాలన జరగాలంటే బీజేపీ పార్టీ తోనే సాధ్యమని చెప్పారు. పార్లమెంట్ ఎన్నికల్లో 8 స్థానాలు సాధించిన విధంగానే.. జూబ్లీహిల్స్‌లోనూ బీజేపీ గెలుపునకు ప్రతిఒక్కరూ సహకరించాలని కోరారు. ఈ ఉపఎన్నికలో లంకల దీపక్ రెడ్డికి ఓటు వేసి గెలిపించాలని కోరారు. జమ్మూ కాశ్మీర్ పహాల్గమ్ ఉగ్రదాడికి వ్యతిరేకంగా చేపట్టిన ఆపరేషన్ సిందూర్‌పై సీఎం రేవంత్ రెడ్డి బాధ్యతారహితంగా మాట్లాడారని అన్నారు. దేశాన్ని, సైనికులను అవమానించేలా రేవంత్ రెడ్డి మాట్లాడటం మంచిది కాదని హితవు పలికారు. దేశ ప్రజలకు, సైనికులకు రేవంత్ రెడ్డి క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. రెండేళ్ల తర్వాత మైనార్టీలు గుర్తుకు వచ్చారా? అని ఫైర్ అయ్యారు. జూబ్లీహిల్స్ ఉపఎన్నికల్లో లబ్ది పొందాలనే అజారుద్దీన్ కు మంత్రి పదవి ఇచ్చారని ఘాటు వ్యాఖ్యలు చేశారు.

# జాగృతి టీచర్స్ ఫెడరేషన్ నూతన కమిటీ



**హైదరాబాద్, నవంబర్ 2:** తెలంగాణ జాగృతి మరో ప్రకటన చేసింది. జాగృతి టీచర్స్ ఫెడరేషన్ నూతన కమిటీని జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ప్రకటించారు. ఫెడరేషన్ నూతన కమిటీ అధ్యక్షులుగా మోరం వీరభద్ర రావు, ఉపాధ్యక్షులుగా బుర్ర రమేష్ గౌడ్, ప్రధాన కార్యదర్శి జాడి శ్రీనివాస్, కోశాధికారిగా ఘనపురం దేవేందర్ లను నియమిస్తున్నట్లు జాగృతి అధికారిక ఎక్స్ ఖాతా వేదికగా స్పష్టం చేశారు.వీరి నియామకాలు వెంటనే అమల్లోకి వస్తాయని చెప్పారు. తెలంగాణ సమాజ అభ్యున్నతి కోసం, నవ తెలంగాణ నిర్మాణం కోసం శ్రమిస్తున్న సంస్థ తెలంగాణ జాగృతి అని కవిత తెలిపారు. నూతన కమిటీకి నియమితులైన బాధ్యులు విద్యారంగ వికాసానికి, టీచర్ల సమస్యల పరిష్కారానికి శక్తివంచన లేకుండా కృషి చేయాలని ఆశాభావం వ్యక్తం చేశారు.

# పీజీ వైద్యవిద్య మేనేజ్‌మెంట్‌ట్ కోటాలో 85% సీట్లు స్థానికులకే - రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం



**హైదరాబాద్, నవంబర్ 2:** పీజీ వైద్యవిద్య సీట్ల భర్తీలో సర్కారు కీలక నిర్ణయం తీసుకుంది. మేనేజ్‌మెంట్ కోటాలోని 85% సీట్లను స్థానికులతోనే భర్తీ చేయాలని నిర్ణయించింది. ఈ విద్యా సంవత్సరం నుంచే కొత్త నిబంధనలు అమల్లోకి తీసుకురావాలని భావిస్తోంది. తద్వారా సుమారు 400 సీట్లు అదనంగా రాష్ట్ర విద్యార్థులకు దక్కే అవ కాశం ఉంది. నేడో రేపో ఇందుకు సంబంధించిన జీవో విడు దలయ్యే అవకాశం ఉండగా సర్కారు నిర్ణయంపై జూనియర్ వైద్యులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.మేనేజ్‌మెంట్ కోటాలో 85శా తం సీట్లు స్థానికులకే : పీజీ వైద్య విద్య మేనేజ్‌మెంట్ సీట్ల కేటాయింపుపై గత కొంత కాలంగా చర్చ సాగుతోంది. మేనేజ్‌మెంట్ కోటా సీట్లలో 85శాతం స్థానికులకు కేటాయించాలని వైద్య విద్యార్థులు కోరుతున్నారు. ఆ విషయంపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వైద్యారోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ విన్నవించారు. మేనేజ్‌మెంట్ కోటాలో 85శాతం సీట్లు స్థానికులకు కేటాయించాలని ప్రభుత్వం నిర్ణయించింది.ఈ మేరకు జీవో విడుదల చేయాలని ఇప్పటికే సీఎం రేవంత్ రెడ్డి వైద్యారోగ్యశాఖ కార్యదర్శిని ఆదేశించారు. నేడో, రేపో జీవో విడుదల అయ్యే అవకాశం ఉన్నట్లుగా సమాచారం. ఇప్పటి వరకు మేనేజ్‌మెంట్ కోటా సీట్లని ఓపెన్ కేటగిరిలో భర్తీ చేస్తున్నారు. కొత్త నిర్ణయంతో రాష్ట్ర విద్యార్థులకు మేనేజ్‌మెంట్ కోటా కింద అదనంగా 318 సీట్లు దక్కనున్నాయి. మరో 15శాతం అంటే 56 సీట్లు ఓపెన్ కేటగిరిలో ఉంటాయి. ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో రాష్ట్రానికి చెందిన విద్యార్థులకు ప్రయోజనం చేకూరనుంది. 2025-26 విద్యా సంవత్సరం నుంచి : రాష్ట్రంలో మొత్తం 31 పీజీ మెడికల్ కాలేజీలు ఉన్నాయి. వాటిలో 12 ప్రభుత్వ, 19 ప్రైవేట్ కళాశాలలు. ప్రభుత్వ కాలేజీల్లో 1472, ప్రైవేట్?లో 1511 కలిపి 2983 సీట్లు ఉన్నాయి. వాటిలో ప్రభుత్వ కాలేజీల్లోని 50 శాతం సీట్లు అలిండియా కోటాలో భర్తీ చేస్తారు. ప్రభుత్వ కాలేజీల్లోని మిగతా 50, ప్రైవేట్ కాలేజీల్లోని 50 శాతం సీట్లు కన్వీనర్ కోటాలో భర్తీ చేస్తారు. ప్రైవేట్ కాలేజీల్లోని మిగతా 50శాతం అంటే 741 పీజీ మెడికల్ సీట్లు మేనేజ్‌మెంట్ కోటాలో భర్తీ చేస్తారు. అయితే వాటిలో 374 సీట్లు మేనేజ్?మెంట్? కోటా -1 కిందకి వస్తాయి. తాజాగా తీసుకున్న నిర్ణయంతో ఆ మొత్తం సీట్లలో 85శాతం సీట్లు రాష్ట్ర విద్యార్థులతోనే మేనేజ్‌మెంట్ కోటాలో భర్తీ చేయాల్సి ఉంటుంది. అంటే 318 సీట్లు అదనంగా రాష్ట్ర విద్యార్థులకు దక్కనున్నాయి. ఓపెన్ కెటగిరిలో కేవలం 56 సీట్లే : కేవలం 56 సీట్లని మాత్రమే ఓపెన్ కేటగిరిలో భర్తీ చేయాల్సి ఉంటుంది. 2025-26 విద్యా సంవత్సరం నుంచి కొత్త విధానాన్ని అమలు చేయాలని సర్కారు భావిస్తోంది. వైద్య విద్య పీజీ మేనేజ్‌మెంట్ కోటా సీట్ల భర్తీకి సంబంధించిన జీవో నేడో రేపో విడుదలయ్యే అవకాశం ఉన్నట్లు సమాచారం. ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంపై టీజూడా(తెలంగాణ జూనియర్ డాక్టర్లు) హర్షం వ్యక్తం చేస్తోంది. వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ సీఎం రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

# వికారాబాద్ జిల్లాలో దారుణం నలుగురిని నరికి చంపి ఆపై తానూ ఆత్మహత్య



**వికారాబాద్ జిల్లా :** వికారాబాద్ జిల్లా లోని కుల్కచర్ల గ్రామం ఆదివారం ఉదయం జరిగిన దారుణ ఘటనతో ఉలిక్కిపడింది. గ్రామానికి చెందిన వేపూరి యాదయ్య అనే వ్యక్తి తన కుటుంబంలోని నలుగురిని అతి దారుణంగా హత్య చేసి.. ఆ తర్వాత తానూ ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ ఘటన జిల్లావ్యాప్తంగా సంచలనం సృష్టించింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఆదివారం ఉదయం యాదయ్య తన ఇంట్లోనే భార్య, ఇద్దరు పిల్లలతో పాటు తన వదినను పదునైన కత్తితో నరికి దారుణంగా హత్య చేశాడు. ఈ హత్యల తర్వాత యాదయ్య కూడా ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ దారుణం జరిగిన సమయంలో యాదయ్య చిన్న కూతురు కూడా అక్కడే ఉండగా.. ఆమె తప్పించుకుని పారిపోవడంతో ప్రాణాలతో బయటపడింది.సమాచారం అందుకున్న వెంటనే పరిగి డీఎస్పీ శ్రీనివాస్, ఇతర పోలీసు సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకున్నారు. డీఎస్పీ శ్రీనివాస్ హత్య జరిగిన ప్రాంతాన్ని పరిశీలించి.. స్థానికులను అడిగి వివరాలు సేకరిస్తున్నారు. ఒకే కుటుంబంలో జరిగిన ఈ ఐదుగురి మరణాలకు గల కచ్చితమైన కారణాలు ఇంకా తెలియాల్సి ఉంది. కుటుంబ కలహాలు, ఆర్థిక సమస్యలు లేదా మరేదైనా కారణాలు ఉన్నాయా? అనే కోణంలో పోలీసులు లోతుగా దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహాలను పోస్ట్‌మార్టమ్ కోసం ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటన కుల్కచర్ల గ్రామంలో విషాద ఛాయలు అలుముకునేలా చేసింది.

# కొడంగల్‌లో ఎట్టకేలకు రోడ్డు విస్తరణ సీఎం రేవంత్ ఇంటి నుంచే పనులు మొదలు




**హైదరాబాద్:** ప్రస్తుతం రాష్ట్రంలో రోడ్ల విస్తరణ పనులు జోరందుకుంటున్నా యి. హైదరాబాద్, ఇతర జిల్లా కేంద్రాలతో పాటుగా గ్రామాల్లో కూడా రోడ్ల అభివృద్ధి పనులు చేస్తున్నారు. దీని కోసం భారీగా నిధులు కేటాయిస్తున్నారు. ఇప్పుడు సీఎం రేవంత్ సొంత నియో జకవర్గం కూడా ఈ జాబితాలో చేరింది. కొడంగల్‌లో రోడ్ల విస్తరణ పనులు మొదలవుతున్నాయి. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇంటి నుంచే ఈ పనులకు శ్రీకారం చూడుతున్నారు. ఆ వివరా లు.ఎన్నో ఏండ్లుగా విస్తరణకు నోచుకుని కొడంగల్ పట్టణ రోడ్లకు మహర్దశ పట్టనుంది. ఇక్కడ ప్రధాన రహదారి నిర్మాణ పనులు ఎట్టకేలకు ప్రారంభం అయ్యాయి. సీఎం చొరవతో ఇక్కడ రోడ్ల నిర్మాణం, అభివృద్ధి పనులు వేగం పుంజుకున్నాయి. ఈక్రమంలో ఆర్ అండ్ బీ, మున్సిపల్ అధికారులు బుధవారం కొడంగల్ వచ్చి.. రోడ్డు విస్తరణకు మార్కింగ్ చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇంటి నుంచే రోడ్డు విస్తరణ పనులకు అధికారులు శ్రీకారం చుట్టారు.రోడ్డు విస్తరణ పనుల్లో భాగంగా సీఎం రేవంత్ ఇంటి నుంచి 60 ఫీట్లతో రోడ్డును విస్తరించనున్నారు. రేవంత్ నివాసం నుంచి వినాయక చౌరస్తా మీదుగా. వెంకటేశ్వర స్వామి ఆలయం వరకు రోడ్డును విస్తరించ నున్నారు. 60 ఫీట్లతో రోడ్డు విస్తరణ పనులు చేయనున్నట్లు మున్సిపల్ కమిషనర్ బలరాం నాయక్ వెల్లడించారు. ఈ 60 ఫీట్ల రోడ్డుకు మధ్యలో డివైడర్‌తో పాటుగా సెంట్రల్ లైటింగ్‌ను కూడా ఏర్పాటు చేయనున్నారు.కొడంగల్ పట్టణంలో రోడ్లు విస్తరించాలని ఈ ప్రాంత వాసులు ఎప్పటి నుంచో విన్నవించినా లాభం లేకుండా పోయింది. అయితే ఎట్టకేలకు సీఎం రేవంత్ రెడ్డి చొరవతో.. కొడంగల్ రోడ్డు విస్తరణకు ఆటంకాలు తొలగిపోవడం పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. రహదారి విస్తరణ పనులు ప్రారంభం కావడంతో ఇన్నాళ్లు పడిన ఇబ్బందులు తొలగిపోతాయి అంటున్నారు. అయితే కొందరు జనాలు మాత్రం అధికారులు ఇచ్చిన మార్కింగ్ ప్రకారం విస్తరణ ఉంటుందా లేదా అని అనుమానం వ్యక్తం చేస్తున్నారు. మరోపక్క ఇరువైపులా ఉన్న షాపులు, ఇండ్ల యజమానులు తమ నివాసాలు, షాపులను కోల్పోవాల్సి వస్తుందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ఇదిలా ఉంటే దసరా పండుగ సందర్భంగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈరోజు అనగా అక్టోబర్ 2 తన సొంత నియోజకవర్గం కొడంగల్ పర్యటనకు వెళ్తున్నారు. సొంత ఊరి ప్రజలు, కుటుంబ సభ్యులతో కలిసి తన స్వగ్రామం కొండా రెడ్డిపల్లిలో దసరా వేడుకల్లో పాల్గొనబోతున్నారు. అలానే దసరా పండుగ సందర్భంగా తెలంగాణ ప్రజలకు సీఎం రేవంత్ శుభాకాంక్షలు తెలిపారు.

# వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమే ఎవరిని వదిలే ప్రసక్తే లేదు: రేగా



**మణుగూరు, నవంబర్ 2:** భద్రాద్రి కొత్తగూడెం మణుగూరు పట్టణంలో జరిగిన బీఅర్ఎస్ పార్టీ కార్యాలయంపై కాంగ్రెస్ పార్టీ శ్రేణులు చేసిన దాడిని ఖండిస్తూ పినపాక నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే రేగా కాంతరావు సోషల్ మీడియా వేదికగా హాట్ కామెంట్స్ చేశారు. భౌతిక దాడులకు భయపడేది లేదని.. ఎంత రెచ్చకోడితే అంత ఎక్కువ ప్రశ్నిస్తామన్నారు. ఫ్లెక్సీ కట్టినంత మాత్రాన అయ్యేదేంటని.. కాలమే నిర్ణయిస్తుందని చెప్పారు.ఎవరులేని సమయాన భౌతిక దాడులు చేయడం సిగ్గుపడాల్సిన చర్య అని పేర్కొన్నారు. భౌతిక దాడులు పిరికి పందల చర్య అని మండిపడ్డారు. కార్యకర్తలు సమన్వయం పాటించాలని.. భవిష్యత్ తమదేనన్నారు. మణుగూరు పార్టీ ఆఫీస్ పై కాంగ్రెస్ గుండాల దాడిని తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని.. ఎవరిని వదిలే ప్రసక్తే లేదని హెచ్చరించారు.మణుగూరు బీఆర్ఎస్ కార్యాలయంపై కాంగ్రెస్ శ్రేణులు దాడికి దిగారు. కార్యాలయంలోని ఫర్నీచర్‌ను ధ్వంసం చేసి పెట్రోల్ పోసి నిప్పంటిచారు. దీంతో ఫర్నీచర్ మొత్తం కాలిపోయింది. అనంతరం బీఆర్ఎస్ కార్యకర్తలపై దాడికి దిగారు. దీంతో మణుగూరులో ఒక్కసారిగా ఉద్రిక్త వాతావరణం చోటుచేసుకుంది. పోలీసులు భారీగా మోహరించి పరిస్థితిని అదుపు చేసే ప్రయత్నం చేస్తున్నారు. తమ పార్టీ కార్యాలయాన్ని ఆక్రమించి బీఆర్ఎస్ కార్యాలయంగా.. చేసుకున్నారని కాంగ్రెస్ శ్రేణులు ఆరోపిస్తున్నారు. కాంగ్రెస్ శ్రేణుల దాడిపై గులాబీ నేతలు తీవ్ర స్థాయిలో మండిపడుతున్నారు.

# ఆ జూనియర్ పంచాయతీ కార్యదర్శి నియామకాలకు గ్రీన్ సిగ్నల్




**హైదరాబాద్:** తెలంగాణ రాష్ట్రంలో ఉద్యోగాల నియామకాల విషయంలో మరో ముఖ్యమైన ఘట్టం పూర్తయింది. కేసీఆర్ ప్రభుత్వ హయాంలో విడుదలైన జూనియర్ పంచాయతీ కార్యదర్శుల నియామక ప్రక్రియలో భాగంగా.. క్రీడల కోటా కింద పెండింగ్‌లో ఉన్న 172 పోస్టులకు నియామకాలకు అనుమతి ఇస్తూ ప్రభుత్వం తాజాగా ఉత్తర్వులు జారీ చేసింది. గత ఐదేళ్లుగా ఈ నియామకా లు పెండింగ్‌లో ఉండటంతో.. ఎంపికైన క్రీడాకారులకు ఇది పెద్ద ఊరటనిచ్చింది.ఉమ్మడి రాష్ట్రంలో మరియు ఆ తర్వాత తెలంగాణ ఏర్పడిన తర్వాత పంచాయతీరాజ్ వ్యవస్థను బలోపేతం చేసే లక్ష్యంతో దాదాపు 9 వేలకు పైగా జేపీఎస్ నియామకాలు చేపట్టారు. ఈ నియామకాలకు నాలుగు సంవత్స రాల వరకు ప్రొబేషన్ పీరియడ్ విధించారు. ఈ పిరియడ్‌లో వారి పనితీరు, హాజరు, ప్రభుత్వ ఆదేశాల అమలు ఆధారంగా వారి ఉద్యోగాలు క్రమబద్ధీకరించారు.చాలా మంది జేపీఎస్‌లు తమ ప్రొబేషన్ పీరియడ్‌ను విజయవంతంగా పూర్తి చేసుకుని రెగ్యులర్ ఉద్యోగులుగా మారారు. అయితే, వివిధ పరిపాల నాపరమైన లేదా వ్యక్తిగత కారణాల వల్ల మరికొంతమంది ఇంకా క్రమబద్ధీకరణ కాలేదు.జేపీఎస్‌లలో మెరుగైన ఉద్యోగాలు సాధించిన కొందరు వేరే ప్రభుత్వ పోస్టులకు వెళ్లడంతో.. ఆయా పోస్టులు ఖాళీ అయ్యాయి. దీనికి తోడు కొన్ని పోస్టులను ఔట్‌సోర్సింగ్ విభాగంలో నియమిం చారు.ప్రభుత్వానికి కృతజ్ఞతలు.క్రీడల కోటాలో ఉద్యోగం సాధించిన అభ్యర్థుల జాబితా గత కొంత కాలంగా విడుదల కాకపోవడంతో ఈ అంశంపై న్యాయస్థానంలో కేసులు దాఖల య్యాయి. న్యాయస్థానం ఉత్తర్వుల మేరకు.పూర్తి చేసింది. పంచాయతీరాజ్ శాఖ సంచాలకురాలు సృజన ఎంపికైన 172 మంది అభ్యర్థుల తుది జాబితాను శనివారం విడుదల చేశారు. ఈ నియామక ప్రక్రియ పూర్తవడంపై.. రాష్ట్ర పంచాయతీ కార్యదర్శుల సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మధుసూదన్‌రెడ్డి, శ్రీనివాస్‌లు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలి పారు. క్రీడాకారులను ప్రోత్సహించడంలో క్రీడలకు దక్కుతున్న ప్రాధాన్యతను సూచిస్తోంది.

# కార్మికుల హక్కుల కాలరాస్తున్న బీజేపీ, కాంగ్రెస్ ప్రభుత్వాలు



**తాండూర్ :** దేశంలో నరేంద్ర మోదీ ప్రభుత్వం, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం కార్మికుల హక్కులను కాలరాస్తుందని సీఐటీయూ జిల్లా కార్యదర్శి దుంపల రంజిత్ కుమార్ అన్నారు. తాండూర్ మండలం కేంద్రంలోని హమాలీ కార్యాలయంలో సీఐటీయూ ఆధ్వర్యంలో నవంబర్ 15, 16న జరుగనున్న సీఐటీయూ 3వ జిల్లా మహాసభల కరపత్రాన్ని విడుదల చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెట్టుబడిదారులకు అనుగుణంగా వారికి లాభాలు చేకూర్చే విధంగా లేబర్ ఆవేదన వ్యక్తం చేశారు.లేబర్ కోడ్స్ రద్దుకు ఐక్య పోరాటాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. కార్మిక రంగ సమస్యల పరిష్కారానికి జిల్లా మహాసభలు జరుగుతున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ మాజీ జిల్లా అధ్యక్షులు సంకె రవి, సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి దాగం రాజారాం, గ్రామ పంచాయతీ, కార్మికులు మహమ్మద్ ఆకలి అలీ, బాబా అక్బర్ అలీ, రైస్ మిల్ అండ్ బజార్ హమాలి సంఘం నాయకులు కార్మికులు చింతపురి లక్ష్మణ్, తాండూర్ మల్లేష్, తొగరి శ్రీను, కొప్పుల స్వామి, కొమ్మ శంకర్, పుర్ర రాగులయ్య, బుద్ధార్థి శంకర్, ఐ శంకర్, కొండు రాగులు, రాజయ్య, పూదరి తిరుపతి, పుట్ట రమణ, కార్మికులు పాల్గొన్నారు.

# పోలీసులను అడ్డుపెట్టుకుని తిరుగుతున్న పిల్లివి



**హైదరాబాద్:** హైడ్రా అనేది ప్రభుత్వ ఏజెన్సీ కాదు , కేవలం రేవంత్ రెడ్డికి ప్రైవేట్ ఏజెన్సీలా పని చేస్తుందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత జగదీశ్ రెడ్డి అన్నారు. ఒక పక్కన మూసీ ఒడ్డున పెద్ద ఎత్తున నిర్మాణాలు జరుగుతున్నప్పటికీ హైడ్రా ఆ పక్కకు చూడట్లేదని తెలిపారు. కేవలం పేదవాళ్ల ఇళ్ల మీదనే హైడ్రా ప్రతాపం అంతా చూపిస్తుందని మండిపడ్డారు. హైదరాబాద్ గాజులరామారంలో హైడ్రా కూలగొట్టిన పేదల ఇండ్ల స్థలాన్ని, పార్టీ మారిన ఎమ్మెల్యే అరికపూడి గాంధీ కబ్జా చేసిన 11 ఎకరాల స్థలాన్ని జగదీశ్ రెడ్డి పరిశీలించారు.అనంతరం జగదీశ్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ.. బీఆర్ఎస్ హయాంలో హైదరాబాద్‌లో ఎక్కడ చూసినా కేసీఆర్ కట్టించిన డబుల్ బెడ్రూం ఇళ్లు కనిపించేవని అన్నారు. ఇప్పుడు మాత్రం రేవంత్ రెడ్డి హైడ్రాతో కూలగొట్టిన పేదల ఇండ్ల శిథిలాలు కనిపిస్తున్నాయని విమర్శించారు. ఎమ్మెల్యే అరికపూడి గాంధీ గాజులరామారంలో 11 ఎకరాలు కబ్జా చేస్తే.. అతని మీద ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదని మండిపడ్డారు. చర్యలు తీసుకోకపోగా.. పోలీసులతో ఆ ప్రాంతానికి సీఎం రేవంత్ రెడ్డి భద్రత కల్పిస్తున్నారని అన్నారు.రేవంత్ రెడ్డి నిన్న జూబ్లీహిల్స్‌లో మాట్లాడుతూ.. కాంగ్రెస్‌కు ఓటు వేయకపోతే పెన్షన్లు, ఫ్రీ బస్సు, రేషన్ ఉండదని పేదవాళ్లను భయపెడుతున్నాడని జగదీశ్ రెడ్డి మండిపడ్డారు. అవన్నీ ప్రభుత్వ పథకాలు అని.. వాటిని ఆపడానికి.. అవేమీ నీ అబ్బ సొత్తు కాదని సీఎం రేవంత్ రెడ్డిని హెచ్చరించారు. ప్రజల్లో ఇప్పటికే తిరుగుబాటు మొదలైందని అన్నారు. నిన్ను తరిమికొట్టే రోజులు చాలా దగ్గరలోనే ఉన్నాయని సీఎం రేవంత్ రెడ్డిని ఉద్దేశించి వ్యాఖ్యానించారు. నువ్వు నల్లమల పులివి కాదు.. పోలీసులను అడ్డుపెట్టుకుని తిరుగుతున్న పిల్లివి అని ఎద్దేవా చేశారు.

# మటన్, చికెన్ తిన్న తర్వాత వీటిని తీసుకుంటున్నారా? జాగ్రత్త!

చాలామంది ఎక్కువగా నాన్‌వెజ్ ను ఇష్టపడుతూ ఉంటారు. తరచూ మటన్, చికెన్ తింటూ ఉంటారు. చాలా మందికి ముక్క లేనిదే ముద్ద దిగదు. రకరకాల వంటకాలను చేసి నాన్ వెజ్ ను ఇష్టంగా తినేవారు మాంసాహారం తిన్న తర్వాత కొన్ని రకాల ఆహార పదార్థాలను తీసుకోవడం వల్ల అనేక అనారోగ్య సమస్యలు వచ్చే అవకాశం ఉంటుంది.



**మాంసాహారం తిన్నాక ఏ ఆహారాలను అసలు తీసుకోకూడదు?** మటన్, చికెన్ తిన్న తర్వాత ఎటువంటి ఆహారాలను అసలు తీసుకోకూడదు? తీసుకుంటే ఎటువంటి సమస్యలు వస్తాయి? అనేది ప్రస్తుతం మనం తెలుసుకుందాం. చికెన్ లేదా మటన్ తిన్న తర్వాత పొరపాటున కూడా తేనెను తీసుకోకూడదు. మటన్, చికెన్ శరీర ఉష్ణోగ్రతను పెంచుతుంది. ఇదే సమయంలో తేనె కూడా ఉష్ణోగ్రతను మరింత పెంచుతుంది. దీని కారణంగా చర్మ సమస్యలు, రక్తపోటు పెంగడం వంటి సమస్యలు వస్తాయి. అందువల్ల తేనెను అవాయిడ్ చేయండి.

**టీ తాగడం :** చాలామంది నాన్ వెజ్ ఆహారం తిన్న తర్వాత టీ తాగుతారు. మటన్ తిన్న వెంటనే టీ తాగడం ఆరోగ్యానికి చాలా హాని చేస్తుంది. టీలో టానిన్స్ అనే పదార్థం మాంసాహారంలోని ప్రోటీన్ లతో కలిసి జీవక్రియను అడ్డుకుంటుంది. దీంతో అజీర్ణం, గుండెల్లో మంట, ఎసిడిటీ వంటి సమస్యలు వస్తాయి. కనుక నాన్ వెజ్ ఆహారం తిన్న తర్వాత టీ కి దూరంగా ఉండాలి.

**పాలు తాగడం :** చాలామంది నాన్ వెజ్ తిన్న తర్వాత తెలియక పాలు తాగుతారు. అయితే నాన్ వెజ్ తిన్న తర్వాత పాలు తాగడం మంచిది కాదు. ఈ రెండు భిన్న లక్షణాలు జీర్ణక్రియలో ఇబ్బందులు కలిగించే అవకాశం ఉంటుంది. నాన్ వెజ్ తిన్న తర్వాత పాలు తాగడం వల్ల కొంతమంది గ్యాస్ట్రిక్ సమస్యలను ఎదుర్కొంటారు.

**నాన్ వెజ్ తిన్నాక ఆహారాల విషయంలో జాగ్రత్త :** అందుకే పొరపాటున కూడా నాన్వెజ్ తిన్న తర్వాత తీసుకునే ఆహార పదార్థాలు ఎంపిక విషయంలో నిర్లక్ష్యం వహించకూడదు ఒకవేళ నిర్లక్ష్యంగా ఏది పడితే అది తింటే ఏది పడితే అది తాగితే కచ్చితంగా అనారోగ్య సమస్యలను ఎదుర్కోవాల్సి వస్తుంది.

# ఏ బ్లడ్ గ్రూప్ వారికి బ్రెయిన్ స్ట్రోక్ వచ్చే ప్రమాదం ఎక్కువ?

బ్రెయిన్ స్ట్రోక్, దీనినే మెదడు పోటు అని కూడా అంటారు, ఇది మెదడుకు రక్తం సరఫరా చేసే నాళాలలో ఆటంకం ఏర్పడినప్పుడు సంభవిస్తుంది. ప్రపంచవ్యాప్తంగా మరణాలకు , వైకల్యాలకు ఇది ఒక ప్రధాన కారణం. బ్రెయిన్ స్ట్రోక్ రావడానికి అనేక కారణాలు ఉన్నాయి, అందులో అధిక రక్తపోటు, మధుమేహం, అధిక కొలెస్ట్రాల్, ధూమపానం, ఊబకాయం వంటివి ముఖ్యమైనవి. అయితే, ఇటీవల జరిగిన పరిశోధనల్లో, ఒక వ్యక్తి యొక్క బ్లడ్ గ్రూప్ కూడా బ్రెయిన్ స్ట్రోక్ వచ్చే ప్రమాదాన్ని ప్రభావితం చేస్తుందని కనుగొన్నారు.



**పరిశోధనలు ఏం చెబుతున్నాయి?:** అమెరికన్ అకాడమీ ఆఫ్ న్యూరాలజీ జర్నల్ అయిన 'న్యూరాలజీ'లో ప్రచురించబడిన ఒక అధ్యయనం ప్రకారం, A బ్లడ్ గ్రూప్ ఉన్నవారికి 60 సంవత్సరాల కంటే ముందే బ్రెయిన్ స్ట్రోక్ వచ్చే ప్రమాదం ఎక్కువగా ఉంటుందని తేలింది. ఈ అధ్యయనంలో, ప్రపంచవ్యాప్తంగా 17,000 మంది స్ట్రోక్ రోగులు , 6,00,000 మంది ఆరోగ్యకరమైన వ్యక్తుల డేటాను విశ్లేషించారు. ఈ విశ్లేషణలో, A' బ్లడ్ గ్రూప్ ఉన్నవారికి ఇతరులతో పోలిస్తే 16% ఎక్కువ ప్రమాదం ఉందని కనుగొన్నారు. అదే సమయంలో, O' బ్లడ్ గ్రూప్ ఉన్నవారికి స్ట్రోక్ వచ్చే ప్రమాదం తక్కువగా ఉందని గుర్తించారు.

**ఎందుకు ‘ఇూ బ్లడ్ గ్రూప్‌కు ఎక్కువ ప్రమాదం?:** »A' బ్లడ్ గ్రూప్ ఉన్నవారిలో రక్తం గడ్డకట్టే అవకాశం ఎక్కువగా ఉంటుందని పరిశోధకులు భావిస్తున్నారు. రక్తం గడ్డకట్టడం అనేది స్ట్రోక్‌కు దారితీసే ప్రధాన కారణాలలో ఒకటి. అయితే, దీనికి ఖచ్చితమైన కారణాలు ఇంకా పూర్తిగా అర్థం కాలేదు. మరిన్ని పరిశోధనలు జరగాల్సి ఉంది. అయితే ఇతర అంశాలు కూడా పరిగణలోకి తీసుకుంటే 60 సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్నవారిలో ఈ ప్రభావం ఎక్కువగా కనిపిస్తుంది. పురుషులతో పోలిస్తే మహిళల్లో ఈ ప్రభావం కొంచెం ఎక్కువగా ఉండవచ్చు. అధిక రక్తపోటు, మధుమేహం వం టి ఇతర ప్రమాద కారకాలు ఉన్నవారిలో బ్లడ్ గ్రూప్ ప్రభావం మరింత ఎక్కువగా ఉండే అవకాశం ఉంది. »A' బ్లడ్ గ్రూప్ ఉన్నవారికి బ్రెయిన్ స్ట్రోక్ వచ్చే ప్రమాదం కొంచెం ఎక్కు వగా ఉన్నప్పటికీ, ఇది ఒక చిన్న ప్రమాద కారకం మాత్రమే అని గుర్తుంచుకోవాలి. బ్లడ్ గ్రూప్ ఏమైనప్పటికీ, ఆరోగ్యకరమైన జీవనశై లిని పాటించడం, రక్తపోటు , కొలెస్ట్రాల్ స్థాయి లను నియంత్రణలో ఉంచుకోవడం, ధూమ పానం మానేయడం , క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం ద్వారా స్ట్రోక్ ప్రమాదాన్ని గణనీయంగా తగ్గించుకోవచ్చు.

# అధిక బరువు తగ్గాలని చూస్తున్నారా..?

## అయితే ఈ పండ్లను మీ డైట్‌లో చేర్చుకోండి..!

అధిక బరువును తగ్గించుకునేందుకు చాలా మంది అనేక రకాల ప్రయత్నాలు చేస్తుంటారు. సరైన సమయానికి ఆహారం తినడం, వ్యాయామం చేయడం, వేళకు నిద్రపోవడం, సరైన డైట్‌ను పాటించడం వంటివి చేస్తుంటారు. అయితే బరువును తగ్గించడంలో మనం తినే ఆహారం ఎంతో ముఖ్య పాత్ర పోషిస్తుంది. ముఖ్యంగా మనం తినే ఆహారంలో భాగంగా పలు రకాల పండ్లను తీసుకోవాల్సి ఉంటుంది. ఇవి పోషకాలను అందించడమే కాదు మన శరీరానికి శక్తి వచ్చేలా చేస్తాయి. అలాగే అధిక బరువును తగ్గిస్తాయి. మీరు గనక బరువు తగ్గించుకోవాలనుకునే ప్రణాళికలో ఉంటే కచ్చితంగా ఈ పండ్లను డైట్‌లో చేర్చుకోవాలని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. ఈ పండ్ల వల్ల బరువును త్వరగా తగ్గించుకునేందుకు వీలుంటుందని అంటున్నారు.



**యాపిల్, బెర్రీలు..**

యాపిల్ పండ్లు ప్రపంచ వ్యాప్తంగా చాలా మందికి ఫేవరెట్ పండ్లుగా ఉన్నాయి. ఈ పండ్లు మన ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. వీటిల్లో ఫైబర్, విటమిన్ సి, యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. ఈ పండ్లలో క్యాలరీలు చాలా తక్కువగా ఉంటాయి. వీటి గ్లైసీమిక్ ఇండెక్స్ కూడా చాలా తక్కువే. అందువల్ల యాపిల్ పండ్లను తింటే ఎక్కువ సేపు ఉన్నా ఆకలి వేయదు. కడుపు నిండిన భావన కలుగుతుంది. దీంతో ఆహారం తక్కువగా తింటారు. ఇది బరువు తగ్గేందుకు సహాయ పడుతుంది. బ్లూ బెర్రీలు, స్ట్రాబెర్రీలు, రాస్ప్ బెర్రీలను ఆహారంలో భాగం చేసుకుంటే బరువును త్వరగా తగ్గించుకోవచ్చు. ఈ పండ్లలో యాంటీ ఒబెసిటీ గుణాలు ఉంటాయి. అందువల్ల వీటిని తింటే శరీరంలోని కొవ్వు కరుగుతుంది. అధిక బరువు తగ్గుతారు. ఈ పండ్లలో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు, విటమిన్లు, మినరల్స్ బీపీ, కొలెస్ట్రాల్‌ను తగ్గిస్తాయి. శరీరంలోని కొవ్వు కరిగేలా చేస్తాయి.

**నారింజ, పుచ్చకాయలు..**

నారింజ పండ్లలో క్యాలరీలు తక్కువగా ఉంటాయి. ఫైబర్ అధికంగా ఉంటుంది. వీటిని రోజువారి ఆహారంలో భాగం చేసుకుంటే అధిక బరువును త్వరగా తగ్గించుకోవచ్చు. నారింజ పండ్లలో విటమిన్ సి అధికంగా ఉంటుందన్న సంగతి తెలిసిందే. ఇది మెటబాలిజం పెరిగేందుకు దోహదం చేస్తుంది. తరచూ నారింజ పండ్లను తింటుంటే జీర్ణక్రియ మెరుగు పడుతుంది. కడుపు ఉబ్బరం నుంచి ఉపశమనం లభిస్తుంది. అధిక బరువు తగ్గుతారు. పుచ్చకాయలు, ఖర్బూజాల్లో నీటి శాతం అధికంగా ఉంటుంది. క్యాలరీలు కూడా వీటిల్లో తక్కువగానే ఉంటాయి. కనుక బరువు తగ్గాలనుకునే వారికి ఈ పండ్లు ఎంతో మేలు చేస్తాయి. ఈ పండ్లను తినడం వల్ల ఎక్కువ సేపు ఉన్నా కడుపు నిండిన భావనతో ఉంటారు. దీంతో బరువు తగ్గడం సులభతరం అవుతుంది.

**దానిమ్మ, బొప్పాయి..**

దానిమ్మ పండ్లలో పొటాషియం, మెగ్నీషియం, విటమిన్ సి, జింక్ అధికంగా ఉంటాయి. ఇవి అధిక బరువు తగ్గేందుకు ఎంతో సహాయం చేస్తాయి. దానిమ్మ పండ్లలో ఆంథో సయనిన్స్, టానిన్స్ అధికంగా ఉంటాయి. ఇవి బరువు తగ్గేందుకు ఉపయోగపడతాయి. దానిమ్మ పండ్లను రోజూ తింటుంటే బరువును తేలిగ్గా తగ్గించుకోవచ్చు. అధిక బరువు తగ్గేందుకు బొప్పాయి పండు కూడా మేలు చేస్తుంది. అధ్యయనాలు చెబుతున్న ప్రకారం బొప్పాయి పండ్లలో ఉండే పపైన్ అనే ఎంజైమ్ శరీర మెటబాలిజంను పెంచుతుంది. దీంతో మనం తిన్న ఆహారం సులభంగా జీర్ణమవుతుంది. ఫలితంగా శరీరంలో కొవ్వు పేరుకుపోకుండా చూసుకోవచ్చు. ఇది బరువు తగ్గేందుకు సహాయం చేస్తుంది. ఇలా పలు రకాల పండ్లను రోజువారి ఆహారంలో భాగం చేసుకుంటే దీంతో అధిక బరువును సులభంగా తగ్గించుకోవచ్చు.

# మీకు గుల్కంద్ గురించి తెలుసా..?దీన్ని రోజూ తింటే.. ఎన్నో లాభాలు..!

మనకు ఆరోగ్యాన్ని అందించే ఆహారాలు మన చుట్టూనే ఎన్నో ఉన్నాయి. కానీ అలాంటి ఆహారాల గురించి చాలా మందికి తెలియదు. వాటి గురించి మనం తెలుసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. అలాంటి ఆహారాల్లో గుల్కంద్ కూడా ఒకటి.ఎ మనకు ఆరోగ్యాన్ని అందించే ఆహారాలు మన చుట్టూనే ఎన్నో ఉన్నాయి. కానీ అలాంటి ఆహారాల గురించి చాలా మందికి తెలియదు. వాటి గురించి మనం తెలుసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. అలాంటి ఆహారాల్లో గుల్కంద్ కూడా ఒకటి. చాలా మందికి దీని గురించి తెలియదు. కానీ స్వీట్ పాన్ తినేవారికి మాత్రం తెలుస్తుంది. ఎందుకంటే స్వీట్ పాన్‌లో గుల్కంద్‌ను కూడా వేస్తారు. ఇది ఎంతో తియ్యగా, అద్భుతమైన రుచిని కలిగి ఉంటుంది. వాస్తవానికి మనకు గుల్కంద్ నేరుగా తినేందుకు కూడా లభిస్తుంది. కానీ దీని గురించి చాలా మందికి తెలియకపోవడం వల్ల దీన్ని ఎవరూ తినడం లేదు. ఇది చాలా అద్భుతమైన ఆహారమని పోషకాహార నిపుణులు చెబుతున్నారు.

**వేడి తగ్గుతుంది..**

గులాబీ పువ్వుల రెక్కలతో గుల్కంద్‌ను తయారు చేస్తారు. దీనికి శరీరాన్ని చల్లబరిచే గుణం ఉంటుంది. కనుక దీన్ని వేసవిలో ఎక్కువగా తింటుంటారు. ఇక చాలా చోట్ల లస్సీ, ఫాలూదా వంటి పానీయాల తయారీలోనూ కొందరు గుల్కంద్‌ను వాడుతుంటారు. ఈ క్రమంలోనే గుల్కంద్‌ను తింటుంటే అనేక ఆరోగ్య ప్రయోజనాలు పొందవచ్చని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. గుల్కంద్‌ను కేవలం ఒక టీస్పూన్ మోతాదులోనే తినాల్సి ఉంటుంది. దీనికి శరీరాన్ని చల్లబరిచే గుణం ఉంటుంది. కనుక ఎండలో తిరిగి వచ్చిన వారు వేడి చేయకూడదు అనుకుంటే ఒక టీస్పూన్ గుల్కంద్‌ను తినాలి. వేసవి తాపం నుంచి తట్టుకునేందుకు,వేడిని తగ్గించుకునేందుకు కూడా దీన్ని తినవచ్చు. ఇది ఎంతో రుచిగా ఉంటుంది.

**జీర్ణ వ్యవస్థకు..**

గుల్కంద్ లో అనేక యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి. ఇవి ఆక్సీకరణ ఒత్తిడిని తగ్గిస్తాయి. ఫ్రీ ర్యాడికల్స్ వల్ల కణాలకు జరిగే నష్టాన్ని నివారిస్తాయి. గుల్కంద్‌ను తింటే చర్మం ఆరోగ్యంగా ఉంటుంది. రోగ నిరోధక వ్యవస్థ పటిష్టంగా మారుతుంది. రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. వ్యాధులు, ఇన్ఫెక్షన్లకు వ్యతిరేకంగా శరీరం పోరాడుతుంది. మన జీర్ణ వ్యవస్థకు గుల్కంద్ ఎంతో మేలు చేస్తుంది. ఇది ప్రోబయోటిక్ ఆహారాల జాబితా కిందకు వస్తుంది. అందువల్ల దీన్ని తింటే జీర్ణక్రియ మెరుగు పడడంతోపాటు జీర్ణ వ్యవస్థలో మంచి బ్యాక్టీరియా పెరుగుతుంది. దీంతో అసిడిటీ, కడుపు ఉబ్బరం, మలబద్దకం నుంచి ఉపశమనం పొందవచ్చు. జీర్ణాశయం, పేగులు ఆరోగ్యంగా ఉంటాయి.

# దంతాలు పసుపు రంగులోకి మారాయా?

## ఇలా చేస్తే ముత్యాల్లా మెరిసిపోవడం పక్కా!



మన దంతాలు ప్రకృతి సమయంలో తెల్లగా ఉండేలా రూపొందబడ్డాయి. అయితే, క్రమంగా ఆహారపు అలవాట్లు, జీవనశైలి, మరియు కొన్ని ఆరోగ్య సమస్యల వల్ల పసుపు లేదా బూడిద రంగు మరకలు ఏర్పడతాయి. ముఖ్యంగా, కాఫీ, టీ, పొగ త్రాగడం, మరియు ఖనిజలవణాల అధిక ప్రమాణం గల నీటిని సేవించడం వల్ల ఈ సమస్య ఎక్కువగా కనిపిస్తుంది. ముత్యాల్లా మెరిసే తెల్లటి దంతాలు.. క్రమేనా పసుపు రంగులోకి మారడం ఆందోళన కలిగిస్తుంది. ఇతరులతో మాట్లాడేటప్పుడు ఇబ్బందికరంగా ఉంటుంది. అయితే, ఇంట్లోనే కొంత శ్రద్ధ వహించడం ద్వారా మన దంతాలను తిరిగి తెల్లబడేలా చేసుకోవచ్చు.

**1. బేకింగ్ సోడా -** నిమ్మరసం బేకింగ్ సోడా (Baking Soda ) ఒక సహజమైన శుభ్రపరిచే పదార్థం. ఇది దంతాలపై ఏర్పడిన మరకలను తొలగించడంలో సహాయపడుతుంది. కొద్దిగా బేకింగ్ సోడాలో కొన్ని చుక్కల నిమ్మరసం కలిపి పేస్ట్ తయారు చేసుకోండి. దాన్ని బ్రష్ సహాయంతో దంతాలకు అప్లై చేసి 1–2 నిమిషాల పాటు మర్దన చేయండి. ఆపై గోరువెచ్చని నీటితో కళ్లుక్కోండి. వారానికి 2 సార్లు మాత్రమే ఈ పద్ధతిని పాటించాలి, ఎందుకంటే ఎక్కువగా చేస్తే దంతాల ఎమల్షన్ నష్టం చెందే ప్రమాదం ఉంది.


**2. కొబ్బరి నూనెతో కూలింగ్ (Oil Pulling) :** కొబ్బరి నూనె దంతాలను శుభ్రపరచడంతో పాటు బ్యాక్టీరియాను తొలగించడంలో చాలా ప్రభావవంతంగా ఉంటుంది. ఒక టీస్పూన్ కొబ్బరి నూనెను నోటిలో తీసుకుని 10–15 నిమిషాల పాటు తిప్పాలి. ఆ తర్వాత ఉమ్మి వేసి, గోరువెచ్చని నీటితో నోటిని శుభ్రం చేసుకోవాలి. ఇది ప్రతిరోజూ ఉదయం ఖాళీ కడుపుతో చేస్తే మంచి ఫలితాలు కనిపిస్తాయి.

**3. ఆపిల్ సిడర్ వెనిగర్ :** ఆపిల్ సిడర్ వెనిగర్ (Apple Cider Vinegar) లో సహజమైన యాసిడ్‌లు ఉండటంతో, ఇది దంతాలపై ఉన్న మరకలను క్రమంగా తొలగించడంలో సహాయపడుతుంది. ఒక గ్లాసు నీటిలో 1 స్పూన్ ఆపిల్ సిడర్ వెనిగర్ కలిపి, దాంతో గార్గిల్ చేయాలి. వారానికి 2–3 సార్లు మాత్రమే ఉపయోగించాలి, ఎందుకంటే ఎక్కువగా చేస్తే దంతాల పల్లాలను ప్రభావితం చేయవచ్చు. ఆహారం తిన్న వెంటనే, ముఖ్యంగా టీ లేదా కాఫీ తీసుకున్న తర్వాత గోరువెచ్చని నీటితో పుక్కిలించడం వల్ల మరకలు ఏర్పడే అవకాశం తగ్గుతుంది

**4. స్ట్రాబెర్రీ - బేకింగ్ సోడా మిశ్రమం :** స్ట్రాబెర్రీలోని మాలిక్ యాసిడ్ (Malic Acid) దంతాలపై ఏర్పడిన మరకలను తొలగించడంలో సహాయపడుతుంది. రెండు స్ట్రాబెర్రీలను మెత్తగా మెదపి, అందులో అర టీస్పూన్ బేకింగ్ సోడా కలిపి పేస్ట్ తయారు చేయాలి. ఈ మిశ్రమాన్ని బ్రష్‌తో దంతాలకు అప్లై చేసి, 2–3 నిమిషాలు మర్దన చేయాలి. వారానికి ఒకసారి మాత్రమే ఈ విధానాన్ని ఉపయోగించాలి.

**5. తేనె - కర్పూరం :** తేనెకు సహజమైన యాంటీబాక్టీరియల్ గుణాలు ఉన్నాయి, ఇది దంతాలను ఆరోగ్యంగా ఉండేలా చేయడంలో సహాయపడుతుంది. తేనెలో చిటికెడు కర్పూరం కలిపి దంతాలకు అప్లై చేసి 2 నిమిషాల తర్వాత కడుక్కోవాలి. ఇది దంతాలపై ఏర్పడే బ్యాక్టీరియాను తగ్గించడంలో సహాయపడుతుంది. అంతే కాకుండా ఉదయం లేవగానే మరియు రాత్రి పడుకునే ముందు తప్పనిసరిగా బ్రష్ చేయాలి. ఫ్లోరైడ్ ఉన్న మంచి టూత్‌పేస్ట్ ఉపయోగించాలి. బ్రష్ చేయడం తర్వాత మౌత్ వాష్ ఉపయోగించడం మరింత మంచిది. దంతాలపై పసుపు మరకలు తొలగించడానికి ఇంట్లోనే కొన్ని సులభమైన, సహజమైన మార్గాలు అనుసరించడం ద్వారా మంచి ఫలితాలు పొందవచ్చు. అయితే, దీర్ఘకాలిక మరకలు, లేదా తీవ్రమైన సమస్యలు ఉంటే, నిపుణులైన డెంటిస్ట్‌ను సంప్రదించడం మంచిది.

# వెల్లుల్లి పొట్టును పడేయకండి.. దాంతో కలిగే లాభాలు తెలిస్తే ఇకపై పడేయరు..!



వెల్లుల్లిని మనం తరచూ అనేక వంటకాల్లో ఉపయోగిస్తుంటాం. దీని వల్ల వంటలకు చక్కని రుచి, వాసన వస్తాయి. వెల్లుల్లిని తింటే నోరంతా దుర్వాసన వస్తుందనే కారణంతో కొందరు దీన్ని దూరం పెడతారు.వెల్లుల్లిని మనం తరచూ అనేక వంటకాల్లో ఉపయోగిస్తుంటాం. దీని వల్ల వంటలకు చక్కని రుచి, వాసన వస్తాయి. వెల్లుల్లిని తింటే నోరంతా దుర్వాసన వస్తుందనే కారణంతో కొందరు దీన్ని దూరం పెడతారు. కానీ వెల్లుల్లి మనకు అందించే ఆరోగ్య ప్రయోజనాలు బోలెడు. వెల్లుల్లిని రోజూ పచ్చిగా తింటే మనకు అనేక ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయని ఆయుర్వేదం చెబుతోంది. వెల్లుల్లిని తినడం వల్ల షుగర్, కొలెస్ట్రాల్ లెవల్స్ అదుపులో ఉంటాయి. బీపీ తగ్గుతుంది. గుండె ఆరోగ్యంగా ఉంటుంది. ఇంకా ఎన్నో లాభాలు ఉంటాయి. అయితే కేవలం వెల్లుల్లి మాత్రమే కాదు, దాని పొట్టు కూడా మనకు ఎంతో మేలు చేస్తుంది. దీంతో పలు అనారోగ్య సమస్యల నుంచి బయట పడవచ్చు. వెల్లుల్లి పొట్టు మనకు ఏవిధంగా ఉపయోగపడుతుందో ఇప్పుడు తెలుసుకుందాం.

**చర్మ సంరక్షణకు..**

చర్మ సమస్యలతో బాధపడుతున్న వారికి వెల్లుల్లి పొట్టు చక్కని ఔషధంలా పనిచేస్తుంది. వెల్లుల్లి పొట్టును నీళ్లతో కలిపి పేస్ట్‌లా చేసి దాన్ని రాస్తుంటే చర్మంపై ఉండే వాపులు, దురదలు తగ్గుతాయి. అలాగే గాయాలు, పుండ్లు కూడా త్వరగా మానుతాయి. వెల్లుల్లి పొట్టులో యాంటీ ఇన్ఫ్లమేటరీ, యాంటీ ఫంగల్ గుణాలు ఉంటాయి. ఇవి చర్మాన్ని సంరక్షిస్తాయి. చర్మ సమస్యలు తగ్గేలా చేస్తాయి. వెల్లుల్లి పొట్టును నేరుగా తినాల్సిన పనిలేదు .ఈ పొట్టును మీరు వండే సూప్‌లు లేదా కూరల్లో వేస్తే చాలు, వాటి ల్లో ఉండే సారం కూరల్లోకి దిగుతుంది. సూప్‌ల తయారీలో కూడా వెల్లుల్లి పొట్టును వేయవచ్చు. దీని వల్ల ఆ పొట్టులో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు సూప్‌లో కలుస్తాయి. దీంతో వెల్లుల్లి పొట్టులో ఉండే పోషకాలు మన శరీరానికి అందుతాయి.

**హార్ట్ ఎటాక్ రాదు..**

వెల్లుల్లి పొట్టును నీటిలో వేసి మరిగించి దాంతో డికాషన్ తయారు చేయవచ్చు. ఈ డికాషన్‌ను రాత్రి నిద్రకు ముందు తాగాలి. దీంతో మైండ్ రిలాక్స్ అవుతుంది. మానసిక ప్రశాంతత లభించి నిద్ర చక్కగా పడుతుంది. పడుకున్న వెంటనే గాఢ నిద్రలోకి జారుకుంటారు. వెల్లుల్లి పొట్టులో విటమిన్లు ఎ, సి, ఇ అధికంగా ఉంటాయి. అలాగే ఈ పొట్టులో ఫ్లేవనాయిడ్స్, క్వర్సెటిన్ అనే సమ్మేళనాలు కూడా అధికంగానే ఉంటాయి. ఇవి కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గిస్తాయి. దీంతో రక్త నాళాలలో ఉండే అడ్డంకులు తొలగిపోతాయి. ఫలితంగా హార్ట్‌ఎటాక్ రాకుండా చూసుకోవచ్చు. రాత్రి పూట చాలా మందికి నిద్రలో ఉండగా కాలి పిక్కలు, కండరాలు పట్టుకుపోతుంటాయి. ఈ సమస్య నుంచి బయట పడేందుకు వెల్లుల్లి పొట్టు ఎంతగానో పనిచేస్తుంది. వెల్లుల్లి పొట్టు వేసి మరిగించిన నీళ్లను రాత్రి నిద్రకు ముందు తాగుతుండాలి. దీంతో ఈ సమస్య నుంచి విముక్తి పొందవచ్చు.

**ఇమ్యూనిటీ పవర్‌కు..**

గుండె ఆరోగ్యానికి కూడా వెల్లుల్లి పొట్టు ఎంతో మేలు చేస్తుంది. వెల్లుల్లి పొట్టులో యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. ఇవి బీపీని క్రమబద్ధీకరిస్తాయి. దీంతో రక్త సరఫరా నియంత్రణలో ఉంటుంది. గుండె జబ్బులు రాకుండా రక్షించుకోవచ్చు. వెల్లుల్లి పొట్టులో సల్ఫర్ సమ్మేళనాలు అధికంగా ఉంటాయి. ఇవి రోగ నిరోధక వ్యవస్థను పటిష్టం చేస్తాయి. దీని వల్ల ఇమ్యూనిటీ పెరుగుతుంది. శరీరం రోగాలు, ఇన్ఫెక్షన్లకు వ్యతిరేకంగా పోరాటం చేస్తుంది. సీజనల్ వ్యాధుల నుంచి ఉపశమనం లభిస్తుంది. వెల్లుల్లి పొట్టును నేరుగా తినలేని వారు దాన్ని పొడిగా చేసి అన్నంలో మొదటి ముద్దలోనూ కలిపి తినవచ్చు. ఇలా వెల్లుల్లి పొట్టును తీసుకుంటుంటే అనేక ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు.

# ధనియాల నీటితో బరువుకు చెక్... ఆరోగ్య అద్భుతాలు ఎన్నో!

మన ఆరోగ్యానికి దోహదం చేసే ఎన్నో దినుసులు మన ఇంట్లోనే ఉంటాయి. అయితే వాటిని ఎలా ఉపయోగించాలి? అనేది ప్రతి ఒక్కరు తెలుసుకొని ఉంటే మన ఇంట్లో ఉండే దినుసులతోనే మన ఆరోగ్యాన్ని మనం పొందవచ్చు. వంటింట్లో ఉండే అనేక దినుసులు జీలకర్ర, ధనియాలు, మెంతులు ఇలా ప్రతి ఒక్కటి మనకు విశేషమైన ఆరోగ్యాన్ని ఇస్తాయని చెప్పడంలో ఎటువంటి సందేహం లేదు.



**ధనియాల నీటితో ఆరోగ్యం :** ప్రస్తుతం మనం ఈరోజు ధనియాలు మనకు ఆరోగ్యానికి ఏ విధంగా దోహదం చేస్తాయి? ధనియాల నీళ్లతో మనం ఏ విధంగా ఆరోగ్యంగా ఉండవచ్చు ? అనేది తెలుసుకుందాం. రాత్రంతా ధనియాల గింజలను నానబెట్టి ఉదయాన్నే ఆ నీటిని తాగితే బోలెడన్ని ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయి. ధనియాల నీటిలో విటమిన్ ఏ, విటమిన్ ఈ, విటమిన్ సి విటమిన్ కే పుష్కలంగా ఉంటాయి.

**ఆరోగ్య సమస్యలతో పాటు చర్మ సమస్యలకు పరిష్కారం :** ధనియాల నీటిని తాగడం వల్ల అనేక ఆరోగ్య సమస్యలతో పాటు చర్మసమస్యలు కూడా తగ్గుతాయి. చర్మం ఆరోగ్యంగా కాంతివంతంగా మారుతుంది మన రోగ నిరోధక వ్యవస్థ బలపడుతుంది. వైరల్ ఇన్ఫెక్షన్ల బారి నుండి ధనియాల నీరు మనలను కాపాడుతుంది. ధనియాల నీరు ఆరోగ్యానికి ఎంతో మంచిది. ఇది మన జీర్ణ క్రియను మెరుగుపరుస్తుంది.ప్రతిరోజు ఉదయం ఖాళీ కడుపుతో ధనియాల నీటిని తాగడం వల్ల అద్భుతమైన ఆరోగ్య ప్రయోజనాలు తప్పక వస్తాయి.

**ధనియాల నీటితో డయాబెటిస్ కి చెక్ :** శరీరంలో చెడు కొలెస్ట్రాల్ ను ధనియాల నీరు తగ్గిస్తుంది. ముఖ్యంగా ధనియాల నీరు మన మెటబాలిజంను మెరుగుపరుస్తుంది.ఊబకాయంతో బాధపడే వారిలో బరువు తగ్గడానికి దోహదం చేస్తుంది. డయాబెటిస్ తో బాధపడేవారు ప్రతిరోజూ ధనియాల నీరు తాగితే డయాబెటిస్ నుంచి రక్షణ కలుగుతుంది. ధనియాల నీటితో జుట్టు బలోపేతం అవుతుంది. చర్మ ఆరోగ్యాన్ని ధనియాల నీరు మెరుగు పరుస్తుంది.

**హైబీపీకి, థైరాయిడ్ కి బెస్ట్ :** నరాలలో పేరుకుపోయిన కొవ్వు అడ్డంకులను తొలగించడంతో పాటు, అధిక రక్తపోటు సమస్యను తగ్గించడానికి ధనియాల నీరు ఉపయోగపడుతుంది. ఇన్ని ఆరోగ్య ప్రయోజనాలను కలిగి ఉన్న ధనియాల నీటిని ప్రతిరోజు ఉదయం క్రమం తప్పకుండా తీసుకుంటే థైరాయిడ్ సమస్యకు కూడా పరిష్కారం లభిస్తుంది. ఎవరైతే క్రమం తప్పకుండా దీనిని చేస్తారో తప్పక ఫలితం ఉంటుంది.

సోమవారం,
నవంబర్ 03, 2025

నిజాలు నిగ్గు తేల్చే
చర్చ
తెలుగు దిన పత్రిక



# 'టీ' ఎన్ని రకాలు? దీని తయారీ ఎలా?



భోజనం చేయకపోయినా ఫర్వాలేదు కానీ ఓ కప్పు టీ తాగందే పూట గడవని ప్రియులు ఎంతో మంది ఉన్నారు. నిత్య జీవితంలో భాగంగా మారిన టీలో ఎన్నో రకాలున్నాయి. వాటి గురించి తెలుసుకుందాం.టీ పొడిలో కొన్ని పలుకుల్లా, కొన్ని మెత్తటి పొడిలా, మరి కొన్ని ఆకుల్లా ఉండడం గమనించే ఉంటారు. మనం వినియోగించే టీపొడి, తేయాకు కెమెల్లియా సైనెసిస్ అనే మొక్క నుంచి వస్తున్నాయి. ఈ మొక్క ఆకులను ప్రాసెస్ చేసి, తుదిగా బ్లెండ్ చేసే విధానాన్ని బట్టి టీలో పలు రకాలు ఏర్పడతాయి. టీ ప్రాసెస్ సుమారు ఏడు రకాలుగా ఉంటుంది. ఇందులో కీలకమైనది ఆక్సిడేషన్. టీ వెరైటీని బట్టి వేర్వేరు స్థాయుల్లో ఆక్సిడేషన్ చేయడం జరుగుతుంది. ఆ తర్వాత ఎండబెడతారు. ఆకుల్లో తేమ లేకుండా ప్రాసెస్ చేస్తారు. లేదంటే టీ ఆకులపై ఫంగస్ వృద్ధి చెందుతుంది. ప్రతీ టీ రకానికి భిన్నమైన రుచి, పరిమళం వుంటాయి.

**తేయాకు ప్రాసెస్**

**తెంపడం:** అటొక ఆకు, ఇటొక ఆకు మధ్యలో మొగ్గ ఉన్న భాగాల ను (కొమ్మ చివర్లో) తెంపుతారు. ఏటా వసం త కాలం, వేసవి కాలం ప్రారంభంలో రెండు సార్లు ఇలా టీ ఆకులను సేకరిస్తుంటారు. టీ నాణ్యంగా ఉండాలంటే చేతులతోనే తెంపాల్సి ఉంటుంది. మెషిన్ తో చాలా తక్కువ సమయంలోనే ఎక్కువ పంటను కోసేయడానికి అవకాశం ఉన్నప్పటికీ దీనివల్ల నాణ్యత తగ్గే అవకాశం ఉంది.

**ఆరబోయడం:** టీ ఆకులను తెంపిన తర్వాత అందులో తేమ శాతాన్ని తగ్గించాల్సి ఉంటుంది. అలాగే, రుచిని పెంచాల్సి ఉంటుంది. ఇందు కోసం వాటిని ఆరబెడతారు. ఆరుబయట, షెడ్ల లోనూ ఈ పనిచేస్తారు. ఈ ప్రక్రియలో ఆకుల్లో తేమను 30 శాతానికి తగ్గిస్తారు. దీనివల్ల ఆకుల బరువు పావు శాతం తగ్గిపోతుంది.

**ఆక్సిడేషన్:** టీ ఆకులను ఆక్సిడేషన్ చేయడం కీలకమైన ప్రక్రియ. ఉష్ణోగ్రత సమంగా ఉండే గదిలో వాటిని ఉంచడం వల్ల నల్లగా మారతాయి. దీనివల్ల ఆకుల్లోపల ఉండే క్లోరోఫిల్ విచ్ఛిన్నం అవుతుంది. దీన్ని ఫెర్మెంటేషన్ అని కూడా చెబుతారు. క్వాలిటీ ఏ స్థాయిలో ఉండాలన్నది దీనిపైనే ఆధారపడి ఉంటుంది. ఉదాహరణకు 'ఊలాంగ్ టీ'లో ఆక్సిడేషన్ 5-40 డిగ్రీల స్థాయిలో ఉంటుంది. డార్కర్ ఊలాంగ్ టీలో 60-70 శాతం, బ్లాక్ టీలో 100 శాతంగా ఉంటుంది. రుచి, పరిమళానికి ఆక్సిడేషన్ కీలకం. టీ ఆకులను మోస్తరుగా వేడి చేయడం ద్వారానూ ఈ ప్రక్రియ పూర్తి చేయవచ్చు.

**రోలింగ్:** టీ ఆకుల ను ఒక అంచు నుం చి మడుస్తారు. చేత్తో లేదా రోలింగ్ మెషి న్ల ద్వారా ఈ ప్రక్రియ ను నిర్వహిస్తారు.

**ఎండబెట్టడం:** తేమ ఉంటే ఫంగస్ వస్తుంది. అందుకే టీ పొడి తయారీ దశలోనే దానిలోని తేమను తొలగిస్తారు. ఎండబెట్టడం వల్ల తేయాకులో తేమ 1 శాతానికంటే తక్కువకు పడిపోతుంది.దీంతో తేయాకు ఎక్కువ కాలం పాటు నిల్వ ఉంటుంది. తక్కువ వేడిపై వాటిని వేయించడం ద్వారానూ తేమను తీసేస్తారు. ఇది చాలా కీలకమైన ప్రక్రియ.కొంచెం అటూఇటు అయితే తేయాకు నాణ్యత దెబ్బతింటుంది.చేదువస్తుంది.

**ఈ విషయం తెలుసా?**

కొన్ని రకాల తేయాకును చైనాలో ఏళ్ల తరబడి నిల్వ ఉంచుతారు.పాత వైన్ కు డిమాండ్ ఉన్నట్టే పాత తేయాకుకు కూడా డిమాండ్ ఉంది.

**ఎన్ని రకాలు**

**వైట్ టీ:** ఇది ప్రాసెస్ చేయని తేయాకు. లేత టీ బడ్స్ (కొమ్మ చివర్లో ఉండే భాగం) నుంచి తయారు చేస్తారు. ఇతర రకాలతో పోలిస్తే ధర అధికం. కాకపోతే చైనా తయారీకి, ఇతర దేశాల తయారీకి మధ్య వైవిధ్యం ఉంది.

**గ్రీన్ టీ:** చాలా తక్కువ స్థాయిలో ఆక్సిడేషన్ చేస్తారు.జపాన్‌లో వేడి నీటి ఆవిరిలో తేయాకులను ఉంచుతారు. చైనాలో వేడి పెనంపై వేడి చేయడం ద్వారా ఆక్సిడేషన్ చేస్తారు. ఆ తర్వాత ఆకులను మడత పెడతారు. చివరగా ఎండబెడతారు. గ్రీన్ టీ అన్నది ప్రపంచ వ్యాప్తంగా చాలా పాప్యులర్. యాంటీ ఆక్సిడెంట్లు సమృద్ధిగా ఉండే దీన్ని ఆరోగ్యప్రదాయినిగా భావిస్తుంటారు. తేయాకులకు కొన్ని పరిమళాలు జోడించి తయారు చేస్తారు. ఒరిజినల్ గ్రీన్ టీ అనేది పరిశుభ్రంగా, రుచికరంగా ఉంటుంది.

**ఎల్లో టీ:** గ్రీన్ టీ తరహాలోనే ఎల్లోటీ ప్రాసెసింగ్ జరుగుతుంది. దీని తయారీకి ఎక్కువ సమయం పడుతుంది. సహజ సిద్ధంగా ఆక్సీకరణం చెందేలా చేస్తారు. కావాల్సిన రుచి, ఫ్లావర్ వచ్చే వరకు ఈ ప్రక్రియను తిరిగి కొనసాగిస్తుంటారు. ఇందులో కెఫైన్ తక్కువ. ఇంకా ఊలాంగ్ టీ, బ్లాక్ టీ రకాలు కూడా ఉన్నాయి. ఆయుర్వేద మూలికలను తేయాకుకు కలపడం ద్వారా హెర్బల్ టీ, మసాలా టీ వంటివీ ఉన్నాయి. మూలికలను వేడి నీటి ఆవిరిలో ఉంచడం ద్వారా ఆ సుగుణాలు తేయాకుకు అంటుకునేలా చేసే ప్రక్రియ కూడా ఉంది. అసలు తేయాకు లేకుండా తయారుచేసే హెర్బల్ టీ రకాలు రూబాస్, మేట్ టీ కూడా ఉన్నాయి. రూబాస్ టీ దక్షిణాఫ్రికాలో రెడ్ బుష్ అనే మొక్క నుంచి తయారవుతుంది. దీన్ని రెడ్ టీ అని కూడా అంటారు. వేడిగానూ లేదా ఐస్‌గానూ దీన్ని తీసుకుంటుంటారు.అర్జెంటీనా లోని వైల్డ్ ష్రబ్ అనే మొక్క నుంచి మేట్ టీ తయారు చేస్తారు. ఇది కాఫీ మాదిరిగా ఉంటుంది.

**నాణ్యత :**

మన దేశంలో టీ నాణ్యతను 'టీ బోర్డ్ ఆఫ్ ఇండియా' పర్యవేక్షిస్తుంటుంది. రుచి, పరిమళం, రంగు, ఆకు రూపం తదితర అంశాల ఆధారంగా ఇది జరుగుతుంది. పైగా టీ నాణ్యత పరంగా ఒక తోటలో పెరిగే ఆకుకు మరో తోటలో పెరిగే ఆకుకు మధ్య తేడా ఉంటుంది. ఇక పర్యావరణం (ఉష్ణోగ్రత, తేమ, సూర్యరశ్మి, వర్షపాతం), భూసారం, వృక్ష జాతి, ప్రాసెసింగ్ ను బట్టి కూడా నాణ్యత మారిపోతుంది. ఎరువులు, టీ ఆకులను సేకరించడం కూడా కీలకమే.

**ఏ మూడ్ లో ఏ టీ?**

బ్లాక్ టీలోని స్ట్రాంగ్ ఫ్లావర్ మానసికంగా శక్తినిచ్చేలా చేస్తుంది. తాజాదనం కోరుకునే వారికి వైట్ టీ మంచిది. యాంటీ ఆక్సిడెంట్లు ఎక్కువ. ఫ్లావర్ లైట్ గా ఉంటుంది. ఒత్తిడి నుంచి రిలీఫ్ కావాలంటే గ్రీన్ టీ చక్కని ఆప్షన్. బాగా దాహంతో ఉంటే ఊలాంగ్ లేదా బార్లీ టీ తాగాలి మన దేశంలో టీ పండించే ప్రాంతాలు డార్జిలింగ్, అస్సాం, దూర్స్, తెరాయ్, కంగ్రా, నీల్ గిరి, అన్నామలై, వేనాడ్, కర్ణాటక, మున్నార్, ట్రావెన్ కోర్.

**డార్జిలింగ్ టీ**

అంతర్జాతీయ మార్కెట్లో డార్జిలింగ్ టీకి మంచి ప్రాచుర్యం ఉంది. కారణం ఇక్కడి తేయాకు ముస్కాటెల్ ఫ్లావర్ కలిగి ఉండడమే. అంతే కాదు, ఇక్కడ పండే వెరైటీ ప్రపంచంలో మరెక్కడా సాగవడం లేదు.అందుకే ధర కూడాఎక్కువే.

**అస్సాం టీ**

అసోంలోని ఉత్తర బ్రహ్మపుత్ర వ్యాలీ, కాబ్రి, కచ్చర్ హిల్స్, బరాక్ వ్యాలీ వ్యాప్తంగా టీ తోటలున్నాయి.ఒకేచోట అత్యధిక విస్తీర్ణంలో తేయాకు సాగవుతున్న ప్రాంతం ప్రపంచంలో ఇదే.

**దూర్స్, తెరాయ్**

1862లో పశ్చిమబెంగాల్ రాష్ట్రం తెరాయ్ ప్రాంతంలోని చంప్టాలో టీ సాగును బ్రిటిషర్లు ప్రారంభించారు. దూర్స్ రీజియన్ లోని గజెల్ దుబిలో తొలిసారిగా టీ తోటలు మొదలయ్యాయి. ఏటా ఇక్కడ 22.6 కోట్ల కిలోల టీ ఉత్పత్తి అవుతోంది. మన దేశ టీ ఉత్పత్తిలో 25 శాతం ఇక్కడి నుంచే వస్తోంది.

**కంగ్రా టీ**

హిమాచల్ ప్రదేశ్ రాష్ట్రంలోని కంగ్రా జిల్లాలో 1829లో టీ తోటలు మొదలయ్యాయి. చైనా నుంచి టీ రకాలను ఇక్కడికి తీసుకొచ్చి సాగు చేశారు.కంగ్రా వ్యాలీ అంతటా టీతోటలు సేంద్రీయ పద్ధతుల్లో సాగవుతుంటాయి.గ్రీన్ టీ, బ్లాక్‌టీకి ఈ ప్రాంతం అంతర్జాతీయంగాప్రసిద్ధి.

**నీల్ గిరి టీ**

తమిళనాడు, కర్ణాటక, కేరళ రాష్ట్రాల్లో విస్తరించి ఉన్న నీలగిరి పర్వత ప్రాంతాలు తేయాకు తోటలకు ప్రసిద్ధి. 1853లో కెట్టి వ్యాలీలో తొలిసారిగా సాగు మొదలైంది. వాతావరణ అనుకూలతలతో ఇక్కడి టీ రుచి విషయంలో మెరుగ్గా ఉంటుంది. దేశ టీ ఉత్పత్తిలో ఈ ప్రాంతం వాటా 10 శాతం.

**కర్ణాటక టీ**

కర్ణాటక కాఫీ సాగుకు ప్రసిద్ధి. టీ సైతం ఏటా 50 లక్షల కిలోల మేర ఉత్పత్తి అవుతోంది. చిక్‌మగళూర్ ప్రాంతంలో తోటలు ఎక్కువగా కేంద్రీకృతమై ఉన్నాయి.

# భారతదేశంలో దేవాలయాలకు ఎంత ఆస్తి ఉందో తెలుసా..? తెలిస్తే ఆశ్చర్యపోతారు!

మహాశివరాత్రి రోజున ప్రపంచమంతటా మహాదేవుడిని పూజిస్తారు. భారతదేశంలోనే వేల సంఖ్యలో చిన్నా పెద్దా శివాలయాలు ఉన్నాయి. దేశంలో ఎన్నో ఆలయాలు ఉన్నాయి.ఆ ఆలయాలకు కోట్లాది ఆస్తులు ఉన్నాయి. మరి ఏ ఆలయానికి ఎంత ఆస్తి ఉందో తెలుసుకుందాం మహాశివరాత్రి రోజున ప్రపంచమంతటా మహాదేవుడిని పూజిస్తారు. భారతదేశంలోనే వేల సంఖ్యలో చిన్నా పెద్దా శివాలయాలు ఉన్నాయి. వీటిలో 12 జ్యోతిర్లింగాలు శివ పురాణంలో ప్రస్తావించారు.వాటిలో ముఖ్యమైనవి గుజరాత్ లోని సోమనాథ ఆలయం. ఆంధ్రప్రదేశ్‌లోని మల్లికార్జున స్వామి ఆలయం, మధ్యప్రదేశ్‌లోని మహాకాళేశ్వర్, ఓంకారేశ్వర్, ఉత్తరాఖండ్‌లోని కేదార్‌నాథ్,ఉత్తరప్రదేశ్‌లోని కాశీ విశ్వనాథుడు. 2024 డేటా ప్రకారం.కాశీ విశ్వనాథ ఆలయం మొత్తం ఆస్తులు 6 కోట్ల రూపాయలు. 2023-24 ఆర్థిక సంవత్సరంలో ఆలయం విరాళాలు, టిక్కెట్ల అమ్మకాలతో సహా బహుళ వనరుల నుండి 105 కోట్ల వరకు సంపాదించింది.




మధ్యప్రదేశ్‌లోని మహాకాళేశ్వర్ జ్యోతిర్లింగ ఆలయ ఆస్తులు రూ.850 కోట్లుగా అంచనా వేశారు. ఈ ఆలయానికి 2024లోనే 165 కోట్ల వరకు విరాళాలు వచ్చాయి.గుజరాత్‌లోని సోమనాథ్ ఆలయానికి సమీపంలో 130 కిలోల బంగారం, 1,700 ఎకరాల భూమి ఉంది. ఆ ఆస్తి విలువ 150 నుంచి 456 కోట్ల వరకు మధ్య ఉండవచ్చు. అదనంగా 2022 అంచనా ప్రకారం ఈ ఆలయం వివిధ వనరుల నుండి వార్షికంగా రూ.50 కోట్ల వరకు ఆదాయం వస్తోంది.తమిళనాడులోని శ్రీ అరుళ్మిగు రామనాథస్వామి ఆలయానికి సమీపంలో దాదాపు 15 ఎకరాల భూమి ఉంది. భువనేశ్వర్‌లోని లింగరాజ ఆలయానికి సమీపంలో 1,524 ఎకరాల భూమి ఉంది. దీని విలువ దాదాపు 762 కోట్ల రూపాయల వరకు ఉంటుందని అంచనా.ఈ జాబితాలో నేపాల్ లోని పశుపతినాథ్ ఆలయం కూడా ఉంది. ఆ ఆలయానికి దాదాపు 9 కిలోల 276 గ్రాముల బంగారం, దాదాపు 316 కిలోల వెండి, మరియు 186 హెక్టార్ల భూమి ఉంది. దీని విలువ దాదాపు 126 నుంచి 241 కోట్ల రూపాయల మధ్య ఉంటుంది. అదనంగా వారి వద్ద 130 కోట్ల వరకు నగదు ఉంది.కానీ దేశంలో చాలా శివాలయాలు ఉన్నాయి. ఈ దేవాలయాల ఆస్తులన్నీ వాస్తవానికి ట్రస్ట్ కింద ఉన్నప్పటికీ,వాటిని మహాదేవ్ ఆస్తిగా పరిగణించవచ్చు. అయితే, అన్ని శివాలయాల మొత్తం ఆస్తులను లెక్కించడం పూర్తిగా అసాధ్యం. అయితే కొన్ని పెద్ద శివాలయాల మొత్తం ఆస్తులు సులభంగా అనేక వేల కోట్లను మించిపోతాయని చెప్పవచ్చు.

# మహాశివరాత్రికి ముందు ఇవి మీ కలలో కనిపిస్తే.. పరమేశ్వరుడి ఆశీస్సులు మీపై ఉన్నాయని అర్థం..!

మహాశివరాత్రి రోజున లేదా మహాశివరాత్రికి ముందు ఇవి మీ కలలో కనిపిస్తే మీపై శివుడి అనుగ్రహం ఉన్నట్లేనని వేదపండితులు చెబుతున్నారు. మహా శివరాత్రికి కొన్ని రోజుల ముందు కలలో శివలింగానికి పాలాభిషేకం చేస్తున్నట్లు కనిపిస్తే మీ కష్టాలు పోతాయని, జీవితం ఆనందమయం అవుతుందని అర్థం. శివరాత్రి సమయంలో ఎలాంటి సంకేతాలు కనిపిస్తే.. దేనికి సంకేతమో ఇప్పుడు తెలుసుకుందాం.

హిందువుల పవిత్ర పండుగలలో ఒకటైన మహాశివరాత్రి.. శివ భక్తులకు చాలా ప్రత్యేకమైన రోజు. మహా శివరాత్రి నాడు ఉపవాసం ఉండి రాత్రంతా జాగరణం ఉండటం ఒక సంప్రదాయం. అయితే, శివరాత్రి సమయంలో మీ కలలోకొన్ని సంఘటనలు లేదా వస్తువులు కనిపిస్తే, అది చాలా శుభప్రదంగా, జీవితానికి మార్గదర్శక కాంతిగా పరిగణించబడుతుంది.

నంది శివ భక్తుడు మాత్రమే కాదు, ఆయన వాహనం కూడా. నీలకంఠుడు నంది ద్వారా మాత్రమే పూజను అంగీకరిస్తాడని చెబుతారు. విరూపాక్ష భక్తులు తమ కోరికలను శివుని ముందు కూర్చున్న నంది చెవులలో చెబితే, ఆ కోరికలు త్వరగా శివుడికి చేరుతాయని, త్వరలోనే తమ కోరికలు నెరవేరుతాయని నమ్ముతారు. శివుడికి చాలా పేర్లు ఉన్నాయి. అందుకే అతన్ని



'రుద్రుడు' అని కూడా పిలుస్తారు. శివుడు రుద్రాక్ష ప్రియుడు. మహాశివరాత్రి సమయంలో మీరు రుద్రాక్షను చూసి పూజిస్తే, ఇంట్లో ఆనందం, శ్రేయస్సు రాజ్యమేలుతాయి. మీరు మీ కలలో రుద్రాక్షను చూసినట్లయితే, మీ దుఃఖాలన్నీ తొలగిపోతాయని అర్థం.

శివలింగాన్ని పూజించే ప్రదేశం తీర్థయాత్ర స్థలంగా మారుతుందని నమ్ముతారు. శివలింగాన్ని పూజించే ప్రదేశంలో ఎవరైనా మరణిస్తే, వారికి శివలోక అనుగ్రహం లభిస్తుందని చెబుతారు.అదేవిధంగా కలలో శివలింగాన్ని చూడటం అంటే మీ కోరిక నెరవేరుతుందని అర్థం.

మహాదేవుడికి అభిషేకం అంటే చాలా ఇష్టం. మీ కలలో మీరు దేవునికి నైవేద్యం పెట్టడం కంటే,పాలు, నీరు, తేనె, కొబ్బరి నీరు, చక్కెర, ఖర్జూరం,పెరుగు,నెయ్యి లేదా పండ్లతో అభిషేకం చేస్తున్నట్లు కనిపిస్తే అది మీపై శివుని ఆశీస్సులను కూడా ప్రతిబింబిస్తుంది.

శివుడికి బిల్వ ఆకులు చాలా ఇష్టం. బిల్వ పత్రాలను సమర్పించడం వలన భక్తుని కోరికలు నెరవేరుతాయని, అతని అన్ని దుఃఖాలు, బాధలు తొలగిపోతాయని నమ్ముతారు. మీ కలలో బిల్వ ఆకును చూడటం అంటే మీరు చేపట్టబోయే కొత్త పనిలో విజయం సాధిస్తారని అర్థం.


# కుంభమేళా ముగిసింది.. చార్ ధామ్ సందడి మొదలు.. యాత్ర ప్రారంభ తేదీ ఎప్పుడంటే

ప్రతి హిందువు తమ జీవితంలో ఒక్కసారైనా చేయాలనుకునే యాత్ర చార్ ధామ్ యాత్ర. శివ కేశవులు కొలువైన కేదార్‌నాథ్ , బద్రీనాథ్‌లను దర్శించుకోవాలని కోరుకుంటారు. ఈ యాత్ర కోసం ఎదురుచూసే భక్తులకు బద్రీనాథ్-కేదార్‌నాథ్ ఆలయ సిబ్బంది గుడ్ న్యూస్ చెప్పింది. కేదార్‌నాథ్ , బద్రీనాథ్ ధామ్ తలుపులు ఎప్పుడు తెరుచుకుంటాయి? చార్ ధామ్ యాత్ర తేదీ ఎప్పుడు అంటూ ఎదురు చూసే వారి కోసం యాత్ర ప్రారంభ తేదీని ప్రకటించింది. అంతేకాదు పవిత్ర కేదార్‌నాథ్ మందిరం తలుపులు తెరుచుకునే పవిత్ర రోజుని కూడా ప్రకటించింది.కుంభ మేళా జాతర ముగిసింది.. త్వరలో చార్‌ధామ్ యాత్ర సందడి మొదలు కానుంది. చార్‌ధామ్ కోసం ఎదురు చూసే భక్తులకు శుభవార్త వినిపించింది. యాత్ర ప్రారంభ తేదీలను ప్రకటించింది. ఈ సంవత్సరం మే నెలలో చార్‌ధామ్ యాత్ర ప్రారంభం కానుంది. యాత్ర ప్రారంభ తేదీలతో పాటు ఆలయ తలుపులు తెరచుకునే తేదీలను శ్రీ బద్రీనాథ్-కేదార్‌నాథ్ ఆలయ కమిటీ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ విజయ్ ప్రసాద్ తప్లియాల్ ప్రకటించారు. మే 2న ఉదయం 7 గంటలకు కేదార్‌నాథ్ ఆలయ తలుపులు తెరుచుకుంటాయని తెలిపారు. దీనితో పాటు బద్రీనాథ్, గంగోత్రి ,యమునోత్రి ధామ్ ఆలయ తలుపులు తెరి చే తేదీలను కూడా ప్రకటించారు. ఉత్తరాఖండ్‌లోని కేదార్‌నాథ్, బద్రీనాథ్, యమునోత్రి, గంగోత్రి పవిత్ర క్షేత్రాల సందర్శనం కోసం చేసే యాత్రను చార్‌ధామ్ యాత్ర అని అం టారు. ఈ పర్యటన తేదీలు ప్రకటించారు విజయ్ ప్రసాద్ తప్లియాల్. ఏప్రిల్ 30న అక్ష య తృతీయ శుభ సందర్భంగా గంగోత్రి , యమునోత్రి ద్వారాలు తెరవబతాయని చెప్పారు. కాగా బద్రీనాథ్ మందిరం మే 4న తెరుచుకుంటుంది. చార్ ధామ్ యాత్రకు ఉత్తరాఖండ్ ప్రభుత్వం సన్నాహాలు ప్రారంభించింది. బాబా కేదార్‌నాథ్ పల్లకీని బయటకు తీస్తారు.



# శివలింగానికి జలాభిషేకం ఎందుకు చేస్తారు? 7 రోజుల అభిషేకం వల్ల కలిగే ప్రయోజనాలు ఏమిటో తెలుసా

పురాణాల ప్రకారం త్రిమూర్తులలో శివుడు అభిషేక ప్రియుడు. రకరకాల ద్రవ్యాలతో అభిషేకం చేస్తారు. అంటే శివో అభిషేక ప్రియ: అంటే శివుడు అభిషేక ప్రియుడు అని అర్థం. లింగంపై హర హర మహాదేవ అంటూ జలంతో అభిషేకం చేస్తే చాలా భోలాశంకరుడు కోరిన కోర్కెలు తీరుస్తాడని నమ్మకం. అభిషేక ప్రియుడైన పరమ శివుడికి జలాభిషేకం చేయడం వెనుక ఉన్న ఆధ్యాత్మిక నమ్మకం ఏమిటం టే శివలింగం హిందూ మతంలో శివుడికి ప్రతీకగా భావించి పూజిస్తారు. శివలింగానికి నీరు పోసి అభిషేకం చేస్తారు.ఇలా చేయడం స్వచ్ఛత భక్తికి చిహ్నంగా పరిగణించబడుతుంది. అలాగే భగవంతుడికి తన అహంకా రాన్ని, కోరికలను లొంగదీసుకోవడం.అంటే నీటి స్వచ్ఛత ప్రకృతికి ప్రాణమిచ్చే శక్తిని సూచిస్తుంది. సాధారణంగా ఈ ఆచారా న్ని అభిషే కం అంటారు. ఇలా శివయ్యకు జలం తో అభిషేకం చేయడం వలన మానవులకు ఎదురయ్యే ప్రతికూల శక్తిని తొలగిస్తాడని ఆధ్యాత్మిక విశ్వాసం



**శివలింగానికి ఎలా అభిషేకం చేయాలంటే :**

శివ లింగానికి దక్షిణం, తూర్పు వైపు నిల్చుని జల అభిషేకం చేయరాదు. శివలింగానికి ఉత్తర ముఖంగా అభిషేకంచేయాలని శాస్త్రాలు చెబుతు న్నాయి. ఇంట్లో శివలింగానికి అభిషేకం చేసినప్పుడు కూర్చున్న స్థితిలోనే చేయాలని శాస్త్రాలు చెబుతున్నాయి ఉక్కు లేదా ఇనుప పాత్రలతో శివలిం గానికి అభిషేకం చేయరాదు. రాగి పాత్ర లో నీరు తీసుకుని శివలింగానికి అభిషేకం చేయాలి.అయితే నీటితో కాకుండా పాలతో అభిషేకం చేస్తే ఈ నియమాలు వర్తించవు. సాధారణ పాత్రతో అయినా అభిషేకం చేయవచ్చు.

# ప్రపంచంలోనే అరుదైన శివలింగం.. ఆ ఆలయంలో ప్రతిదీ అద్భుతమే..!

తొలి శివాలయానికి ఎంతో చరిత్ర ఉందంటున్న భక్తులు ఆలయ ప్రాశస్త్యం గొప్పదంటున్నారు పరమేశ్వరుడు పరుశురామేశ్వరుడిగా ఎందుకయ్యాడనే పలు పురాణ ఆధారాలు ప్రాచుర్యంలో ఉన్నాయంటున్నారు.స్థల పురాణం ప్రకారం తండ్రి ఆజ్ఞ మేరకు పరశురాముడు తల్లిని సంహరించి తిరిగి తండ్రి ఇచ్చిన వరంతో తల్లిని బతికించుకున్నాడని కథనం పురాణాలు చెబుతున్నాయి. ఆ ఆలయంలోని శివలింగం త్రిమూర్తులతో ఆవిష్కృతమైంది. ప్రపంచంలోనే అరుదైన శివలింగంగా చరిత్ర కెక్కింది. తిరుపతి జిల్లా గుడిమల్లంలోని ఈ చారిత్రక కట్టడం ఏ కాలం నాటిదన్న దానిపై స్పష్టత లేదు.భారతీయ పురావస్తు శాఖలో సరైన ఆధారం లేదు. కానీ 1 నుంచి 3 వ శతాబ్దానికి మధ్య కాలం నాటి ప్రాచీన ఆలయంగా మాత్రం పురావస్తు శాఖ అధికారులు భావిస్తున్నారు. ఇంతటి ప్రాధాన్యత ఉన్న ఆలయం విశేషాలేంటి ఆ ఆలయంలో కొలువైన నిజలింగం ప్రత్యేకత ఏంటి.. స్థలపురాణం ఏం చెబుతోంది..!

**అరుదైనదే కాదు అద్భుత కళా సంపద**

గుడిమల్లం. తిరుపతి జిల్లా ఏర్పేడు మండలంలోని ఒక మారుమూల గ్రామం. తిరుపతికి దాదాపు 25 కిలో మీటర్ల దూరంలో ఉండే ఈ గ్రామం చారిత్రక సంపదకు నిలయం. రోడ్డు సౌకర్యం కూడా అంతంత మాత్రంగానే ఉన్న గుడిమల్లంలో ఉన్న ఆలయం ఎంతో చరిత్రను ఇనుమడింప చేసుకుంది. ఏర్పేడు మండలంలోని గుడిమల్లం ఆలయం శాతవాహన నిర్మాణ శైలిని పోలి ఉంటుంది. తవ్వకాల్లో లభించిన శాసనాలు ద్వారా 12వ శతాబ్దంలో విక్రమ చోళులు కాలంలో ఆలయం పునర్ నిర్మాణం జరిగినట్లు చరిత్ర చెబుతోంది.గర్భాలయం పైకప్పు గజవృష్ట ఆకారంలో ఉండగా ఛోళుల తర్వాత పల్లవులు కొంత కాలం ఆలయ నిర్వహణ కొనసాగించినట్లు తెలుస్తోంది. గుడిపల్లం కాస్తా గుడిమల్లంగా ఏర్పడగా చోళ, పల్లవుల కాలం నుంచి రాయల కాలం దాకా నిత్య దూప నైవేద్యాలతో కళకళలాడిన ఈ ఆలయం 1954లో ఆర్కియాలజీ చేతిలోని వెళ్ళింది. దీంతో పూజలు నిలిచిపోవడంతో చాలా విగ్రహాలు చోరీకి గురి అయ్యాయి. ప్రస్తుతం భారత పురావస్తు శాఖ వద్ద ఆలయానికి చెందిన సాహిత్యం కూడా లేకపోగా ఉజ్జయినిలో దొరికిన రాగి నాణేలపై గుడిమల్లం ఆలయం మూల విరాట్ బొమ్మ ఉండగా, మధు



ర మ్యూజియంలోనూ ఇలాంటి శిల ఉందని తెలుస్తోంది. 9వ శతాబ్దం వరకు ఆరు బయటనే పూజలు అందుకుంటున్న శివలింగం చుట్టూ రాజవంశాలు గుడి నిర్మాణాలు చేపట్టాయి. ఆలయ ప్రాంగణంలో పార్వతి, సుబ్రమణ్య స్వామి, సూర్య భగవానుడి విగ్రహాలతో ఆలయ నిర్మాణం జరిగింది.

**60 ఏళ్లకు ఒకసారి అసలేం జరుగుతుంది..!**

ఏకశిలపై శివుని అనేక రూపాలు చెక్కడం నాటి శిల్పుల విశిష్టతను చాటుతోంది. భూగర్భజల మట్టం ఈ లింగం కింద 350 అడుగుల లోతులో ఉన్నప్పటికీ ఒత్తిడి పెరిగిన సమయంలో ఆ నీళ్లు లింగంపై పడుతుంటాయి. ఈ నిర్మాణం వెనుక అద్భుతమైన ఆర్కిటెక్చర్ పరిజ్ఞానం దాగి ఉంది.2005 డిసెంబర్ 5న అలా నీళ్లు శివుడిని అభిషేకించాయి. తిరిగి 60 ఏళ్లకు అంటే 2065 కు అలా వచ్చే వరదనీటితో ఈ ఆలయం నిండి పోతుందని భక్తుల నమ్మకం. శిల్ప చరిత్రలోనే అపురూపమైనదని అంతర్జాతీయ పురాతత్వ వేత్తల రచనలు కూడా స్పష్టం చేస్తున్నాయి.ఇక ఆలయంలోని దొరికిన శాసనాల ద్వారా పరమేశ్వర ఆలయంగా గుర్తించిన చరిత్రకారులు శిల్ప చరిత్రలోనే అపురూపమైన శివలింగం ప్రాచీనమైనదిగా గుర్తించారు. పురావస్తుశాఖ పరిశోధన ప్రకారం క్రీస్తుపూర్వం ఒకటో శతాబ్దానికి చెందిన ఆలయంగా గుర్తించగా 1908 నాటికే బ్రిటిష్ ప్రభుత్వం ఈ ఆలయాన్ని గుర్తించింది.

**లింగాన్ని ప్రతిష్టించిదెవరు..?**

ఇక ఆలయంలోని త్రిమూర్తులు కొలువైన శివలింగం ఎవరు ప్రతిష్ఠించారన్న శాసన ఆధారం ఏమీ లేకపోవడంతో ఇది నిజలింగం, స్వయంభుగా వెలసిందన్నదే అని అందరి నమ్మకం. ఈ మేరకు భక్తుల తాకిడి కూడా ఈ మధ్యకాలంలో పెరగ్గా గత కొన్నేళ్లుగా స్థానికుల సహకారంతో దేవాదాయ శాఖ 7 రోజులపాటు మహాశివరాత్రి ఉత్సవాలను నిర్వహిస్తోంది. ఇక ఆలయాల జిల్లాగా పేరొందిన తిరుపతి జిల్లాలో ఎన్నో చారిత్రక, పురాతన కట్టడాలున్నాయి. శ్రీవారి దివ్యక్షేత్రం తిరుమలతోపాటు ప్రముఖ ఆలయాలున్న తిరుపతి జిల్లా పర్యాటక పరంగా కూడా ఎంతో ప్రాముఖ్యతను సంతరించు కుంది. క్రీస్తు పూర్వం రెండో శతాబ్దానికి చెందిన ఆలయంగా గుర్తింపు ఉన్న గుడిమల్లంలోని శ్రీ పరుశ రామేశ్వరుని ఆలయం శైవం, వైష్ణం రెండింటినీ ప్రతిబింబిస్తున్న ఆలయం. భారతీయ పురావస్తుశాఖ పర్యవేక్షణలో ఉన్న ఆలయం మలి చక్రవర్తి నిర్మించిన ఈ ఆలయంలో విష్ణువు, బ్రహ్మ, శివుడు ఇలా ముగ్గురి ఆకృతులు ఒక్కటిగా పరుశరాముడు పురుష లింగా కారంలో దర్శనం ఇస్తుండటం విశేషం.త్రిమూర్తులు కలిగిన శివలింగం ప్రపంచంలోనే అరుదైన విషయమని చరిత్రకారుల అభిప్రాయం. గొడ్డలి ధరించిన విష్ణువు ఆకృతి లోని శివలింగం నల్లరాతితో ప్రత్యేక శైలిలో చెక్కిన ఇక్కడి విగ్రహం విలువ చరిత్ర కారుల అంచనా ప్రకారం కోట్ల రూపాయల్లోనే ఉంటుంది. యాదవ దేవరాయల కాలం లో అంటే క్రీస్తు శకం 842 నుంచి క్రీస్తు శకం 1346 మధ్యకాలంలో ఈ ఆలయంలోని మూల విరాట్ కు పూజలు జరిగాయని శిలా శాసనాల ఆధారంగా తెలుస్తోంది.ఆ తర్వాత ఆలయ నిర్వహణ క్షీణించగా ఈ దేవాలయాన్ని జాతీయ స్మారక చిహ్నంగా ప్రకటించిన ఆర్కియాలజీ సర్వే ఆఫ్ ఇండియా ఆలయం చుట్టూ ఫెన్సింగ్ ఏర్పాటు చేసింది. స్థలపురాణం పరిశీలిస్తే ఈ ఆలయం ఎంతో చారిత్రక నిర్మాణంగా భావిస్తున్న భక్తులు త్రిమూర్తులున్న శివలింగాన్ని దర్శించుకోవడం అదృష్టంగా భావిస్తారు.

**తొలి శివాలయం ఇదే..!**

తొలి శివాలయానికి ఎంతో చరిత్ర ఉందంటున్న భక్తులు ఆలయ ప్రాశస్త్యం గొప్పదంటున్నారు పరమేశ్వరుడు పరుశురామేశ్వరుడిగా ఎందుకయ్యాడనే పలు పురాణ ఆధారాలు ప్రాచుర్యంలో ఉన్నాయంటున్నారు. స్థల పురాణం ప్రకారం తండ్రి ఆజ్ఞ మేరకు పరశురాముడు తల్లిని సంహరించి తిరిగి తండ్రి ఇచ్చిన వరంతో తల్లిని బతికించుకున్నాడని కథనం పురాణాలు చెబుతున్నాయి.పాప ప్రాయిశ్చిత్యం కోసం గుడిమల్లంలోని దట్టమైన అటవీ ప్రాంతంలో తపస్సు చేసేందుకు వచ్చిన పరశురాముడు స్వయంభుగా వెలసిన శివలింగాన్ని పూజిస్తాడు. ఆ అడవిలో సరోవరాన్ని నిర్మించు కున్న పరశురాముడు అక్కడే తపస్సు చేశాడు.అక్కడ పూసే విచిత్రమైన ఆకారంలో పూసే వింత సువాసన వెదజల్లే ఒకే ఒక పువ్వుతో శివున్ని ఆరాధించేవారు.

# దంచేసిన సుందర్ సిరీస్ సమం చేసిన భారత్




పొట్టి సిరీస్‌లో భారత జట్టు బోణీ కొట్టింది. గెలవక తప్పని మ్యాచ్‌లో సమిష్టి ప్రదర్శనతో ఆస్ట్రేలియాకు చెక్ పెట్టింది. కంగారులు నిర్దేశించిన 187 పరుగుల ఛేదనలో కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్(24), తిలక్ వర్మ(2 9)లు దూకుడుగా ఆడారు. నాథన్ ఎల్లిస్ మూ డు వికెట్లు తీసినా ఆసీస్‌కు ఏమాత్రం అవకాశం ఇవ్వలేదు వాషింగ్టన్ సుందర్(49 నాటౌట్). డెత్ ఓవర్లలో రెచ్చిపోయిన వాషీ.. జితేశ్ శర్మ(22 నాటౌట్) జతగా ధనాధన్ ఆడి అద్భుత విజయాన్ని అందించాడు. ఐదు టీ20ల సిరీస్‌లో మొదటి మ్యాచ్ వర్షార్పణం కాగా.. ఇరుజట్లు చెరొక విజయంతో 1-1తో సమంగా ఉన్నాయి.ఆసియా కప్ ఛాంపియన్‌గా తొలి టీ20 సిరీస్ ఆడుతున్న భారత జట్టు విజయంతో సిరీస్‌లో నిలిచింది. రెండో మ్యాచ్‌లో పేస్‌కు పడిపోయిన టీమిండియా ఈసారి పక్కా వ్యూహంతో ఆసీస్‌ను దెబ్బకొట్టింది. విజయంతో సిరీస్‌లో ముందంజ వేయాలనుకున్న ఆతిథ్య జట్టు ఆశలకు చెక్ పెట్టింది.ఎల్లిస్ దెబ్బతీసినా.మూడో టీ20లో ఆస్ట్రేలియాను కట్టడి చేసిన భారత్ ఇన్నింగ్స్‌ను దూకుడుగా ఆరంభించింది. ఓపెనర్ అభిషేక్ శర్మ(25) సిక్సర్లతో దడ పుట్టించాడు. తొలి ఓవర్లోనే సిక్సర్ల్ బాదిన అభిషేక్.. సీన్ అబాట్ వేసిన రెండో ఓవర్ చివరి మూడు బంతులను 4, 6, 4 గా మలిచాడు. అయితే.. రెండో టీ20లో హేజిల్‌వుడ్ మాదిరిగా నాథన్ ఎల్లిస్(3-36) ఈసారి దెబ్బకొట్టాడు. చితక్కొడుతున్న అభిషేక్‌ను షార్ట్‌పిచ్ బంతితో బోల్తా కొట్టించిన ఎల్లిస్ కాసేపటికే ఫామ్‌లో లేని శుభ్‌మన్ గిల్(15)ను వికెట్ల ముందు దొరకబుచ్చుకున్నాడు. మూడు వికెట్లు పడినా తనదైన షాట్లతో అలరించిన కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్(24) టిమ్ డేవిడ్ ఓవర్లో మిడాన్ దిశగా సులువైన క్యాచ్ ఇచ్చి వెనుదిరిగాడు.ప్రధాన ఆటగాళ్లు ఔటైనా.. తిలక్ వర్మ(29) జతగా అక్షర్ పటేల్(17) ధనాధన్ ఆడాడు. నాలుగో వికెట్‌కు 35 రన్స్ జోడించిన ఈ ద్వయాన్ని ఎల్లిస్ విడదీశాడు. అయినా సరే.. వాషింగ్టన్ సుందర్(49 నాటౌట్) మాత్రం తడబడకుండా అబాట్ వేసిన 14వ ఓవర్లో రెచ్చిపోయిన అతడు వరుసగా 4, 6, 6 తో 19 రన్స్ పిండుకున్నాడు. కానీ.. ఆ మరుసటి ఓవర్లోనే బార్ట్‌లెట్ సంధించిన స్లో డెలివరీకి తిలక్ వికెట్ కీపర్‌కు దొరికాడు. జితేశ్ శర్మ(22 నాటౌట్) అండగా మరో వికెట్ పడకుండా జట్టును గెలిపించారు. 19వ ఓవర్ మూడో బంతికి జితేశ్ బౌండరీ బాదడంతో 5 వికెట్ల తేడాతో టీమిండియా జయకేతనం ఎగురవేసింది. భారత్, ఆస్ట్రేలియా మధ్య నాలుగో టీ20 నవంబర్ 6న జరుగనుంది.డేవిడ్, స్టోయినిస్ చెరేగగాటాస్ ఓడి బౌలింగ్ ఎంచుకున్న భారత జట్టు ఆరంభంలో ఆస్ట్రేలియాను ఒత్తిడిలోకి నెట్టింది. అర్ష్‌దీప్ సింగ్ (3-35) విజృంభణతో మూడు వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడిన జట్టును టిమ్ డేవిడ్(74), మార్కస్ స్టోయినిస్(64) అర్ధ శతకాలతో ఆదుకున్నారు. టాపార్డర్ విఫలమైనా జట్టుకు భారీ స్కోర్ అందించే బాధ్యత తీసుకున్న ఈ ఇద్దరూ పెద్ద షాట్లతో విరుచుకపడి స్కోర్ వంద దాటించారు. డేవిడ్ ఔటయ్యాక గేర్ మార్చిన స్టోయినిస్.. మాథ్యూ షార్ట్(26 నాటౌట్) దంచేశాడు. దాంతో.. కంగాఊ టీమ్ నిర్ణీత ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి186 పరుగులు చేసింది.

# టీమిండియాను ఫైనల్ చేర్చిన రియల్ లైఫ్ కబీర్ ఖాన్



ఇది ఎవరూ రాయని కథ. ఎవరికీ తెలియని కథ. ఇది భారత జట్టు జెర్సీని ఎప్పుడూ ధరించని.. దేశం తరఫున ఆడిన వారు సైతం సాధిం చలేని విజయాన్ని సాధించిన ఓ ఆటగాడి విజయ గాథ. అతనికి మైదా నంలో అవకాశం రాదు. కానీ, ఇతరులకు ఆ అవకాశాన్ని అందించాడు. భారత జట్టును ప్రపంచకప్ ఫైనల్ వరకు తీసుకెళ్లాడు. హ్యాట్రిక్ పరాజయాలు ఎదురైనా మీరే విజేతలు అంటూ జట్టును ముందుండి నడించింది ఒకే ఒక వ్యక్తి. అతడే అమోల్ మజుందార్. ఈయనే భారత మహిళల జట్టు కోచ్. ఈ ఆయన మాజీ డొమెస్టిక్ క్రికెటర్. అమోల్ మజుందార్ తాను క్రికెట్ ఆడే రోజుల్లో చాలా పోరాటమే చేశాడు. పరుగుల వరద పారించినా టీమిండియాలో చోటు దక్కలేదు. అమోల్ స్టోరీ ఏంటో తెలుసుకుందాం.మజుందార్ బాల్యం నుంచే నిరీక్షణ. మజుందార్ జీవితం నిరీక్షణతో ప్రారంభమైంది. 1988లో 13 ఏళ్ల వయసులో.. స్కూల్ క్రికెట్ టోర్నమెంట్ అయిన హారిస్ షీల్డ్ సందర్భంగా నెట్స్‌లో బ్యాటింగ్ చేసే అవకాశం నిరీక్షించాడు. ఆ రోజే అమోల్ జట్టులో ఆడుతున్న సచిన్ టెండూల్కర్, వినోద్ కాంబ్లి 664 పరుగుల చారిత్రాత్మక భాగస్వామ్యాన్ని నమోదు చేశారు. ఆ రోజు ముగిసింది. ఇన్నింగ్స్ కూడా డిక్లేర్ చేశారు. కానీ, అమోల్‌కు బ్యాటింగ్ చేసే అవకాశం రాలేదు. ఈ సంఘటన అతని జీవితానికి చిహ్నంగా మారింది. బ్యాటింగ్ చేసే అవకాశం అమోల్‌కు ఎప్పుడూ అవకాశం దక్కలేదు. 1993లో బాంబే (ప్రస్తుత ముంబయి) తరఫున ఫస్ట్ క్లాస్ అరంగేట్రం చేసిన సమయంలో తన తొలి మ్యాచ్‌లోనే 260 పరుగులు చేసి చరిత్ర సృష్టించాడు. అది ప్రపంచంలో ఏ ఆటగాడికైనా అత్యధిక తొలి స్కోరు. అతను ఓ గొప్ప బ్యాట్స్‌మెన్ అవుతాడని అంతా భావించారు. కానీ, విధి వేరేలా ఉంది. రెండుదశాబ్దాలకుపైగా కెరీర్‌లో అమోల్ 11వేల పరుగులు చేశాడు. ఇందులో 30 సెంచరీలు ఉన్నాయి. కానీ, భారతదేశం తరఫున ఒక్క మ్యాచ్ కూడా ఆడలేకపోయాడు. టెండూల్కర్, ద్రవిడ్, గంగూలీ, లక్ష్మణ్ వంటి దిగ్గజాలతోనే కెరియర్ ప్రారంభించాడు. వారి నీడలో మజుందార్ కనుమరుగయ్యాడు.తండ్రి చెప్పిన ఒక్క మాటతో.2002 నాటికి దాదాపుగా టీమిండియాలో చోటు దక్కుతుందనుకున్న ఆశను వదులుకున్నాడు. ఎంత రాణించినా సెలెక్టర్లు విస్మరిస్తూనే వచ్చారు. దాంతో ఒక దశలో తనకు ఎప్పుడు అవకాశం వస్తుందో అర్థం కాలేదు. ఆ సమయంలో అమోల్ తండ్రి అనిల్ మజుందార్ 'ఆటను ఆపేయొద్దు. నీలో ఇంకా క్రికెట్ మిగిలి ఉంది' అని చెప్పాడు. ఈ ఒక్క మాట అమోల్ జీవితాన్ని మార్చేసింది. మళ్లీ క్రికెట్ ఆడి 2006లో ముంబయి తరఫున రంజీ ట్రోఫీని గెలిచాడు. ఈ సమయంలో యువ ఆటగాడు రోహిత్ శర్మకు ఫస్ట్-క్లాస్ క్రికెట్‌లో తొలి అవకాశం ఇచ్చాడు. అమోల్ మొత్తం 171 మ్యాచుల్లో 11,167 ఫస్ట్-క్లాస్ పరుగులు చేశాడు. రెండు దశాబ్దాలలో 30 సెంచరీలు చేసినప్పటికీ భారత జట్టు తరఫున ఆడే అవకాశం దక్కపోవడం గమనార్హం.2014లో అమోల్ రిటైర్‌మెంట్ సమయంలో సచిన్ టెండూల్కర్ మజుందార్ ఆటకు నిజమైన సేవకుడు అని ప్రశంసించాడు. కానీ, అమోల్ హృదయం అంతా శూన్యంతో నిండిపోయింది. 'నేను ఎప్పుడూ భారత జాతీయ జట్టు తరఫున ఆడలేదు. అదే నేను మిస్ అయిన ఏకైక విషయం' అని తెలిపాడు. 2014లో క్రికెట్ నుంచి రిటైర్ అయిన తర్వాత కోచింగ్ మార్గాన్ని ఎంచుకున్నాడు. నెదర్లాండ్స్, దక్షిణాఫ్రికా, రాజస్థాన్ రాయల్స్ వంటి జట్లతో పనిచేశాడు. తక్కువ మాట్లాడుతూ.. ప్రతిదీ లోతుగా అర్థం చేసుకునే కోచ్‌గా మంచి ప్రశంసలు అందుకున్నాడు. 2023 అక్టోబర్‌లో భారత మహిళా క్రికెట్ జట్టుకు హెడ్‌కోచ్‌గా నియామకమయ్యాడు. భారత జట్టు తరఫున ఎప్పుడూ ఆడని వ్యక్తిని కోచ్ ఎలా చేస్తారని చాలా మందిని ప్రశ్నించారు. కానీ, రెండేళ్ల తర్వాత ప్రశ్నించిన వ్యక్తులు తలదించుకుంటున్నారు.

# అంతర్జాతీయ టీ20లకు కేన్ విలియమ్సన్ గుడ్‌బై



**హైదరాబాద్:** స్టార్ క్రికెటర్, న్యూజిలాండ్ మాజీ కెప్టెన్ కేన్ విలియమ్సన్‌టీ20లకు రిటైర్‌మెంట్ ప్రకటించాడు. వన్డేలు, టెస్టుల్లో కొనసాగుతానని స్పష్టం చేశాడు. 2011లో జింబాబ్వేపై టీ 20ల్లోకి ప్రవేశించిన కేన్ మామ.. అంతర్జాతీయంగా 93 టీ20లు ఆడి 2,575 పరుగులు చేశాడు. ఇందులో 18 అర్ధ సెంచరీలు ఉన్నాయి. అతడి అత్యుత్తమ వ్యక్తిగత స్కోరు 95. చివరి మ్యాచ్‌ను 2024లో ఇంగ్లాండ్‌పై ఆడాడు. కివీస్ తరఫున టీ20 ఫార్మాట్‌లో అత్యధిక పరుగులు చేసిన రెండో బ్యాటర్‌గా నిలిచాడు. 2021లో న్యూజిలాండ్ జట్టును ప్రపంచకప్ ఫైనల్‌ను తీసుకొచ్చాడు. 2016 ప్రపంచకప్‌లో జట్టు సెమీ ఫైనల్‌కు చేరుకోవడంలో కీలక పాత్ర పోషించాడు. 75 మ్యాచ్‌లకు కెప్టెన్‌గా వ్యవహరించాడు. ఐపీఎల్‌లోనూ తనదైన శైలిలో మెరుపులు మెరిపించిన కేన్ మామ.. సన్ రైజర్స్ హైదరాబాద్, గుజరాత్ టైటాన్స్‌కు ప్రాతినిథ్యాన్ని వహించాడు.కాగా, తన అతర్జాతీయ టీ20 కెరీర్ పట్ల కేన్ విలియమ్సన్ సంతృప్తి వ్యక్తం చేశాడు. ఆదరించిన అభిమానులకు ధన్యవాదాలు తెలిపాడు. ఈ ఫార్మట్ నుంచి తప్పుకోవడానికి ఇదే సరైన సమయమని భావించానని, ఇప్పుడు రిటైర్మెంట్ ప్రకటిస్తే.. టీ20 వరల్డ్ కప్ ఆడబోయే జట్టు కూర్పుపై సెలెక్టర్లకు ఓ స్పష్టత ఏర్పడుతుందన్నాడు. ముమ్ముందు జట్టు ఆడబోయే సిరీస్‌లకు సన్నద్ధం కావాల్సి ఉందని, మెకరికల్లాంటి యువ క్రికెటర్లకు అవకాశం లభిస్తుందని తెలిపాడు. మిచెల్ శాంట్నర్‌ను అద్భుతమైన కెప్టెన్‌గా అభివర్ణించాడు.

# ఆటోకు పండుగ కిక్కు కలిసొచ్చిన జీఎస్టీ రేట్ల తగ్గింపులు



దేశీయ మార్కెట్‌లో వాహన విక్రయాలు అదిరిపోయాయి. గత నెల అక్టోబర్‌లో మారుతీ సుజుకీ, మహీంద్రా అండ్ మహీంద్రా, టాటా మోటర్స్, కియా తదితర కంపెనీల కార్లు పెద్ద ఎత్తున అమ్ముడయ్యాయి. పండుగ సీజన్‌తోపాటు వస్తు, సేవల పన్ను (జీఎస్టీ) తగ్గింపులు కలిసొచ్చాయని మార్కెట్ నిపుణులు విశ్లేషిస్తున్నారు. శనివారం ఆయా సంస్థలు విడుదల చేసిన గణాంకాల ప్రకారం గత ఏడాది అక్టోబర్‌తో పోల్చితే ఈ ఏడాది అక్టోబర్‌లో కనిష్ఠంగా 5 శాతం నుంచి గరిష్ఠంగా 40 శాతం వరకు సేల్స్ పెరిగినట్టు తేలింది. 'మొత్తంగా అక్టోబర్‌లో గణనీయంగా కార్లు అమ్ముడయ్యాయి. నిరుడు ఇదే నెలతో చూస్తే 20 శాతానికిపైగా పెరుగుదల నమోదైంది' అని దేశీయ ఆటో రంగ దిగ్గజ సంస్థ మారుతీ సుజుకీ ఇండియా సీనియర్ ఎగ్జిక్యూటివ్ అధికారి, మార్కెటింగ్-సేల్స్ విభాగానికి చెందిన పార్థో బెనర్జీ మీడియాకు తెలిపారు.అక్టోబర్‌లో ఈ స్థాయిలో రిటైల్ అమ్మకాలు జరగడం ఇదే తొలిసారి అని చెప్పారు. ఇక నవరాత్రులతో మొదలైన 40 రోజుల పండుగ సీజన్‌లో 5 లక్షల బుకింగ్స్ ఉన్నాయని, 4.1 లక్షల రిటైల్ సేల్స్ జరిగాయని వెల్లడించారు. 2024తో పోల్చితే సుమారు ఇది రెట్టింపు అని పేర్కొన్నారు. అలాగే జీఎస్టీ రేట్ల తగ్గింపుతో చాలామంది కస్టమర్లు కార్లను కొనేందుకు ఆసక్తి చూపారని వివరించారు. కాగా, ఆరంభ శ్రేణిలో ఆల్టో, ఎస్-ప్రెస్సో మాడళ్లకు ఈసారి గిరాకీ తగ్గుముఖం పట్టగా.. కంపాక్ట్ కార్లలో బాలెనో, సెలీరియో, డిజైర్, ఇగ్నీస్, స్విఫ్ట్, వాగనార్ మాడల్స్ విక్రయాలు పెరిగాయి. బ్రెజ్జా, ఫ్రాంగ్జ్, ఎర్టిగా, గ్రాండ్ విటారా, ఇన్విక్టో, జిమ్నీ, విక్టోరిస్, ఎక్స్‌ఎల్6 వంటి యుటిలిటి వెహికిల్స్ విక్రయాలూ పుంజుకున్నాయి. ఈకో వ్యాన్‌కూ మంచి ఆదరణే లభించింది.ఇక దేశీయ మార్కెట్‌లో హ్యుందాయ్ వాహన విక్రయాలు గతంతో చూస్తే 3 శాతానికిపైగా క్షీణించాయి. క్రెటా, వెన్యూ మాడళ్లకు తప్ప మిగతా వాటికి కస్టమర్ల నుంచి అంతంతమాత్రంగానే ఆదరణ లభించింది. మరోవైపు టాటా మోటర్స్ ప్యాసింజర్ వాహన విక్రయాల్లో ఎస్‌యూవీల వాటానే 47,000 యూనిట్లకుపైగా ఉన్నది. మొత్తం అక్టోబర్‌లో 61,295 యూనిట్ల అమ్మకాలు జరిగాయి. ఎలక్ట్రిక్ వెహికిల్స్ సేల్స్ కూడా నిరుడుతో పోల్చితే 5,355 యూనిట్ల నుంచి 9,286 యూనిట్లకు పుంజుకున్నాయి.నవరాత్రి, దీపావళి మధ్య లక్ష వాహనాలకుపైగా టాటా మోటర్స్ డెలివరీ చేయడం గమనార్హం. గతంతో చూస్తే ఏకంగా 33 శాతం పెరిగాయి. ఇప్పుడిప్పుడే మార్కెట్‌లో దూసుకుపోతున్న కియా ఇండియాకు ఇటీవలి కారెన్స్ క్లావిస్, కారెన్స్ క్లావిస్ ఈవీ మాడళ్లు మరింత జోష్‌నిస్తున్నాయి. అక్టోబర్ అమ్మకా ల్లో ఈ రెండింటి వాటానే 25 శాతందాకా ఉన్నది. మొత్తానికి దసరా, ధనత్రయోదశి, దీపావళి పండుగలతోపాటు జీఎస్టీ 2.0 సంస్కరణలు భారతీయ ఆటో మార్కెట్‌కు కొత్త కళను తెచ్చిపెట్టాయనే చెప్పవచ్చు.

# జీఎస్టీ వసూళ్లు మరింత పెరిగాయి జీఎస్టీ రేట్లను తగ్గించినప్పటికీ వసూళ్లు మాత్రం భారీగా పుంజుకున్నాయి




అక్టోబర్ నెలకుగాను రూ.1.96 లక్షల కోట్ల జీఎస్టీ వసూలైనట్టు కేంద్ర ప్రభుత్వం తాజాగా విడుదల చేసిన నివేదికలో వెల్లడించింది. క్రితం ఏడాది ఇదే నెలలో వసూలైన రూ.1.87 లక్షల కోట్లతో పోలిస్తే 4.6 శాతం పెరిగాయని తెలిపింది. కానీ, ప్రస్తుత సంవత్సరంలో ఇంత కనిష్ఠ స్థాయి వృద్ధిని నమోదు చేసుకోవడం ఇదే తొలిసారి కావడం విశేషం. సరాసరిగా ఈ ఏడాది 9 శాతం వృద్ధి నమోదైంది. సామాన్యుడికి ఊరట కల్పించాలనే ఉద్దేశంతో నరేంద్ర మోదీ సర్కార్ 375 ఉత్పత్తులపై జీఎస్టీని తగ్గిస్తూ నిర్ణయం తీసుకున్న విషయం తెలిసిందే. సెప్టెంబర్ 22 నుంచి అమలులోకి వచ్చేలా తీసుకున్న నిర్ణయంతో గృహోపకరణాలు, ఎలక్ట్రానిక్స్, ఆటోమొబైల్ ధరలు భారీగా తగ్గాయి.గత నెలలో వసూలైనదాంట్లో దేశీయంగా వసూలైనవి రూ.1.45 లక్షల కోట్లు కాగా, దిగుమతి చేసుకున్న వస్తువులపై విధించిన పన్నుతో రూ.50,884 కోట్లు సమకూరాయి. ఆగస్టు నెలలో జీఎస్టీ వసూళ్లు 6.5 శాతం పెరిగి రూ.1.86 లక్షల కోట్లకు చేరుకోగా, సెప్టెంబర్‌లో 9.1 శాతం ఎగబాకి రూ.1.89 లక్షల కోట్లుగా నమోదయ్యాయి. పండుగ సీజన్ కావడం వల్లనే జీఎస్టీ వసూళ్లు ఈ మాత్రమైన నమోదయ్యాయి. సెప్టెంబర్ 22 నుంచి భారీ జీఎస్టీ రేట్ల కోతలు అమలులోకి వచ్చినప్పటికీ పన్ను వసూళు మాత్రం స్వల్పంగా పెరిగాయని, ఈ డిమాండ్ క్రమంగా పెరుగుతుందని ఆశిస్తున్నట్టు ప్రైస్ వాటర్‌హౌజ్ అండ్ కో ఎల్‌ఎల్‌పీ పార్టనర్ ప్రతీక్ జైన్ తెలిపారు.రాష్ట్రాల్లో పెరిగిన వసూళ్లుపలు రాష్ట్రాల్లో జీఎస్టీ వసూళ్లు భారీగా పెరిగాయి. కర్ణాటక, మహారాష్ట్ర, గుజరాత్, తమిళనాడు, హర్యానా, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాల్లో రెండంకెల వృద్ధి నమోదైంది. ఆయా రాష్ట్రాల్లో తయారీరంగం, సర్వీసెస్, పండుగ సీజన్ కూడా తోడవడం కలిసొచ్చిందని జలాన్ చెప్పారు. ముఖ్యంగా వాహన ధరలు భారీగా పడిపోవడం, పండుగ సీజన్ కూడా కావడంతో ఎగబడి కొనుగోళ్లు జరిపారు. అలాగే ఎఫ్ఎంసీజీ, దుస్తులు, ఎలక్ట్రానిక్స్, కన్జ్యూమర్ విభాగాలు అంచనాలకుమించి రాణించినట్టు చెప్పారు.


# స్టాక్ మార్కెట్‌లో ఇన్వెస్ట్ చేసే ముందు ఇవి తెలుసుకోండి

అన్ని పెట్టుబడులు రాబడిని తెస్తాయని కచ్చితంగా ఎవరూ చెప్పలేరు. ఇది స్టాక్‌లకుచ, కొత్త వ్యాపారాలకు చాలా బలంగా వర్తిస్తుంది. ఏ రకమైన




వ్యాపారంలో పెట్టుబడి పెట్టాలో, ఏ స్టాక్‌లలో పెట్టుబడి పెట్టాలో నిర్ణయించడం అంత సులభం కాదు. ఏదో ఒక ప్రభావంతో పెట్టుబడి పెట్టడం ప్రమాదకరం. ఇది వ్యాపారం లేదా స్టాక్ గురించి క్షుణ్ణంగా అధ్యయనం చేయకపోయినా, గుడ్డిగా ఇన్వెస్ట్ చేసినా దారుణంగా నష్టపోతారు. కొన్ని ముఖ్యమైన అంశాలను అధ్యయనం చేయడం చాలా ముఖ్యం. స్టాక్ పెట్టుబడిదారులు కచ్చితంగా తెలుసుకోవాల్సిన ముఖ్యమైన అంశాలేంటో ఇప్పుడు తెలుసుకునే ప్రయత్నం చేద్దాం.మునుపటి ఆదాయ వృద్ధిగత 3-5 సంవత్సరాలలో కంపెనీ ఎంత ఆదాయ వృద్ధిని సాధించిందో చెక్ చేయండి. అందుకోసం రెండంకెల అనువైనది. కొన్ని కంపెనీలు చాలా ఎక్కువ ఆదాయం, లాభాలను చూపిస్తున్నాయి. కానీ, వారి వద్ద నగదు ఉండదు. ప్రతిదీ వర్కింగ్ క్యాపిటల్ కోసం ఉపయోగిస్తారు. ఒక కంపెనీ తన నికర లాభాన్ని నగదు ప్రవాహంగా మారుస్తుందో లేదో చూడండి.వీటికి ప్రాధాన్యత ఇవ్వండి.ఎంత పోటీ ఉందో చూడండమీరు చూస్తున్న స్టాక్ మార్కెట్‌ను చూడండి. అందులో ఎన్ని కంపెనీలు వ్యాపారం చేస్తున్నాయో, ఎంత పోటీ ఉందో చూడండి. పోటీ ఎంత తక్కువగా ఉంటే అంత మంచిది. అక్కడి కంపెనీలు ఎంత ఆదాయం సంపాదిస్తున్నాయో, ఎంత లాభం పొందుతున్నాయో చూడండి.

# జెప్టోలో ఇక నుంచి ఆ ఛార్జీలు ఉండవు




క్విక్ కామర్స్ ప్లాట్‌ఫామ్ జెప్టో తన కస్టమర్లకు శుభవార్త చెప్పింది. కంపెనీ అన్ని ఆర్డర్‌లపై హ్యాండ్లింగ్ ఫీజులు, సర్జ్ ఫీజులు, రెయిన్ ఛార్జీలను పూర్తిగా తొలగించింది. ఇంకా రూ.99 కంటే ఎక్కువ ఆర్డర్‌లకు డెలివరీ ఇప్పుడు పూర్తిగా ఉచితం. ఇది బ్లింకిట్, స్విగ్గీ ఇన్‌స్టామార్ట్ వంటి దిగ్గజాల మధ్య జరుగుతున్న ధరల పోటీలో నిలబడేందుకు జెప్టో ఈ నిర్ణయం తీసుకుంది.జెప్టో కొత్త ఆల్ న్యూ జెప్టో ఎక్స్‌పీరియన్స్ కింద కస్టమర్‌లు ఇప్పుడు ఏ ఆర్డర్‌పైనా హ్యాండ్లింగ్ ఫీజులు, సర్జ్ లేదా రెయిన్ ఛార్జీలు చెల్లించాల్సిన అవసరం లేదు. రూ.99 కంటే ఎక్కువ ఆర్డర్‌లపై డెలివరీ ఫీజులు చెల్లించాల్సిన అవసరం లేదు. రూ.99 కంటే తక్కువ ఆర్డర్‌లపై రూ.30 డెలివరీ ఫీజు మాత్రమే వసూలు చేయబడుతుంది, కానీ ఇప్పుడు చిన్న కార్ట్ ఫీజు లేదా అదనపు ఛార్జ్ ఉండదు. ప్రత్యేకత ఏమిటంటే జెప్టో ఉచిత డెలివరీ పరిమితి రూ.99 దాని అన్ని పోటీదారుల కంటే తక్కువగా ఉంది. సిగరెట్లు, పొగాకుపై కన్వీనియన్స్ ఫీజును కూడా కంపెనీ తొలగించింది.మార్కెట్ వాటా కోసం పోరాటంజెప్టో జీరో-ఫీ మోడల్ మార్కెట్ వాటాను పెంచుకునే వ్యూహంలో భాగమని పరిశ్రమ నిపుణులు భావిస్తున్నారు. అయితే దీర్ఘకాలికంగా అటువంటి ఉచిత మోడల్‌ను నిర్వహించడం సవాలుగా ఉంటుంది ఎందుకంటే ఇది లాభదాయకతను ప్రభావితం చేస్తుంది. ప్రస్తుతానికి ఇది కస్టమర్లకు గొప్ప వార్త. తక్కువ ధరలు, ఉచిత డెలివరీ, ఇబ్బంది లేని ఆర్డరింగ్‌ను ఆస్వాదించండి.

# హీరోగా 100 సినిమాలు.. ఇక ఏ పాత్ర అయినా చేస్తా: రాజశేఖర్

హీరోగా దాదాపు వంద చిత్రాలు పూర్తి చేశానని, ఇకపై ఎలాంటి పాత్ర వచ్చినా చేయాలని నిర్ణయించుకున్నట్లు సీనియర్ నటుడు రాజశేఖర్ తెలిపారు. తాజాగా రాజశేఖర్ తన కెరీర్, ఆరోగ్యంపై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. తనకు ఖాళీగా ఉండటం అస్సలు నచ్చదని, పని లేకపోతే జైలులో ఉన్నట్లుగా అనిపిస్తుందని అన్నారు. శర్వానంద్ హీరోగా నటించిన 'బైకర్' సినిమా గ్లింప్స్ లాంచ్ ఈవెంట్‌లో ఆయన మాట్లాడారు. ఈ చిత్రంలో రాజశేఖర్ ఓ కీలక పాత్ర పోషించారు. ఈ సందర్భంగా ఆయన తన పాత జ్ఞాపకాలను గుర్తుచేసుకున్నారు. "గతంలో ఓ సినిమా షూటింగ్ కోసం విదేశాలకు వెళ్లినప్పుడు, అక్కడి ఫొటోగ్రాఫర్ ఒకరు 'మీ చేతి నిండా పని ఉంది, మీరు చాలా లక్కీ' అన్నారు. ఆ రోజు ఆ మాటకు విలువ పెద్దగా అర్థం కాలేదు. కానీ ఇప్పుడు దాని ప్రాముఖ్యత అర్థమవుతోంది. కరోనా సమయంలో నేను నడవలేని పరిస్థితికి వెళ్లాను. రెండు, మూడు నెలల్లో కోలుకున్నా, పని చేయాలనే తపన మాత్రం తగ్గలేదు," అని వివరించారు. "చాలా కథలు విన్నాను, కానీ ఏవీ నచ్చలేదు. ఆ నిరాశలో ఉన్నప్పుడు దర్శకుడు అభిలాష్ 'బైకర్' కథతో నా దగ్గరకు వచ్చారు. ఈ స్క్రిప్ట్ నాకు ఎంతగానో నచ్చింది. ఓ నటుడిగా ప్రతిరోజూ సెట్ నుంచి ఎంతో సంతృప్తితో ఇంటికి వెళ్లేవాడిని," అని పేర్కొన్నారు. ఈ సినిమా గ్లింప్స్ ముందే చూసి ఉంటే, తానే హీరో పాత్రను అడిగేవాడినంటూ ఆయన సరదాగా వ్యాఖ్యానించారు. ఇదే వేడుకలో తాను చాలాకాలంగా ఇరిటబుల్ బవల్ సింద్రోమ్ (ఐబీఎస్)తో బాధపడుతున్నానని రాజశేఖర్ వెల్లడించారు. అందుకే వేదికపై మాట్లాడటానికి మొదట కాస్త ఇబ్బంది పడ్డానని అన్నారు.

కాగా, అభిలాష్ రెడ్డి దర్శకత్వం వహించిన ఈ స్పోర్ట్స్ డ్రామాలో మాళవికా నాయర్ హీరోయిన్‌గా నటించారు. ఈ చిత్రం డిసెంబర్ 6న ప్రేక్షకుల ముందుకు రానుంది.



# శ్రీవారి సేవలో కొత్త దంపతులు.. తిరుమలలో నారా రోహిత్, శిరీష



కొత్త దంపతులు నారా రోహిత్, శిరీష ఆదివారం తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. ఆదివారం వీఐపీ ప్రారంభ విరామ దర్శన సమయంలో కుటుంబ సభ్యులతో కలిసి నారా రోహిత్ దంపతులు స్వామివారి సేవలో పాల్గొన్నారు. గత నెల 30న నారా రోహిత్, శిరీషల వివాహం జరిగిన విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే కొత్త దంపతులు కుటుంబ సభ్యులతో కలిసి ఆదివారం తిరుమల వెంకన్న దర్శనానికి వచ్చారు. టీటీడీ అధికారులు వారికి స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. స్వామి వారి దర్శనం తర్వాత రంగనాయకుల మండపంలో నారా రోహిత్ దంపతులకు ఆలయ పండితులు వేదాశీర్వచనం చేసి తీర్థప్రసాదాలను అందజేశారు.



# షూటింగ్ ముగించుకున్న రామ్ పోతినేని 'ఆంధ్రా కింగ్ తాలూకా'

ఎనర్జిటిక్ స్టార్ రామ్ పోతినేని తన కొత్త చిత్రం 'ఆంధ్రా కింగ్ తాలూకా' షూటింగ్ పూర్తి చేసుకున్నట్లు ప్రకటించారు. ఈ విషయాన్ని ఆయన సోషల్ మీడియా ద్వారా అభిమానులతో పంచుకున్నారు. సినిమా చిత్రీకరణ విజయవంతంగా ముగిసిందని తెలుపుతూ, విడుదల తేదీని కూడా ఖరారు చేశారు. ఈ చిత్రాన్ని నవంబర్ 28న ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నట్లు వెల్లడించారు.

ఈ సందర్భంగా రామ్ తన సోషల్ మీడియా ఖాతాలో ఒక పోస్ట్ పెట్టారు. "ఫైనల్‌గా షూటింగ్ పూర్తయింది. నేను గర్వపడే సినిమా ఇది. మనమందరం గర్వపడే సినిమా అవుతుంది. త్వరలోనే మీ ముందుకు వస్తున్నాం" అని పేర్కొన్నారు. ఈ సినిమాపై ఆయన పూర్తి సంతృప్తితో ఉన్నట్లు ఈ పోస్ట్ ద్వారా స్పష్టమవుతోంది. అంతేకాకుండా, తన కెరీర్‌లో ఇలాంటి ఒక అందమైన చిత్రాన్ని అందించినందుకు దర్శకుడు పి. మహేశ్ బాబుకు రామ్ ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. ఈ ప్రకటనతో రామ్ అభిమానుల్లో సినిమాపై అంచనాలు మరింత పెరిగాయి. సినిమా టైటిల్ ఆసక్తికరంగా ఉండటంతో, రామ్ ఈసారి ఎలాంటి కథతో రాబోతున్నాడని సినీ వర్గాల్లో చర్చ మొదలైంది.

# అవన్నీ అబద్ధాలు, కావాలనే చేస్తున్నారు



'హనుమాన్' సినిమాతో పాన్ ఇండియా రేంజ్‌లో మంచి సక్సెస్ అందుకున్న డైరెక్టర్ ప్రశాంత్ వర్మ, ఇప్పుడు ఒక కాంట్రావర్సీలో చిక్కుకున్నారు. 'హనుమాన్' నిర్మాతలైన ప్రైమ్‌షో ఎంటర్‌టైన్‌మెంట్‌తో సహా, పలువురు అగ్ర నిర్మాతలతో ఆయనకు అడ్వాన్సుల విషయంలో గొడవలు జరుగుతున్నాయని, ఈ పంచాయితీ ఫిల్మ్ ఛాంబర్ వరకు వెళ్లిందని గత కొద్ది రోజులుగా వార్తలు వస్తున్నాయి. అయితే ఈ రూమర్స్‌పై ప్రశాంత్ వర్మ చాలా గట్టిగా స్పందించారు. తనపై వస్తున్న ఆరోపణలన్నీ అబద్ధాలని కొట్టిపారేస్తూ అధికారిక ప్రెస్ నోట్ విడుదల చేశారు. కొన్ని మీడియా పోర్టల్స్, సోషల్ మీడియా ఛానెళ్లు.. ప్రైమ్‌షో ఎంటర్‌టైన్‌మెంట్ దాఖలు చేసిన ఫిర్యాదును, అలాగే తాను ఇచ్చిన రిప్లైలోని కొన్ని భాగాలను మాత్రమే పట్టుకుని, ఒకపక్షంగా, క్లారిటీ లేకుండా నిజానిజాలు తెలుసుకోకుండా" వార్తలు ప్రచారం చేస్తున్నాయని ప్రశాంత్ వర్మ తీవ్రంగా ఖండించారు. తనకు, ప్రైమ్‌షో సంస్థకు మధ్య వివాదం ఉన్న మాట వాస్తవమేనని, ఆ వివాదం ప్రస్తుతం తెలుగు ఫిల్మ్ ఛాంబర్, తెలుగు ఫిల్మ్ డైరెక్టర్స్ అసోసియేషన్ పరిశీలనలో ఉందని వర్మ అంగీకరించారు. ఒక సమస్య ఇండస్ట్రీ ఫోరమ్‌లో పరిశీలనలో ఉన్నప్పుడు, దానికి సంబంధించిన వివరాలను మీడియాలో చర్చించడం కరెక్ట్ కాదని అన్నారు. ఇలాంటి టైమ్‌లో, కేసుకు సంబంధించిన "ఇంటర్నల్ ప్లీడింగ్స్, ఈమెయిల్స్, అగ్రిమెంట్లు, ఆర్థిక వివరాలను" లీక్ చేయడం అనేది, ఛాంబర్ కి అడ్డు తగలడమే అవుతుందని ఆయన అన్నారు. ఇది కేవలం జనాల అభిప్రాయాన్ని తప్పుదోవ పట్టించే ప్రయత్నమేనని మండిపడ్డారు. ఈ వివాదంలో తన వెర్షన్‌ను కూడా ప్రశాంత్ వర్మ చాలా బలంగా వినిపించారు. "నాపై చేస్తున్న ఆరోపణలన్నీ పూర్తిగా అవాస్తవమైనవి, నిరాధారమైనవి కేవలం ప్రతీకార చర్యతో చేస్తున్నవి" అని ఆయన తన స్టేట్‌మెంట్‌లో తేల్చి చెప్పారు. ఇక ప్రొడ్యూసర్లు చెబుతున్నట్లు తాను భవిష్యత్ సినిమాల కోసం అడ్వాన్సులు తీసుకోలేదని, 'హనుమాన్' సినిమాకు గాను తనకు రావాల్సిన వాటా విషయంలోనే అసలు వివాదం నడుస్తోందని అన్నారు. తనకు రావాల్సిన డబ్బులు ఎగ్గొట్టడానికే తనపై ఈ ఆరోపణలు చేస్తున్నారని చెప్పారు. చివరగా, ప్రశాంత్ వర్మ మీడియా హౌస్‌లను, డిజిటల్ ప్లాట్‌ఫామ్‌లను రిక్వెస్ట్ చేశారు. ఈ విషయంపై క్లారిటీ లేకుండా ఊహించి వార్తలను ప్రచురించడం ఆపాలని, ఫిల్మ్ ఛాంబర్ ఇచ్చే తుది తీర్పు కోసం వేచి ఉండాలని కోరారు.


## షాట్ కు రెడీ అవడానికి మూడు గంటలు పట్టేది



ఒక్కోసారి కొన్ని పాత్రలు ఎంత నచ్చినా అవి చేయడానికి మాత్రం ఎంతో కష్టపడాల్సి వస్తుంది. అయితే ఏ సినిమాలో అయినా హీరోల కష్టంతో పోలిస్తే హీరోయిన్లకు కష్టపడేది తక్కువే ఉంటుంది. చాలా తక్కువ సమయాల్లో మాత్రమే హీరోయిన్ కూడా కష్టపడాల్సి వస్తోంది. ఇప్పుడు బాలీవుడ్ భామ సోనాక్షి సిన్హాకు కూడా అలాంటి కష్టమే ఎదురైనట్టు చెప్పుకొచ్చారు. నవంబర్ 7న రిలీజ్ కానున్న జటాధర సోనాక్షి సిన్హా టాలీవుడ్ ఎంట్రీ ఇస్తూ చేసిన మొదటి సినిమా జటాధర. సుధీర్ బాబు హీరోగా నటించిన జటాధర నవంబర్ 7వ తేదీన ప్రపంచ వ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకు రానుంది. జటాధరలో సోనాక్షి ఫీమేల్ లీడ్ గా నటిస్తుండగా, ఈ సినిమాలోని పాత్ర కోసం తానెంత కష్టపడాల్సి వచ్చిందోననే విషయాన్ని చిత్ర ప్రమోషన్స్ సందర్భంగా ఆమె వెల్లడించారు. కెరీర్లోనే ఛాలెంజింగ్ రోల్ ఎన్నో సినిమాల్లో నటించిన సోనాక్షికి తన కెరీర్లోనే జటాధరలో చేసిన క్యారెక్టర్ ఫిజికల్ గా ఛాలెంజింగ్ గా అనిపించిందని పేర్కొన్నారు. ప్రతీ రోజూ షూటింగ్ కు వెళ్లడానికి రెడీ అవడం కోసం తనకు మూడు గంటలు పట్టేదని, షూటింగ్ కోసం 50 కిలోల నగల్ని ధరించాల్సి వచ్చేదని సోనాక్షి తెలిపారు. ఆ 50 కిలోల నగలు కదలకుండా ఉండేందుకు వాటిని తన శరీరానికి కుట్టించుకున్నట్టు ఆమె చెప్పారు. ఏ రోజూ ఆ ఫీలింగ్ కలగలేదు యాక్షన్ సీన్స్ లో కూడా తాను ఆ భారీ బరువున్న నగలతోనే ఉండాల్సి వచ్చేదని, అది తనకు మోస్ట్ ఛాలెంజింగ్ టాస్క్ అయినప్పటికీ సెట్స్ లో ఉన్న వాళ్లంతా తనను బాగా చూసుకోవడం వల్ల ఆ క్యారెక్టర్ ను ఈజీగా చేయగలిగానని సోనాక్షి చెప్పారు. ఏ

# 'ప్రేమంటే' టీజర్ టాక్: పెళ్లికి ముందు ఊహలు.. పెళ్లి తర్వాత తిప్పలు!

ఈ మధ్య కాలంలో కంటెంట్ ఉన్న చిన్న సినిమాలు బాక్సాఫీస్‌ను షేక్ చేస్తున్నాయి. బలగం, కోర్ట్ లాంటి బ్లాక్‌బస్టర్ తర్వాత, ప్రియదర్శి వరుసగా కంటెంట్ ఉన్న సినిమాలే చేస్తున్నాడు. ఇక ఇప్పుడు మరో హిలేరియస్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌తో రాబోతున్నాడు. అదే, 'ప్రేమంటే.. థ్రిల్ యు ప్రాప్తిరస్తు!'. ఈ సినిమాలో ఆనంది హీరోయిన్‌గా నటిస్తుండగా, సుమ కనకాల ఒక కీ రోల్‌లో కనిపిస్తున్నారు. నవంబర్ 21న రిలీజ్ కానున్న ఈ సినిమా టీజర్‌ను మేకర్స్ విడుదల చేశారు. ప్రెస్ నోట్ టీజర్ చూస్తుంటే, ఇది ప్రతీ పెళ్లయిన జంటకు, కాబోయే జంటకు కనెక్ట్ అయ్యే సబ్జెక్ట్ లా ఉంది. పెళ్లి చూపుల్లో హీరో (ప్రియదర్శి), హీరోయిన్ (ఆనంది) ఒకరికొకరు తమ మ్యారీడ్ లైఫ్ ఎక్స్‌పెక్టేషన్స్ గురించి చెప్పుకుంటారు. ఇక్కడే డైరెక్టర్ నవనీత్ శ్రీరామ్ అసలు సిసలైన ఫన్ క్రియేట్ చేశాడు. వాళ్లు ఊహించుకున్న దానికి, రియాలిటీలో జరిగేదానికి మధ్య ఉన్న తేడాను చాలా ఫన్నీగా చూపించారు. "నా వల్ల నా భార్యకు ఏ ప్రాబ్లమ్ రాకూడదు" అని హీరో ఆశపడితే, రియాలిటీలో మాత్రం ఇంట్లో టవల్ కట్టుకుని డ్యాన్సులు వేస్తూ, ఆమెను తెగ





Published by Goli Sammi reddy , Owned by VIJETHA PUBLICATIONS, H.No. 19-6-113/1, Laxminagar, Godavarikhani, Karimnagar-505 209, Printed at VIJETHA GRAPHICS & OFFSET PRINTERS, H.No. 19-6-113/1, Laxminagar, Godavarikhani, Karimnagar-505 209 and Published at H.No. 19-6-113/1, Laxminagar, Godavarikhani, Karimnagar-505 209 Editor: Pittala Ravinder, Associate Editor NAYANI RAJESH, RNI.No.APTEL/1998/02685, email: charcha123@gmail.com